WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

బుధవారం ఏప్రిల్ 23, 2025 | సంపుటి - 21 | సంచిక 216 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల



### బాలికలదే పైచేయి

- ఫలితాల్లో మేడ్చల్ జిల్లా టాప్..
- 23 నుంచి రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్

**హైదరాబాద్, (నినాదం):** ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాలు విడుదల అయ్యాయి.నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్లో అమ్మాయిలు సత్తా చాటారు.

▸▸తరువాయి 2లో

## సీఎం ప్రజావాణి పనితీరు అద్భుతం, భేష్

*నాగాలాండ్ ప్రభుత్వ ఉన్నతాధికారుల కితాబు ప్రజా భవన్ లో సీఎం ప్రజావాణిని సందర్శించిన నాగాలాండ్ ప్రభుత్వ అధికారుల బృందం... ప్రజావాణి గురించి వివరించిన చిన్నారెడ్డి, దివ్య*



**హైదరాబాద్, (నినాదం):**
సీఎం ప్రజావాణి పని తీరు అత్భుతం, భేష్ అని నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కితాబు ఇచ్చారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో సీఎం ప్రజావాణిని నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారుల

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వివరాలు 2లో..

## తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం మన అదృష్టం


### సినిమా అవార్డుల ఫంక్షన్ నభూతో న భవిష్యత్తు అన్నట్టు జరపాలి

- గత 10 ఏళ్ళు సినీ పరిశ్రమ నిరాదరణకు గురైంది
- విలువలను ప్రోత్సహించే మీడియాను కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది
- గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, (నినాదం):**
గద్దర్ సినిమా అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని నభూతో నా భవిష్యత్తు అన్నట్టుగా జరపాలి అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. మంగళవారం ఎల్వీ ప్రసాద్ సినీ ల్యాబ్ లో నిర్వహించిన గద్దర్ అవార్డుల జ్యూరీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో సినిమా అవార్డుల ఫంక్షన్ ఏ విధంగా నిర్వహిస్తారో అందుకు ఏమాత్రం తగ్గకుండా గద్దర్ సినిమా అవార్డుల కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాదులో నిర్వహించబోయే గద్దర్ చలన చిత్ర అవార్డుల ఫంక్షన్

▸▸తరువాయి 2లో




### నా కళ్ల ముందే నా భర్తను కాల్చి చంపేశారు

- ఈ దాడి ఘటన క్షమించరానిది: రాష్ట్రపతి ముర్ము
- ఉగ్రవాదుల దష్టపన్నాగం ఎన్నటికీ నెరవేరదు: మోదీ
- చంపింది మేమే.. టీఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థ ప్రకట

**శ్రీనగర్, (నినాదం):**
జమ్మూకశ్మీర్ పర్యాటకులు లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు తెగబడ్డారు. అతి సమీపం నుంచి కాల్పులకు దిగడంతో 26 మంది టూరిస్టులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. మృతి చెందిన వారిలో ఇద్దరు విదేశీయులు కూడా ఉన్నారని సమాచారం. క్షతగాత్రులను హుటాహుటిని హెలికాప్టర్ ద్వారా పహల్గాం ఆసుపత్రికి తరలించారు. అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటిస్తున్న టూరిస్టులపై మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఉగ్రవాదులు అతి సమీపం నుంచి కాల్పులు జరపడంతో పలువురు గాయపడ్డారు. హల్గావ్ హిల్ స్టేషన్‌కు సుమారు 5 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న బైసరాన్‌కు కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే వీలుంది. కాగా, ఉగ్రవాదుల కాల్పుల్లో తన భర్త తనకు గాయమైందని, పలువురు గాయపడ్డారని ఒక మహిళ పీటీఐ వార్తా సంస్థకు ఫోనులో తెలిపింది. తన వివరాలను ఆ మహిళ వెల్లడించనప్పటికీ క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రిలో చేర్చాలని ఆమె కోరారు. భద్రతా బలగాలను ఘటనా స్థలిని తమ అధీనంలోకి తీసుకుని ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నారు. కాగా, ఈ కాల్పులకు తామే బాధ్యులమని పాకిస్థాన్ టెర్రరిస్ట్ సంస్థ లష్కరే తొయిబాకు అనుబంధంగా ఉన్న స్థానిక సంస్థ రెసిస్టెన్స్ ఫోర్స్ ప్రకటించింది. పవల్గాం ఉగ్రదాడిపై సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్రం హోం మంత్రి అమిత్‌షాకు ఫోను చేశారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఘటనా స్థలికి వెళ్లాలని అమిత్‌షాను ఆదేశించారు. కాగా, పరిస్థితిని సమీక్షించేందుకు అధికారులతో అత్యున్నత స్థాయి సమావేశాన్ని అమిత్‌షా ఏర్పాటు చేశారు. హోం సెక్రటరీ, ఇంటెలిజెన్స్ బ్యూరో, హోం శాఖ సీనియర్ అధికారులు, జమ్మూకశ్మీర్ డీజీపీ అధికారులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు.

**ఈ దాడి ఘటన క్షమించరానిది:రాష్ట్రపతి ముర్ము**

ఉగ్రదాడి ఘటనపై రాష్ట్రపతి ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రదాడిని క్రూరమైన, అమానవీయ చర్యగా పేర్కొన్నారు. పర్యాటకులపై దాడి ఘటన క్షమించరానిదన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

## అమిత్ షాతో చంద్రబాబు భేటీ

రాష్టానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చలు



**న్యూఢిల్లీ, (నినాదం):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ లో పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులతో రాష్టానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చిలు జరుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు.

## ఒంగోలులో టీడీపీ నేత దారుణ హత్య

యువగళం పాదయాత్రలో తనతోపాటు అడుగులు వేసిన వీరయ్య చౌదరి



## తప్పు చేస్తే చట్టప్రకారం చర్యలు

హోం మంత్రి అనిత వార్నింగ్



**అమరావతి (నినాదం):** తప్పు చేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు

## హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం



- పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ
- హిరోషిమా-హైదరాబాద్, జపాన్-తెలంగాణ మధ్య బలమైన సంబంధాల వారధిని నిర్మిద్దాం
- సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించండి
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు

వివరాలు 12లో..

**హైదరాబాద్, (నినాదం):**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్ (రాష్ట్ర ప్రభుత్వం) ను సందర్శించింది. ఈ సంద ర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక



## ఎల్ఆర్ఎస్ గడువు పెంచబోం

### మే మొదటివారంలో మరో 28 మండలాల్లో భూభారతి పైలట్

ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలి




### భూభారతి రైతులకు శ్రీరామరక్ష

ప్రజల సూచనలతో అవసరమైతే చట్టంలో మార్పులు : మంత్రి పొంగులేటి



రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి ప్రజల నుంచి వచ్చే సూచనలు సలహాలను పరిగణనలోకి తీసుకొని అవసరమైతే మార్పులు చేస్తామని, ఈ చట్టాన్ని భూయజమానులకు మరింత చేరువ చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ

- నాలుగు మండలాల్లో 5,905 దరఖాస్తులు
- యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక
- 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారి పర్యవేక్షణ
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, (నినాదం):**
ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి భూభారతి , ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు.

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

*లగచర్లలో ఎక్స్‌ట్రాలు చేసి ప్రజలను చిత్ర హింసలు పెట్టి, ఆడపిల్లల మీద అఘాయిత్యాలకు పాల్పడ్డ పోలీస్ అధికారులను డిస్మిస్ చేయాలని నేను రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను...*



**హైదరాబాద్, (నినాదం):**
రాష్ట్ర ముఖ్యమంత్రిగా, హోం మినిస్టర్‌గా, కొడంగల్ ఎమ్మెల్యేగా లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకొని.. సిగ్గు ఉంటే ముక్కు నేలకి రాసి రేవంత్ రెడ్డి రాజీనామా రాయాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్సీ సంచలన విషయాలు బయట పెట్టారు. లగచర్ల రైతులను కొట్టి, శారీరకంగా హింసించారని జాతీయ మానవ హక్కుల కమిషన్ దర్యాప్తు బృందం నిర్ధారించిన సంగతి తెలిసిందే. ఇవాళ నందినగర్‌లో కేటీఆర్ నివాసంలో ఆయనను లగచర్ల బాధితులు కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. లగచర్లలో ఎక్స్‌ట్రాలు చేసి ప్రజలను చిత్ర హింసలు పెట్టి, ఆడపిల్లల మీద అఘాయిత్యాలకు పాల్పడ్డ పోలీస్

▸▸తరువాయి 2లో

## భూ భారతితో రైతుకు మేలు

- ధరణి పేరుతో రైతులను దగా చేసిన గత పాలకులు
- సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు అందజేస్తాం
- గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి సీతక్క



**మంగపేట,(నినాదం న్యూస్) :**
గత పాలకులు ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరిని దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) చీమలపాటి మహేందర్

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక ఇంటర్ విద్యార్థులకు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు కూడా అవకాశం కల్పించారు. విద్యార్థులు BIE వెబ్‌సైట్ http://tgbie.cgg.gov.in ఆన్‌లైన్ సర్వీసెస్ ద్వారా రీకౌంటింగ్‌కు ఒక్కో పేపర్ పేపర్‌కు రూ.100 చెల్లించాలి. స్కాన్ చేసిన కాపీ–కమ్–రివరిఫికేషన్ కోసం పేపర్‌కు రూ.600 ఆన్‌లైన్‌లో చెల్లించాలి. రీకౌంటింగ్, స్కాన్ చేసిన కాపీకమ్–రీ–వెరిఫికేషన్ కోసం ఫీజు ఏప్రిల్ 23 నుంచి 30, 2025వ తేదీ వరకు చెల్లించేందుకు అవకాశం ఇచ్చారు. ఇంటర్ ఫలితాలు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, కోమటి రెడ్డి విడుదల చేశారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉన్నత స్థాయికి విద్యార్థులు ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకి అభినందనలు తెలిపారు.

## భూ భారతితో రైతుకు మేలు

జీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రం లోని రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎవరి భూమి వారికి చెందే విధంగా పట్టాలు అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, గతంలోని ధరణి పోర్టల్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందకపోవడంతో వారికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని, నేడు నిజమైన రైతులకు పట్టాలు అందజేసి ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాలలోని భూ సమస్యలు స్థానిక తాహసిల్దార్ తో పరిష్కారం కాని పక్షంలో ఆర్డిఓ, కలెక్టర్, సీసీఎల్ఏ ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, భూముల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుపేద రైతులకు ఒక్క ఎకరం భూమి సైతం అప్పటి పాలకులు ఇవ్వలేదని, నేటి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల సమస్యలున్న భూములను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి సిద్దార్థ రెడ్డి , ఎంపిడిఓ భద్రు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి నేదునూరి చేరాలు, డిప్యూటీ తహసీల్దార్ జే.మల్లేశ్వర రావు,రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు బి.శ్రీనివాస్, కే.ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం మన అదృష్టం

గురించి ప్రపంచవ్యాప్తంగా మాట్లాడుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ నిరాదరణకు గురైంది అన్నారు. 2011లో చలనచిత్ర అవార్డుల పంపిణీ కార్యక్రమం నిలిచిపోయి ప్రోత్సాహం కరువైంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం మన అదృష్టం, దశాబ్దానికి ఒకరు అలాంటి మహానుభావులు పుడతారు అని కీర్తించారు. తెలంగాణ సంస్కృతి, గుండె చప్పుడును విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు గద్దర్ అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి భావజాలాన్ని రాష్ట్రానికి దేశానికి ప్రపంచానికి స్పష్టమైన మార్గంలో గద్దర్ ప్రచారం చేశారని వివరించారు. ఆయన బానిని చిన్నపిల్లలు నుంచి ముసలి వాడి వరకు అనుకరించారని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర సాధన డిమాండ్తో గద్దర్ పాదయాత్ర చేసి ప్రత్యేక రాష్ట్రానికి నాంది పలికారని వివరించారు. ఎక్కడో ఉన్న చిత్ర పరిశ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్కు తరలించి ప్రోత్సహించింది అన్నారు. చిత్ర పరిశ్రమను తరలించి ప్రోత్సాహకాలు అందించడమే కాదు, సినీ పరిశ్రమ లో పనిచేసే వారికి ఇళ్ల స్థలాలను సైతం కేటాయించాం అన్నారు. సమాజంలో అభివృద్ధి, విలువలను ప్రోత్సహించేది మీడియానే, మీడియాను కాపాడుకునే బాధ్యత పాలకులపై ఉంది అన్నారు. ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు బాధ్యత గల ప్రభుత్వాలు బలమైన సినిమా రంగం ద్వారానే సమాజానికి సందేశం ఇవ్వాలి అని ముఖ్యమంత్రి తో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించి దశబ్ద కాలంగా ప్రోత్సాహకానికి నోచుకోని సినీ రంగానికి చేయూతనివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. భవ బంధాలు, రాగద్వేషాలకు అతీతంగా అవార్డులకు సినిమాలను ఎంపిక చేయాలని జూరీ సభ్యులను డిప్యూటీ సీఎం కోరారు. సినిమా అవార్డులతో పాటు సినీ పరిశ్రమకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టిన వ్యక్తుల పేరిట అవార్డులు ఇస్తున్నాం, ఇవి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలి అన్నారు.

## సీఎం ప్రజావాణి పనితీరు అద్భుతం, భేష్

బృందం సందర్శించి ప్రజావాణి జరుగుతున్న తీరు తెన్నులను స్వయంగా పరిశీలించింది.సీఎం ప్రజావాణి గురించి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ వివరించారు.సీఎం ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించడం, వాటిని ఆన్లైన్ లో సంబంధిత శాఖలకు పంపడం, డెస్క్ ఆఫీసర్స్ విధులు, హెల్ప్ డెస్క్, ఫిర్యాదుల ట్రాకింగ్ పని తీరు, తాగు నీటి సౌకర్యం, ప్రభుత్వం అందించే ఐదు రూపాయల భోజనం కేంద్రాన్ని కూడా నాగాలాండ్ అధికారుల బృందం పరిశీలించింది. సీఎం ప్రజావాణి జరుగుతున్న విధానం చాలా బాగుంది అని నాగాలాండ్ బృందం కితాబునిచ్చింది. ఈ విధానాన్ని నాగాలాండ్ రాష్ట్రంలో అమలు చేసేందుకు అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని అధికారులు తెలిపారు.నాగాలాండ్ రాష్ట్ర ఉన్నత అధికారుల బృందంలో కుశ ఫితూ, విక్ వెనో చాలే, అవేలు రుహో, అత్ సంగ్లా, తదితరులు ఉన్నారు. వీరి వెంట ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ ప్రొఫెసర్ మాధవీ రావులపాటి, పాండు రంగా రెడ్డి కూడా ఉన్నారు.

## అమిత్ షాతో చంద్రబాబు భేటీ



రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు. అంతకు ముందు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు, నిధులు ఇతర అంశాలపై సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. సిఆర్ పాటిల్‌తో భేటీ అనంతరం కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మెగావాల్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ భేటీలో బాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, ఏపీ ఎంపీలు పాల్గొన్నారు. తర్వాత కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చంద్రబాబు భేటి అయ్యారు. ఏపీ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చలు జరిపారు. దాదాపు గంటపాటు పీయూష్ గోయల్‌తో చంద్రబాబు చర్చలు జరిపారు. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఢిల్లీ విమానాశ్రయంలో దిగారు. అక్కడి నుంచి తన అధికారిక నివాసం 1 జన్‌పథ్‌కు చేరుకుని, రాత్రి అక్కడే బస చేశారు. మంగళవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ఘనస్వాగతం లభించింది. కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వారికి స్వాగతం పలికారు. అప్పలనాయుడు, ఆయన సతీమణి ప్రభా నాయుడు అరసవెల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానం తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పెంచబోం

భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండ లాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభా రతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు.

### యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్ , జగిత్యాల , నిజామాబాద్ వనపర్తి మంచిర్యాల గద్వాల మొత్తం 11 జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఆశించిన స్థాయిలో లేదని మంత్రి గారు అసంతృప్తి వ్యక్తం చేశారు.

### ఎల్. ఆర్ .ఎస్. గడువు పెంచబోం

ఎల్‌ఆర్‌ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈసమావేశంలో స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్‌కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి రైతులకు శ్రీరామరక్ష

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజల మీద ఈ చట్టాన్నిబలవంతంగా రుద్దబోమని వారి సూచనల మేరకు ఆమోదయోగ్యంగా తీర్చిదిద్దుతామని అందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూ భారతి– 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని రైతులుకు శ్రీరామరక్షలా నిలిచే భూభారతి – 2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు. గతంలో నాలుగు గోడల మధ్య స్వార్ధపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్లు గడిచినా నియమనిబంధనలు రూపొందించలేదు. నాడు దొరవారి నోటి నుంచి వచ్చే మాటలే నియమాలు, నిబంధనలుగా చలామణి అయ్యాయి. ఫలితంగా ప్రజలకు కష్టాలు తప్పలేదు.

రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండ లాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి అన్ని వివరా లు, దరఖాస్తులు సేకరిస్తాం. జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి, అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తాం భూయజమానులకు న్యా యం జరిగేలా తహశీల్దార్ మొదలు కొని సిసిఎల్ఎ వరకు ఐదం చెల వ్యవస్ధను అందుబాటులోకి తెస్తున్నాం. సిసిఎల్ఎ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్‌ను ఆశ్రయిం చవచ్చు. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తాం. అంతేకాకుండా మీ ఫిర్యాదులను అవసరమైతే ఇంటినుంచి అధికారులకు పంపేలా పోర్టల్‌లో అవకాశం ఉంది. ఫిర్యాదులపై రెవెన్యూ శాఖ కార్యదర్శికి, మంత్రిగా నాకు కనిపించేలా పోర్టల్‌ను రూపొందించాం. రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీ కల్లా రెవెన్యూ, గ్రామపరిపాలనాధికారులు మీకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. తప్పుచేసే అధికా రులపై చర్యలకు వెనుకాడబోం. గతంలో రైతు బందు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు. సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవు. రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేయాలని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూడాలని మంత్రి పొంగులేటి కోరారు.

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD.

E.P.No. 46 of 2024 in O.S. No. 1323 of 2009

Between:-
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., A.S.Rao Nagar Branch. ...Decree Holder.

And
M/s.P.M.Garments & Others., ...Judgement Debtors.

To
Mr.C.G.Kailash Kumar, S/o.C.S.Goverdhan, R/o.H.No.1-8-56/A/36, 1-8-506/55/A/37, 1-8-506/55/A/40 & 1-8-506/55/A/42, Flat No.103, Adharsh Dakshinayan Complex, Prakash Nagar, Begumpet, Hyderabad. ... J.D.No.05.

Please take notice that the above EP is filed against you for recovery of Rs.7,23,092/- (Rupees Seven Lakhs Twenty Three Thousand Ninety Two Only) and the same is posted to 02nd day of May, 2025 for your appearance in the court at 10.30 A.M. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE COURT //
M.RAHUL & A.LAVAN KUMAR, ADVOCATE
#FLAT NO.405, B-BLACK,
// NINADAM //
MAHALAKSHMI ESTATES, NIZAMPET ROAD, KUKATPALLY, HYDERABAD.

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTAT: HYDERABAD

O.S. No. 1520 OF 2025

Between:
Amit Kumar Soni and others ...Plaintiffs
And
The Tahsildar, Bandlaguda and another ...Defendants

To,
All Concerned

Take notice that the Plaintiffs have filed the Suit O.S.No. 1520 of 2025 on the file ofthe VIII Junior Civil Judge, City Civil Court, Hyderabad to declare the legal status of theplaintiffs as legal heirs of Late Archana Soni and all concerned has been arrayed as Defendant 2 in the said suit. Anybody having any objection or claim regarding the same are required to enter appearance personally or through duly instructed counsel on 09- 05-2025 at 10:30 a.m. in the said court. On failure to appear on the said date you will be set ex-parte and the matter will be decided in your absence.

Date: 21-04-2025

BY ORDER OF THE COURT
Manish Kumar Agarwal
Advocate
Counsel for the Plaintiff
# 107, Ratan Vatika, 21-2-442, Charkaman, Hyderabad – 500 002,
Mobile No. 9848027336

# ఒంగోలులో టీడీపీ నేత దారుణ హత్య

**ప్రకాశం, (నినాదం):**

ఒంగోలులో దారుణం చోటు చేసుకుంది. టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరిని హత్య చేశారు. ఒంగోలు బైపాస్ రోడ్డులో తన కార్యాలయంలో ఉన్న వీరయ్య చౌదరిపై గుర్తు తెలియని దుండగులు అటాక్ చేశారు. కత్తులతో పొడిచారు. అగంతకుల దాడిలో వీరయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. టీడీపీ నేత హత్యపై సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ దామోదర్.. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. వీరయ్య చౌదరి హత్యపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరయ్య మృతదేహాన్ని రిమ్స్‌కి తరలించారు. టీడీపీ నేత హత్యతో ఒంగోలులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య వార్త తెలుసుకుని మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అంత్యత కిరాతకంగా నరికి చంపడం దారుణం అన్నారు. యువగళం పాదయాత్రలో తనతోపాటు అడుగులు వేసిన వీరయ్య చౌదరి పార్టీలో ఎంతో క్రియాశీలకంగా పనిచేసారని మంత్రి లోకేష్ గుర్తు చేసుకున్నారు. హంతకులపై కఠినచర్యలు తీసుకోవాల్సిందిగా ఇప్పటికే పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించామని.. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. ఒంగోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి దారుణ హత్యపై హోంమంత్రి అనిత్ స్పందించారు. వెంటనే జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి మాట్లాడారు. వీరయ్యను చంపిన నిందితులను తక్షణమే పెట్టుకోవాలని ఆదేశించారు. హోంమంత్రి ఆదేశాలో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకునేందుకు వేట సాగిస్తున్నారు. వీరయ్య చౌదరి హత్యపై ఎప్పటికప్పుడు జిల్లా పోలీసు యంత్రాంగంతో పోలీసు ఉన్నతాధికారులతో హోం మంత్రి మాట్లాడుతున్నారు. టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్యపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ దామోదర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. హుటాహుటిన అమరావతి నుంచి ఒంగోలుకు బయలుదేరారు.

### పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన ఖర్గే, రాహుల్

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రదాడిని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే , సీనియర్ నేత రాహుల్ గాంధీ ఖండించారు. ఉగ్రవాదంపై పోరుకు యావద్దేశం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. "ఉగ్రదాడి పరికిపందల చర్య. ఈ దాడిలో పలువురు పర్యాటకులు మృతిచెందడం, మరికొందరు గాయపడటం కలిచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరలో కోలుకోవాలని కోరుకుంటున్నారు. జమ్మూకశ్మీర్‌లో మామూలు పరిస్థితి నెలకొందంటూ ఉత్తుత్తి మాటలు చెప్పడానికి బదులు ప్రభుత్వం జవాబుదారీతనం తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుని అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి" అని రాహుల్ గాంధీ అన్నారు. లక్షితదాడులు మానవత్వానికే మచ్చ అని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఇలాంటి పరికిపంద చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. సరిహద్దు ఉగ్రవాదంపై పోరాటానికి యావద్దేశం ఐక్యంగా నిలబడాలని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోందని అన్నారు.

### రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలి

అధికారులను డిస్మిస్ చేయాలని నేను రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు న్నాను అని తెలిపారు. భూసేకరణ కూడా చట్ట విరుద్ధంగా జరిగిందని ఎన్‌హెచ్‌ఆర్సీ చెప్పింది. దొంగ చాటుగా భూసేకరణ చేయడం ఆపకపోతే కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ అవుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. లగచర్ల రైతులను పోలీసులు చిత్రహింసలు పెట్టి, దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్‌ఆర్సీ రిపోర్ట్‌లో చెప్పారు. సొంత నియోజకవర్గ రైతులను దారుణంగా కొట్టించిన రేవంత్ రెడ్డికి సిగ్గు, ఇజ్జత్ ఉంటే ఈపాటికి రాజీనామా చేయాలి. కానీ రేవంత్ రెడ్డికి ఇజ్జత్ లేదు. పోలీసులు తమపై లైంగిక దాడి చేశారని లగచర్ల మహిళలు ఎన్‌హెచ్‌ఆర్సీ బృందానికి తెలిపారు. రాత్రిపూట గ్రామంపై పోలీసులు దాడి చేసి మహిళల తొడలపై దారుణంగా కొట్టి, కొట్టినట్టు జడ్జి ముందు చెప్తే ఇంకా దారుణంగా కొడతామని బెదిరించారని గిరిజన మహిళలు ఎన్‌హెచ్‌ఆర్సీ వాళ్లకు చెప్పారని కేటీఆర్ తెలిపారు.

# టూరిస్టులే టార్గెట్‌గా ఉగ్రదాడి

**ఉగ్రవాదుల దష్టపన్నాగం ఎన్నటికీ నెరవేరదు :మోదీ**

టూరిస్టులే లక్ష్యంగా జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసకే లేదని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారత్ కృతనిశ్చయాన్ని ఇలాంటి దుష్టశక్తుల పన్నాగాలు నీరుగార్చలేవని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. దీనికి ముందు, సౌదీ పర్యటనలో ఉన్న మోదీ పహల్గాం ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేశారు. దాడి ఘటన గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి భద్రతా పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు.

**తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా..**

పర్యాటకులపై ఉగ్రవాదులు జరిగిన దాడి తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తెలిపారు. "ఈ ఘటనను ఖండించడానికి మాటలు కూడా చాలవు. మన అతిథులపై జంతువుల్లా, అమానవీయంగా జరిపిన దాడి ఇది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నాం. శ్రీనగర్‌కు తక్షణం బయలుదేరి వెళ్తున్నాను" అని ఒమర్ ట్వీట్ చేశారు.

**ఎల్జీ ఖండన..**

పర్యాటకులపై ఉగ్రవాదిని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఖండించారు. పహల్గాం ఆసుపత్రిలో చేరిన వారికి తక్షణ వైద్య సహాయం అందించాల్సిందిగా జిల్లా యంత్రాగాన్ని అదేశించామని, ఒక క్షతగాత్రుని అనంతనాగ్ జీఎంసీకి తరలించామని చెప్పారు. బాధితులంతా త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

**నా కళ్ల ముందే నా భర్తను కాల్చి చంపేశారు...**

అదో దారుణమైన కలలా ఉంది. మూడు నుంచి నలుగురు వ్యక్తులు మాపై దాడి చేశారు. నా భర్తను చంపేశారు. నన్ను కూడా చంపండి అని నేను గట్టిగా అరిచాను. ' మేము మిమ్మల్ని చంపం. పోయి ఈ విషయాన్ని మోదీకి చెప్పండి' అని వారిలో ఓ వ్యక్తి నాతో అన్నాడు. నా భర్త శవాన్ని కిందకు తీసుకురావటం అంత సులభం కాదు. విమానంలో తీసుకురావాల్సిందే. శవాలను వెంటనే వెనక్కు తీసుకురావాలి ' అంటూ అధికారులకు విజ్ఞప్తి చేసింది.

**చంపింది మేమే.. టీఆర్‌ఎఫ్ ఉగ్రవాద సంస్థ ప్రకటన**



జమ్మూకాశ్మీర్‌లోని పహల్‌గామ్, బైసరీన్ వ్యాలీలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే. అత్యంత సమీపం నుంచి ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఏడుగురు టెర్రరిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారు. టెర్రరిస్టుల కాల్పుల్లో మణించిన వారి సంఖ్య 27కు చేరింది. మరో 12 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడిన వారిని మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, తమిళనాడు, కర్ణాటకకు చెందిన వారిగా గుర్తించారు. ఇక, టూరిస్టులపై కాల్పులు జరిపింది తామేనని టీఆర్‌ఎఫ్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. సంఘటనా స్థలంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.

## తప్పు చేస్తే చట్టప్రకారం చర్యలు



ఏ కేసులోనూ ముందుకు వెళ్లట్లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా.. గత జగన్ ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి అనిత చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని హెంమంత్రి వంగలపూడి అనిత హితవు పలికారు. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మీ లాంటి అధికారులు కూడా జైలుకు వెళ్లారని చెప్పారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నా ఏనాడూ టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు ఇబ్బంది పడలేదని అన్నారు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారే కానీ తమ వల్ల అధికారుల అరెస్టు జరగలేదని తేల్చిచెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనటానికి ఇదే నిదర్శనమని అన్నారు. జగన్ నాలుగు గోడల మధ్య కాకుండా ప్రజల్లోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే ప్రజలే సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞాపన మేరకే డోర్ డెలివరీ హత్య కేసులో పునర్ విచారణ జరుగుతోందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో శభాష్ అనిపించుకోవటానికి ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించిన అధికారులు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇలాంటి వారంతా న్యాయస్థానాన్ని ఎదుర్కోవాల్సిందేనని ఏపీ హోంమంత్రి అనిత వెల్లడించారు.

## హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం

గుర్తింపు సాధించిందని అన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా–తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను ప్రస్తావించారు. వీటితో పాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని "తెలంగాణ రైజింగ్" బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసి కట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు. 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టుబడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టుగా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు. తెలంగాణ దేశానికి గేట్ వేగా.. ప్రపంచానికి విస్తరించే వేదికగా ఉంటుందని అన్నారు. హిరోషిమా–హైదరాబాద్, జపాన్–తెలంగాణ మధ్య బలమైన సంబంధాల వారధిని నిర్మిద్దామన్నారు.అసెంబ్లీ సందర్శన తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం హిరోషిమా చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం, శాసనసభ్యుల బృందం రేవంత్ రెడ్డి బృందాన్ని గాంధీ మెమోరియల్, హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అణుబాంబు డోమ్‌ల వద్దకు తీసుకెళ్లింది.

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్‌బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-60 0032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **సిద్ధిపేట.** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.06.2024 | డిమాండ్ నోటీసు తేది: 28.03.2025 |
|---|---|---|
| **1) ప్రసాద్ నందల తండ్రి బాలచంద్రం,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (శ్రీ వెంకటేశ్వర టైల్స్), ఇం.నెం. 10-1-280, మంగమ్మతోట, సిద్ధిపేట, మెదక్, సెల్: 8374354777, సెల్: 9866114594, పిన్‌కోడ్: 502103. **2) నందల నవ్య శ్రీ తండ్రి ప్రసాద్,** వయస్సు: 21 సంవత్సరాలు, ఇం.నెం. 10-1-280, మంగమ్మ తోట, సిద్ధిపేట, మెదక్, సెల్: 9866114594 & 9963684568, పిన్‌కోడ్: 502103 **మరియు మరియొకటి నందల నవ్య శ్రీ తండ్రి ప్రసాద్,** వయస్సు: 21 సంవత్సరాలు, ఖాళీ ప్లాట్ నెం. 12, 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల విస్తీర్ణంలోని సర్వే నెం. 192/ఇ, పొన్నాల గ్రామం, సిద్ధిపేట రూరల్ మండలం & జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: మెదక్, సబ్ జిల్లా: సిద్ధిపేట. **3) పరాంకుశం నాగేందర్ తండ్రి సత్తయ్య,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఇం.నెం: 11-4-9/1, భరత్‌నగర్, సిద్ధిపేట, మెదక్, సెల్: 9848484454, పిన్‌కోడ్: 502103. | రావలసిన బకాయి మొత్తం రూ. 26,62,855/- | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: SIDP2TF2301300006 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **నందల నవ్య శ్రీ,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 31.01.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **1137/2023, సిద్ధిపేట** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ స్థిరాస్తి:** సబ్-జిల్లా సిద్ధిపేట, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, సిద్ధిపేట రూరల్ మం॥ & జిల్లా, పొన్నాల గ్రా॥ వద్ద సర్వే నెం. 192/ఇలో 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 12 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 11, **పడమర:** ప్లాట్ నెం. 13, **ఉత్తరం:** చీకోటి వెంకటేశం యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం:** 24 అడుగుల రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 22.04.2025,
ప్రదేశం: సిద్ధిపేట

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్‌బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-60 0032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **సిద్ధిపేట.** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 08.12.2024 | డిమాండ్ నోటీసు తేది: 28.03.2025 |
|---|---|---|
| **1) స్వామి రాజు మల్లగళ్ళ తండ్రి మల్లేశం,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: సర్వీస్ (అతిడి బ్రిక్స్), ఇం.నెం. 8-4, కుక్నూర్‌పల్లి, కొండపాక, మెదక్, సెల్: 9959925614, పిన్‌కోడ్: 502301 **మరియు మరియొకటి స్వామి రాజు మల్లగళ్ళ తండ్రి మల్లేశం,** వయస్సు: 29 సంవత్సరాలు, సర్వే నెం. 109లోని ఖాళీ భూమిలో 4840 చ॥గ॥లు లేదా 4046.72 చ॥మీ॥ల విస్తీర్ణం, కుక్నూర్‌పల్లి గ్రామం, కొండపాక మండలం, సిద్ధిపేట జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: మెదక్-సంగారెడ్డి & ఉప-జిల్లా: చేర్యాల, **2) మల్లగళ్ళ మల్లేశం తండ్రి బిక్షపతి,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, ఇం.నెం. 8-4, కుక్నూర్‌పల్లి, కొండపాక, మెదక్, సెల్: 9959925614, పిన్‌కోడ్: 502301. **3) అచ్చిరెడ్డి సూరకంటి తండ్రి మల్లారెడ్డి,** వయస్సు: 60 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఫ్లాట్ నెం. 230, రోడ్ నెం. 20, హెచ్ఎంటి ఆఫీసర్స్ కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్, కెవి రంగారెడ్డి, సెల్: 9849651813, పిన్‌కోడ్: 500054. | రావలసిన బకాయి మొత్తం రూ. 1,01,68,849/- | రుణము మొత్తం రూ. 70,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: SIDP2TF2305240001 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **స్వామి రాజు మల్లగళ్ళ,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 30.05.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **2938/2023, చేర్యాల**సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ స్థిరాస్తి:** సబ్-జిల్లా చేర్యాల & రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్-సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లా, కొండపాక మం॥, కుక్నూర్‌పల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 109లో 4840 చ॥గ॥లు లేదా 4046.72 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ భూమి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** మల్కి సాయిలు ఖాళీ భూమి, **ఉత్తరం:** మల్కి రాజు ఖాళీ భూమి, **దక్షిణం:** మల్లగళ్ళ మల్లేశం ఖాళీ భూమి.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 22.04.2025,
ప్రదేశం: సిద్ధిపేట

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్‌బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-60 0032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **మంచిర్యాల** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.06.2024 | డిమాండ్ నోటీసు తేది: 27.03.2025 |
|---|---|---|
| **1) శ్రీ దుర్గ ఆటో మొబైల్స్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ రోహిత్ అవిడపు,** ఇం.నెం. 2-200, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సెల్: 7680801575, పిన్‌కోడ్: 504293. **2) రోహిత్ అవిడపు తండ్రి శ్రీనివాస్,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (శ్రీ దుర్గా ఆటో మొబైల్స్), ఇం.నెం. 2-200, పైకాజీ నగర్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, పిన్ కోడ్: 504293, 2వ చిరునామా: ఇం.నెం. 5-6, ధస్నాపూర్ రోడ్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సెల్: 9666198022, పిన్ కోడ్: 504293. **3) మంజుల అవిడపు భర్త శ్రీనివాస్,** వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇం.నెం. 2-200, పైకాజీనగర్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సెల్: 9959049969, పిన్ కోడ్: 504293 **మరియు మరియొకటి మంజుల అవిడపు భర్త శ్రీనివాస్,** వయస్సు: 49 సంవత్సరాలు, 222.22 విస్తీర్ణము గల ప్లాట్ నెం. 3పై నిర్మించబడిన ఆర్‌సిసి ఇంటి నెం. 2-200, పైకాజీ నగర్ ప్రాంతం, ఆసిఫాబాద్ టౌన్, కుమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: ఆదిలాబాద్. **4) శ్రీకర్ అవిడపు భర్త శ్రీనివాస్,** వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (శ్రీ మహాలక్ష్మి ఆర్-క్యూబ్), ఇం.నెం. 2-200, పైకాజీనగర్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సెల్: 9866261917, పిన్‌కోడ్: 504293. **5) గాడికొప్పుల రాజశేఖర్ తండ్రి పోశయ్య,** వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (రియల్ ఎస్టేట్), ఇం.నెం. 10-153, రాంనగర్, మంచిర్యాల, ఆదిలాబాద్, సెల్: 9963015330, పిన్ కోడ్: 504208. | రావలసిన బకాయి మొత్తం రూ. 62,60,784/- | రుణము మొత్తం రూ. 50,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: MNCRLTF2210290003 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **మంజుల అవిడపు,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 02.11.2022,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **2331/2022, ఆసిఫాబాద్** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ స్థిరాస్తి:** సబ్‌జిల్లా ఆసిఫాబాద్, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ టౌన్, పైకాజీనగర్ ప్రాంతంలోని 222.22 విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 3లో నిర్మించబడిన ఆర్‌సిసి ఇంటి నెం. 2-200 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 3 అడుగుల గల్లి & హన్మాండ్ల సత్యనారాయణ యొక్క ఇల్లు, **పడమర:** 3 అడుగుల గల్లి & గన్నేవరం సురేష్ యొక్క ఇల్లు, **ఉత్తరం:** 20 అడుగుల రోడ్డు, **దక్షిణం:** 3 అడుగుల గల్లి & కౌతం సంతోష్ యొక్క ఇల్లు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 22.04.2025,
ప్రదేశం: ఆసిఫాబాద్

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# వేతనాలు రాక.. వెతలు తీరక..!

**- ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆవేదన**



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రభుత్వం జనవరి నుంచి జీతాలు చెల్లించకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. మూడు నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో పూటగడవడం కష్టంగా ఉందని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారందరూ దారిద్ర రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు చెందిన వారే కావడంతో పిల్లల స్కూల్ ఫీజులు ఇంటికిరాయిలు నిత్యవసర సరుకుల కొనుగోలుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో 20 గ్రామాలకు గాను 15 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు.

**చాలి చాలని వేతనాలు..** గతంలో ఒకే కేటగిరీ కింద ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలకు రూ.12,500 రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేది. కాని ప్రస్తుతం ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను కేటగిరీల వారీగా విభజించి జీతాలు చెల్లిస్తోంది. సంబంధిత గ్రామ పంచాయితీలో 40 శాతం జాబు కార్డుల కుటుంబాలకు ఉపాధి హామీ పనులు కల్పించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.12వేలు చెల్లిస్తున్నారు. 35 శాతం జాబు కార్డుల కుటుంబాలకు పని కల్పించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు క్యాటగిరి టు కింద రూ. 9.700 వేలు చెల్లిస్తున్నారు. కేటగిరి మూడు కింద సంబంధిత గ్రామం లో 30 శాతం జాబు కార్డులు కలిగిన కుటుంబాలకు పని కల్పించిన ఫీల్డ్ అసి స్టెంట్లకు రూ.7,500వేలు చెల్లిస్తున్నారు. అరకొర జీతాలు కూడా సకాలం లో చెల్లించకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు అప్పులు చేసి కుటుంబా లను నెట్టుకు రావాల్సి వస్తోంది. ఏప్రిల్, మే నెలలో మండుటెండలో ఉపాధి హామీ కూలీలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు. మండు టెండలలో విధులు నిర్వహిస్తే తమకు వడదెబ్బ తగిలి అస్వస్థత కి గురైతే వెళ్లడానికి చేతిలో చిల్లి గవ్వ కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఫీల్డ్ అసిస్టెంట్ విధులు..** కూలీలకు100 రోజుల పని కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రధాన పాత్ర పోషిస్తారు. ఉపాధి హామీ పని స్థలాల వద్ద మస్టర్ల నిర్వహణ, పని నాణ్యత, వేతనాలు చెల్లింపు, పని స్థలాల గుర్తింపు పేస్లిప్పుల పంపిణీ, ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారుల గుర్తింపులో ప్రధాన పాత్ర వహిస్తారు. సమావేశాలకు జన సమీకరణలో వీరి పాత్ర ఉంటుంది.

**రెండు మూడు రోజుల్లోనే జీతాలు ఖాతాలో జమవుతాయి**
**- అనంతగిరి ఏపీవో, శ్రీనివాస్**

ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నమాట వాస్తవం. ఇదే విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం. ప్రభుత్వం కూడా స్పందించి రెండు మూడు రోజుల్లో జీతాలు చెల్లించనుంది.ఫీల్డ్ అసిస్టెంట్లు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

# యువకుల ప్రవర్తనపై తల్లితండ్రులు దృష్టి పెట్టాలి

**- డ్రగ్స్ వాడకం వల్ల ఒక తరాన్ని కోల్పోతున్నాం - డాక్టర్ టి సుధాకర్**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వ ర్యంలో జరుగుతున్న డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర రెండో రోజు కొనసా గింది. మంగళవారం యాత్రలో భాగంగా ఉదయం 8 గంటలకు మంగళపల్లి గ్రామంలో ప్రారంభమై గట్లనర్సింగపూర్,గొల్లపల్లి,ముస్తాపూర్ గ్రామంలో జేఏసీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు విస్తృతంగా పర్యటించినారు.ప్రతి గ్రామంలో మహిళలను యువతను సమీకరించి డ్రగ్ సేవించడం ద్వారా లోన్ యాప్స్ ద్వారా అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగ్లో లక్షలాది రూపాయలు నష్టపోయి ,ఆన్లైన్ గేమ్స్ ద్వారా నష్టపోయి కుటుంబాలు అనేక రకాలుగా బజారు పాలవు తున్నాయని తెలియజేసినారు.ముస్తాఫాపూర్ గ్రామంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ టి.సుధాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ వివిధ రూపాల్లో అనగా చాక్లెట్స్,ఐస్ క్రీమ్,పౌడర్ ,సిగరెట్ ,సిరంజి ఇలాంటివి గ్రామ గ్రామాన దొరకడం వలన పాఠశాల విద్యార్థుల నుండి యువతి యువకులు విచ్చలవి డిగా వాడుతుండటం వల్ల కొద్ది నెలల్లోనే వివిధ అనారోగ్యలపాలై హాస్పిటల్స్ కు వస్తున్నారు. కొందరిని బ్రతికించలేని పరిస్థితులలో అవయవాలు అన్ని దెబ్బతింటున్నాయి అన్నారు. గంజాయి లాంటివి వాడటం వల్ల మెదడుపై తీవ్ర ప్రభావం చూపి మత్తులోకి దిగజారి తల్లిదండ్రుల ఆడవారితో విచక్షణ లేకుండా ప్రవర్తిస్తూన్న ఘటనలు చూస్తున్నాం అని అన్నారు.లోన్ యాప్స్,ఆన్లైన్ గేమ్స్,బెట్టింగ్స్ వాటిలో పాల్గొని అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు గ్రామాలలో విద్యార్థి యువత ఈ విధంగా బానిసలై అర్థాంతరంగా తనవులు చాలుస్తున్నారు అంటే ఒక భవిష్యత్తు తరం లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. అందువల్ల తల్లులే ప్రధాన భూమిక వహించి పిల్లలను రక్షించుకో వాలని కోరారు.నేటి యాత్రలో కవ్వ లక్ష్మారెడ్డి, ఏపీఎం దేవానందం,డ్యాగాల సారయ్య, మేకల వీరన్న యాదవ్,చెప్యాల ప్రకాష్,ఇల్లందుల లక్ష్మణ్, ఎదుల పురం తిరుపతి ,గాండ్ల పద్మ,కోడూరు శ్రీదేవి,దండి లక్ష్మి, మాట్ల వెంకటస్వామి, పెట్టం కుమారస్వామి, రేణిగుంట బిక్షపతి,ఉప్పుల కుమారస్వామి, వేముల జగదీష్, మాడుగుల ఈశ్వరయ్య, మంగ రామచంద్రం, సి సి మాడుగుల నాగమణి, బొల్లంపల్లి మమత,ఎర్ర కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## HDFC BANK హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

### సవరణ

మా డిమాండ్ నోటీసు ప్రచురణ తేది: 11.04.2025ను రెఫర్ చేస్తూ, ఈ వార్తా పత్రికలో ప్రచురించబడిన క్ర.సం.3 కి సంబంధించి రుణగ్రహీత(ల) పేరు: శ్రీ కందగట్ల అనిల్ కుమార్ డిమాండ్ నోటీసు తేది: 25-ఫిబ్రవరి-2025గా చదువుకోవలెను మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.123 తూర్పు భాగము & పడమర: ఓపెన్ స్పేస్‌గా చదువుకోవలెను. ఇతర వివరాలు యథాతథం, ఎట్టి మార్పులేదు.

తేదీ: 22.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్‌బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-60 0032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **సిరిసిల్ల.** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 08.07.2024 | డిమాండ్ నోటీసు తేది: 27.03.2025 |
|---|---|---|
| **1) సునీల్ రెడ్డి తిరుమల్ రెడ్డి కేరాఫ్ బాలస్వామి,** వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: సేల్స్ అండ్ సర్వీస్ (మెస్సర్స్ సంజన డైరీ ఫామ్), ఇం.నెం: 10-4-89/1/ఎ, బాలానగర్, వేములవాడ, కరీంనగర్, సెల్: 9000889843, పిన్‌కోడ్: 505302. **2) తిరుమలరెడ్డి బాలస్వామి రెడ్డి తండ్రి జాకబ్ రెడ్డి,** వయస్సు: 64 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఇం.నెం: 10-4-89/1/ఎ, బాలానగర్, వేములవాడ, కరీంనగర్, సెల్: 9177075926, పిన్‌కోడ్: 505302 **మరియు మరియొకటి తిరుమలరెడ్డి బాలస్వామి రెడ్డి తండ్రి జాకబ్ రెడ్డి,** వయస్సు: 64 సంవత్సరాలు, సర్వే నెం. 26లోని 471 చ॥గ॥లు లేదా 395.64 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ భూమి, వేములవాడ టౌన్ & మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: రాజన్న సిరిసిల్ల, ఉప-జిల్లా: వేములవాడ **మరియు మరియొకటి తిరుమలరెడ్డి బాలస్వామి రెడ్డి తండ్రి జాకబ్ రెడ్డి,** వయస్సు: 64 సంవత్సరాలు, సర్వే నెం. 395/డిలో 249 చ॥గ॥లు లేదా 208.18 చ॥మీ॥ల విస్తీర్ణం కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 20, వేములవాడ పట్టణం & మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: రాజన్న సిరిసిల్ల, సబ్-జిల్లా: వేములవాడ. **3) తిరుమల రెడ్డి రోజా రమణి కేరాఫ్ సునీల్ కుమార్ రెడ్డి,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇం.నెం. 10-4-89/1/ఎ, బాలానగర్, వేములవాడ, కరీంనగర్, సెల్: 7569784388, పిన్ కోడ్: 505302. **4) అడెపెల్లి ప్రశాంత్ తండ్రి అంజయ్య,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఇం.నెం. 1-162, గోపాలరావుపల్లి, గంగాధర, కరీంనగర్, సెల్: 8885557781, పిన్‌కోడ్: 505445. | రావలసిన బకాయి మొత్తం రూ. 41,13,450/- | రుణము మొత్తం రూ. 40,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: SIRCITF2203190007 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **తిరుమల్ రెడ్డి బాలస్వామి,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 22.03.2022,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **2330/2022, వేములవాడ** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ "ఎ" స్థిరాస్తి:** సబ్-జిల్లా వేములవాడ, రిజిస్ట్రేషన్ జిల్లా రాజన్న సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ టౌన్ & మం॥, బాల్‌నగర్ వద్ద సర్వే నెం. 26లో 471 చ॥గ॥లు లేదా 395.64 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ స్థలం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** తుమ్మ మేరిలమ్మ ఖాళీ స్థలం, **ఉత్తరం:** తిరుమల్‌రెడ్డి సునీల్ కుమార్ రెడ్డి ఖాళీ స్థలం, **దక్షిణం:** బోనం బాల్ రెడ్డి & అరువ బాలస్వామి రెడ్డి ఖాళీ స్థలం.
**షెడ్యూల్ "బి" స్థిరాస్తి:** సబ్-జిల్లా వేములవాడ, రిజిస్ట్రేషన్ జిల్లా రాజన్న సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ టౌన్ & మం॥ వద్ద సర్వే నెం. 395/డి లో 249 చ॥గ॥లు లేదా 208.18 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 20 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ఇతరుల ఖాళీ ప్లాట్, **ఉత్తరం:** ఖాళీ ప్లాట్ నెం. 19, **దక్షిణం:** ఇతరుల ఖాళీ ప్లాటు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 22.04.2025,
ప్రదేశం: వేములవాడ

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్‌బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-60 0032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **మంచిర్యాల** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.10.2024 | డిమాండ్ నోటీసు తేది: 27.03.2025 |
|---|---|---|
| **1) శ్రీనివాస్ బండి తండ్రి శంకరయ్య,** వయస్సు: 44 సంవత్సరాలు, వృత్తి: సర్వీస్ (శ్రీనివాస్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్క్స్), ఇం.నెం. 6-2-58/1/బి, పవర్ హౌస్ కాలనీ, గోదావరిఖని, రామగుండం, కరీంనగర్, సెల్: 9491324901, పిన్‌కోడ్: 505209 **మరియు మరియొకటి శ్రీనివాస్ బండి తండ్రి శంకరయ్య,** వయస్సు: 44 సంవత్సరాలు, సర్వే నెం. 317/3/1ఎలో 255 చ॥గ॥లు లేదా 213.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 8, జైపూర్ గ్రామం & మండలం, మంచిర్యాల జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: ఆదిలాబాద్, ఉప-జిల్లా: మంచిర్యాల **మరియు మరియొకటి శ్రీనివాస్ బండి తండ్రి శంకరయ్య,** వయస్సు: 44 సంవత్సరాలు, సర్వే నెం. 317/3/1బిలో 255 చ॥గ॥లు లేదా 213.20 చ॥మీ॥ల విస్తీర్ణం కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 9, జైపూర్ గ్రామం & మండలం, మంచిర్యాల జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: ఆదిలాబాద్, ఉప జిల్లా: మంచిర్యాల. **2) బండి సరిత భర్త శ్రీనివాస్,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇంటి నెం. 6-2-58/1/బి, పవర్ హౌస్ కాలనీ, గోదావరిఖని, రామగుండం, కరీంనగర్, సెల్: 8341754433, పిన్‌కోడ్: 505209. **3) సమ్మయ్య పొట్టల తండ్రి మధునయ్య,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (సమ్మయ్య సెంటరింగ్ వర్క్స్), ఇం.నెం. 1-21, నర్వ, జైపూర్, ఆదిలాబాద్, సెల్: 7890323159, పిన్‌కోడ్: 504293. | రావలసిన బకాయి మొత్తం రూ. 26,44,556/- | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: MNCRLTF2301200012 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **శ్రీనివాస్ బండి,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 20.01.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **1071/2023, మంచిర్యాల** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ "ఎ" స్థిరాస్తి:** సబ్ జిల్లా మంచిర్యాల, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా, జైపూర్ గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 317/3/1ఎలో 255 చ॥గ॥లు లేదా 213.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 8 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** అల్లూరి స్వామి భూమి, **ఉత్తరం:** ప్లాట్ నెంలు. 7 & 6, **దక్షిణం:** కొనుగోలుదారు యొక్క ప్లాట్ నెం. 9.
**షెడ్యూల్ "బి" స్థిరాస్తి:** సబ్ జిల్లా మంచిర్యాల, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా, జైపూర్ గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 317/3/1బిలో 255 చ॥గ॥లు లేదా 213.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 9 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** అల్లూరి స్వామి భూమి, **ఉత్తరం:** కొనుగోలుదారు యొక్క ప్లాట్ నెం. 8, **దక్షిణం:** చల్లా శ్రీను & కొట్టే లావణ్య యొక్క ప్లాటు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**


తేది: 22.04.2025,
ప్రదేశం: మంచిర్యాల

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఏడాదిలోనే కాంగ్రెస్ పాలన అభాసుపాలు

**- కాంగ్రెస్ దానికదే భూస్థాపితం - రజతోత్సవం ఇంటింటి పండగ - గులాబీ కుంభమేళా విజయవంతం చేయండి**
**- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**ఎల్కతుర్తి / హనుమకొండ, ఏప్రిల్ 22( నినాదం న్యూస్):** ఏడాది కాలంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనా పూర్తిగా అభాసుపాలయిదని, ఆరోగ్యారెంటీలలో ఏ ఒక్కటి అమలు చేయలేకపోయారని, తెలంగాణ ప్రజల్ని వంచించి మోసం చేసారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27 న జరగనున్న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభ ఏర్పాట్లను అయన మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీష్ కుమార్, వినయ్ భాస్కర్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపాన్ని ప్రజలు గమనించారని, ఇది ఇంటింటి పండగ అని, లక్షలాది మంది తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ కు, సభకు ఎలాం టి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. దేశంలో ఎన్నో పార్టీలు ఉన్నాయని, కానీ బి ఆర్ ఎస్ పార్టీ ప్రత్యేకత వేరని, రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి, రాష్ట్రాన్ని సాధించి దాని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లిన పార్టీ బి ఆర్ ఎస్ అని అన్నారు. కేసీఆర్ నాడు డిప్యూటీ స్పీకర్ పదవికి, శాసన సభ్యత్వానికి




రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారని గుర్తు చేసారు. తొలి దశ ఉద్యమంలో 400 మంది విద్యా ర్థులు అమరులయ్యారని, 1972 లో 13 స్థానాలు గెలిచినా.. జాతీయ పార్టీలకు లొంగిపోయిన చరిత్ర చూశామని అన్నారు. కేసీఆర్ ఎన్నో సభలు, కేసీఆర్ అమరణ దీక్షను, ఉద్యమానికి దిగివచ్చిన కేంద్రం నాడు తెలంగాణ ప్రకటన చేసిందన్నారు. పదేళ్లలో తెలంగాణ ముఖ్యమం త్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని ఎన్నో పథకాలతో అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కేసీఆర్ కిట్, గురుకుల పాఠశాలలు, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల ద్వారా తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ప్రశంసిం చారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారని, తమకు కేసీఆర్, బి ఆర్ ఎస్ పాలన శ్రీరామ రక్ష అని తెలంగాణ ప్రజలు భావిస్తు న్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## HDFC BANK హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

బ్రాంచ్: బ్లాక్-బి, 3వ అంతస్తు మీనాక్షి టెక్ పార్క్, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500081.
టెలిఫోన్ నెం: 18002100018/040-66588491- CIN L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com

### స్వాధీనతా ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదువబడే సెక్షన్-13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకుముందు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ ఉత్తర్వు తేది: 17 మార్చి, 2023** ప్రకారం గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి ముంబయి వారిచే ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం ద్వారా **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైంది) (హెచ్‌డిఎఫ్‌సి)** వారి అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(లు) లకు ఈ క్రింద వారి పేర్లతో సహా తెలియజేసిన బకాయి మొత్తమును వడ్డీతో సహా మరియు వర్తించబడే రేట్లతో సదరు నోటీసు/లు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తము, అనుషంగిక ఖర్చులు, ధరలు, ఛార్జీలు మొ॥గు వాటిని నేటి వరకు/రుణం తీరేవరకు తిరిగి చెల్లించమని కోరడమైనది.

| క్ర సం. | రుణగ్రహీత(లు) & సహ-రుణగ్రహీత(లు) పేరు | మొత్తము రావలసిన బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | స్వాధీనత తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి పూనమ్ వెంకట్ నరసమ్మ (రుణగ్రహీత) | 31-జనవరి-2022 నాటికి రూ.42,92,645/- (రూపాయలు నలభై రెండు లక్షల తొంభై రెండు వేల ఆరు వందల నలభై ఐదు మాత్రమే) | 18-ఫిబ్రవరి-2022 | 21-ఏప్రిల్-2025 (భౌతిక స్వాధీనత) | భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ టౌన్ మరియు మండలం, శ్రీహరిపురి కాలనీ వద్ద ఉన్న 198.33 చ.గ.లు లేదా 165.82 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మించబడిన 1214.83 చ.అ.లు లేదా 112.86 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 745 ఎస్, ప్లాట్ నెం. 39లోని ఇం.నెం. 22-1-179/64 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 40.0 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: గారపాటి అంకిత చౌదరి యొక్క ప్లాట్ నెం.37, ఉత్తరం: ప్లాట్ నెం.38, దక్షిణం: హసీబ్ రుక్సానా భర్త మొహమ్మద్ గయాసతుల్లా యొక్క ప్లాట్ నెం.40. |
| 2 | శ్రీమతి అమర్లపూడి ప్రమీల (రుణగ్రహీత) | 30-నవంబర్-2024 నాటికి రూ.65,59,989/-(రూపాయలు అరవై ఐదు లక్షల యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది మాత్రమే) | 28-డిసెంబర్-2024 | 16-ఏప్రిల్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | వరంగల్ (ఆర్.ఓ.), జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలోని మరియు రిజిస్ట్రేషన్ జిల్లా హన్మకొండ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమకొండ జిల్లా, వడ్డేపల్లి, అశోక కాలనీ వద్ద ఉన్న వడ్డేపల్లి రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నెం. 146/ఏలోని 129.00 చ.గ.లు లేదా 107.85 చ.మీ.ల విస్తీర్ణము, ప్లాట్ నెం. 28 భాగములోని గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. ఫ్లింత్ ఏరియా 495 చ.అ.లు, మొదటి అంతస్తు ఆర్.సి.సి. ఫ్లింత్ ఏరియా: 495 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో జిడబ్ల్యుఎంసి ఇం.నెం. 2-4-1454/1 గల ఖాళీ ప్రదేశముతో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్రేమ్ కుమార్ యొక్క ఇంటి నం.2-4-1296 & కాంపౌండ్ వాల్, దక్షిణం: 15'0" రోడ్డు, తూర్పు: పురుషోత్తం యొక్క ఇంటి నం.2-4-1454 & కాంపౌండ్ వాల్, పశ్చిమం: బి. చేరాలు మరియు ఇతరుల ప్లాట్. |
| 3 | శ్రీ మాడుగుల సాదయ్య (రుణగ్రహీత) | 30-నవంబర్-2024 నాటికి రూ.44,70,112/- (రూపాయలు నలభై నాలుగు లక్షల డెబ్బై వేల నూట పన్నెండు మాత్రమే) | 28-డిసెంబర్-2024 | 16-ఏప్రిల్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హుజురాబాద్ అధికార పరిధిలోని హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ మండలం, హుజురాబాద్ గ్రామం వద్ద ఉన్న హుజురాబాద్ గ్రామం యొక్క సర్వే నెం. 2372/డిలోని గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 744.43 చ.అ.లతో కవర్ చేయబడి ఉండి రోడ్డు ప్రభావిత ఏరియా 18.62 చ.గ.లు నికర ఏరియా 150.58 చ.గ.లు అనగా 125.89 చ.మీ.లు, 169.20 చ.గ.లు (లేదా) 141.45 చ.మీ.ల విస్తీర్ణము గల ఇంటి నం.12-12-351, (పిటిఐఎన్ అసెస్‌మెంట్ నం.1173002978) గల ఖాళీ ప్రదేశముతో నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30' అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు, పశ్చిమం: జి మొగిలి యొక్క ఇంటి నెం.21-258 మరియు లింగయ్య యొక్క ప్లాట్, ఉత్తరం: రమేష్ యొక్క ప్లాట్, దక్షిణం: వెంకటస్వామి యొక్క ప్లాట్. |

* భవిష్య వడ్డీతో, అనుషంగిక ఖర్చులు, ధరలు మరియు ఛార్జీలు మొదలగునవి నేటి వరకు చెల్లింపు మరియు / లేదా తీరేవరకు.
అయినప్పటికీ పైన తెలిపిన రుణగ్రహీత/లు పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచు హెచ్‌డిఎఫ్‌సి వారి అధీకృత అధికారి/లు పైన తెలిపిన స్థిరాస్తి(ల)ను/ సెక్యూర్డ్ ఆస్తి(ల)ను పైన తెలిపిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనది.
కావున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత(ల)ను మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా పైన తెలిపిన స్థిరాస్తి(లు) / సెక్యూర్డ్ ఆస్తి/ల పై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **హెచ్‌డిఎఫ్‌సి** వారికి తనఖా క్రింద వర్తించును.
సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) లోని సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు ఇదే సరైన సమయమని భావించమని కోరుతూ రుణగ్రహీత/ల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.
తీసిన పంచనామా కాపీలు మరియు చేసిన జాబితా దిగువ సంతకందారు వద్ద లభించును మరియు సదరు రుణగ్రహీత(లు) ఏదేని పని దినమున కార్యాలయ వేళలల్లో దిగువ సంతకందారు నుండి సంబంధిత కాపీని సేకరించవల్సిందిగా కోరబడుతున్నారు.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 22-ఏప్రిల్-2025
రిజిస్టర్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి- 400013

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
సం/- అధీకృత అధికారి

## సంకుచిత రాజకీయాలతో
# మతతత్త్వానికి ఆజ్యం

సంపాదకీయం

మహారాష్ట్రలో ముస్లిం సత్యశోధక్ మండలి వ్యవస్థాపకుడు, ముస్లిం లౌకిక, ప్రజాస్వామ్య, సంస్కరణ వాది హమీద్ దల్వాయి ఇస్లాం మత, సామజిక, రాజకీయ చరిత్రతో పాటుగా ముస్లిం మనస్తత్వాన్ని ఎలాంటి అపోహలు లేకుండా నిష్పాక్షికంగా విశ్లేషిస్తూ 'లౌకిక భారతదేశంలో ముస్లిం రాజకీయాలు' అనే గ్రంథాన్ని రాశారు. ఈ పుస్తకాన్ని ఆనందేశి నాగరాజు తెలుగులోకి అనువదించారు. నేటి భారతంలో ఒకవైపు అన్నిరకాల అభివృద్ధి నిరోధక, ఛాందస, పునరుద్ధరణ సంప్రదాయవాదులు, మరోవైపు ఆధునిక ఉదారవాదుల మధ్య నిజమైన సంఘర్షణ జరుగుతున్నది. భారతీయ రాజకీయ నాయకులు దూరదృష్టి లోపించి స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల వారు ఎల్లప్పుడూ సంప్రదాయవాదాన్నీ, మతతత్వాలను బుజ్జగిస్తారు. ఏనాడూ వాటిని వ్యతిరేకించరు. అందువల్ల, అన్ని రకాల మతతత్వాలపై రాజకీయాలకతీతంగా ఉమ్మడి పోరు చేయడానికి అన్నివర్గాల ఉదారవాద మేధావుల మధ్య అంగీకారం ఏర్పడాల్సిన అవసరం ఉన్నది. ఇదిగనుక జరగకపోతే, భారత దేశంలో ఉదారవాదం, ప్రజాస్వామ్యం క్రమంగా నశించి తీరుతాయి. దల్వాయి భారతదేశంలోని సెక్యులర్ పార్టీల నిజ స్వరూపాన్ని బట్టబయలు చేస్తూ ఇలా అన్నాడు... భారతదేశంలో మతతత్వాన్ని సమూలంగా నిర్మూలించడానికి ఏ రాజకీయ పార్టీ కూడా కచ్చితమైన చర్యలు తీసుకోవడం లేదు. వారు ముస్లింలను సంతృప్తి పరచడానికే చూస్తారు. నా సొంత పార్టీ ఎస్ఎస్‌పీ కూడా ఇందుకు మినహాయింపు కాదు. రాజకీయాలకతీతంగా ఈ సమస్య పరిష్కారం కోసం ఒక సంస్థ ఏర్పడాలి. హమీద్ దల్వాయి మహారాష్ట్రలోని ఒక పల్లెటూరులో నిరుపేద ముస్లిం కుటుంబంలో 1932లో జన్మించారు. మూడుసార్లు తలాక్ (విడాకులు) పదాన్ని ఉచ్చరించి ముస్లిం వివాహితకు భర్త యథేచ్ఛగా విడాకులు ఇవ్వవచ్చని చెప్పే ముస్లిం వ్యక్తిగత షరియా చట్టాన్ని ఆధునీకరించాలనీ, ముస్లింలలో బహు భార్యత్వాన్ని నిషేధించాలనీ, ఉమ్మడి పౌర చట్టాన్ని రూపొందించాలనే డిమాండ్‌తో దేశంలోనే మొట్టమొదటి సారిగా ఉద్యమించిన నిజమైన లౌకికవాద ముస్లిం మేధావి, సాంఘిక సంస్కర్త హమీద్. హేతువాది అయిన దల్వాయి అన్ని మతాల్లోని మూఢ నమ్మకాలను ప్రశ్నించి పౌర సమాజంలో అన్నిరకాల మత ప్రమేయాన్ని నిషేధించాలని కోరారు. మొదట జయప్రకాశ్ నారాయణ నేతృత్వంలోని ఇండియన్ సోషలిస్ట్ పార్టీలో పనిచేసినా, తర్వాత రాజకీయ పార్టీలకు అతీతంగా ముస్లిం సమాజంలో సాంఘిక సంస్కరణల కోసం అవిశ్రాంతంగా కృషి చేశారు. పత్రికా విలేకరిగా పనిచేసినా, మరాఠీలో కథలతో పాటుగా జాతీయ సమగ్రత, లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థల ఏర్పాటుకు ముస్లిం సమాజంలో, హిందువులలో సాంఘిక సంస్కరణల ఆవశ్యకతపై మరాఠీలో గ్రంథాలు రాశారు. అన్ని మతాల బోధనలలో శాంతి, సహనంతో పాటుగా కాలంచెల్లిన అశాస్త్రీయ భావాలూ, లౌకిక, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన అంశాలూ ఉంటాయి. ఆయా మతానుయాయులలో ఆధునిక మానవీయ, లౌకికవాద, ప్రజాస్వామ్య భావాలతో ప్రేరేపితులైన వ్యక్తులు కాలానుగుణంగా తమ తమ మతాలలో సంస్కరణలు తెచ్చినట్టయితే, ఆ మతస్థులు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థలో భాగస్వాములవుతారని దల్వాయి చెప్తూ నేను కొందరు ముస్లింల వైఖరిని విమర్శిస్తున్నానంటే, అది తమ మత విశ్వాసాలతో సంబంధం లేకుండా సమస్త భారతీయుల, దేశ విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్న విమర్శ మాత్రమే. ముస్లింలందరిపై చేస్తున్న విమర్శ కాదని స్పష్టం చేశారు. భారతదేశంలో లౌకికవాదానికి దిశా నిర్దేశం చేస్తూ భారతదేశంలోని నాగరీకులందరికి ఉమ్మడి పౌర స్మృతిని ఏర్పాటుచేయాలని పట్టుబట్టాలి. దేశంలోని అన్ని వివాహాలను ఉమ్మడి పౌర స్మృతి ప్రకారం నమోదు చేయడాన్ని తప్పనిసరి చేయాలి. మత మార్పిడులను అనుమతించరాదు. రహదారులలో రాకపోకలకు ఇబ్బందికరంగా నిర్మించిన మందిరాలనూ, మసీదులను, ఇతర ప్రార్థనా స్థలాలను తొలగించాలి. అన్ని మతాల ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. వీటిద్వారా వచ్చిన ఆదాయాన్ని కేవలం విద్య, సంక్షేమ పథకాలపైనే వెచ్చించాలి. కశ్మీర్‌కు ఇచ్చిన ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుచేయాలి. ఉర్దూ భాషాభివృద్ధికి అవకాశాలు కల్పించాలి. పూర్తిగా ఉర్దూ మాధ్యమంలో బోధించే పాఠశాలలకు పూర్తి భద్రత కల్పించాలి. అయితే, రాష్ట్రాల్లో ఉర్దూను 2వ అధికార భాషగా ప్రకటించాలనే డిమాండ్‌ను కచ్చితంగా తిరస్కరించాలి. భారత దేశంలోని మహిళల స్థాయిని, హక్కులను ఒకే ఒక ఉమ్మడి పౌరస్మృతి ప్రకారం నిర్దేశించాలి. ముస్లిం మహిళలు ధరించే పరదా (బురఖా) విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలి. దేశ ఆర్థిక, వ్యవసాయరంగాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మాత్రమే గోవధనిషేధంపై నిర్ణయం తీసుకోవాలి. కుటుంబ నియంత్రణను పౌరులందరికీ తప్పనిసరి చేయాలి. తమ మతం కారణంగా ఈ సంస్కరణలను వ్యతిరేకించే ముస్లింలకు షరియా చట్టంలోని అన్ని అంశాలను కచ్చితంగా వర్తింపజేయాలి. భారతదేశ ప్రజలందరినీ లౌకిక విలువలతో సమైక్య పరచడం ఒక్కటే భారత మతతత్వ సమస్యకు పరిష్కారం అని ప్రతిపాదించారు. ఇస్లాం మతంలో సంస్కరణల ఆవశ్యకతను హమీద్ దల్వాయి ఈ పుస్తకంలో వివరించాడు. నిజమైన ప్రజాస్వామ్య, లౌకికవాదం మన దేశంలో వేళ్లూనుకోవాలంటే హమీద్ దల్వాయి రచనలు ప్రతీ భారతీయుడు చదివి తీరాలి.



# పుస్తక పఠన అలవాటు పలుచబడుతోందా !



నేటి డిజిటల్ యుగంలో "లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రీడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి జ్ఞాన వెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత, తపన కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. స్మార్ట్ ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకోవాలి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు అని నమ్మాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పనిసరిగా సమయం ఇవ్వాలి. వారు ఇతర ఆసక్తిగల అంశాలకు సంబంధించిన పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలి.

**ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం-2025:**

పుస్తకాల ప్రాధాన్యం, వాటి అపార శక్రుతి సామర్థ్యాలను ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏట 23 ఏప్రిల్ రోజున " ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం (వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే)" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 2025 వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ దినోత్సవ ఇతివృత్తంగా "ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సాహిత్య పాత్ర" అని అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవ వేదికగా విద్య, సాహిత్యం, అవగాహన, సమగ్రాభివృద్ధి సాధనలో పుస్తకాల పాత్ర వెలకట్టలేనిది ప్రచారం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతున్నది. చదువును నమ్మినవాడు ఎన్నటికీ చెడిపోడని, మనం నేర్చుకున్న ప్రతి విషయం మనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యావేత్తలు మాత్రమే సమాజంలో గుర్తింపు, గౌరవాలను పొందుతారని తెలుసుకోవాలి. "పుస్తకం ఓ నిశ్శబ్ద విజ్ఞాన విస్పోటనం" అని గుర్తించిన వారు జీవితంలో ఎత్తుపల్లాలను సునాయాసంగా అధిగమిస్తారు.

**ప్రముఖుల జీవిత చరిత్రలు చక్కని మార్గాన్ని చూపుతాయి:**

"స్వానుభవంతో నేర్చుకున్న వారు అవివేకులు, ఇతరుల తప్పుడు అనుభవాలతో నేర్చుకున్న వారు వివేకవంతులు" అనే నినాదం విన్నాం. "నేను పుస్తకాలు కొన్న తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే సూత్రం పాటిస్తూ పుస్తకాలు కొనడానికి, వ్యక్తిగత లైబ్రరీ నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది, మెదడు చురుకుగా పనిచేస్తుంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మేధావుల జీవిత చరిత్తెరలు మనకు చక్కని మార్గనిర్దేశనం చేస్తూ, ప్రేరణగా నిలుస్తాయి. పుస్తక పఠనంతో విజ్ఞాన సమపార్జన జరిగి సరైన ఉద్యోగం, సమాజంలో గుర్తింపు దొరుకుతాయి. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం పెరుగుతుంది. స్థిరత్వంతో పౌర సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను, జీవన సాఫల్య ఫలితాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోయిన యెడల మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒకటి లేదా రెండు గంటలైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏట వంద వరకు పుస్తకాలు చదువే విధంగా మన జీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి.

**పుస్తక పఠనం జీవనశైలిలో భాగం కావాలి:**

మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసేవారయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి సగటున 10 గంటలు చదివే అలవాటు ఉన్న వారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్ టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్తక పఠనానికి అధిక సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది.

**కౌమారదశలోనే పుస్తక పఠనం అలవాటు కావాలి:**

అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదా వృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి అలవాటు. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ ముక్క పెట్టి లేదా పేజీ మూల మలిచి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి. చదవడానికి నియమ నిబంధనలు, సరైన సమయ సందర్భాలు అనేవి ఏవీ ఉండవు. పాఠకుడికి ఆసక్తి ఉంటే ఎడారిలో లేదా ఎండల్లో కూడా చదవవచ్చు. చదవడం వల్ల మనో విస్తృతి పెరుగుతుంది. సమాజం లోతులు అర్థం అవుతాయి. ఆత్మ విశ్వాసం అపారంగా పెరుగుతుంది. ప్రజాదరణ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు. చదివి అర్థం చేసుకున్న విషయాలను ఆచరణలో పెడితే మీ వ్యక్తిత్వం మరింత ఇనుమడిస్తుంది. పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం కూడా అని గుర్తుంచుకోవాలి. చదువును దుకాణంలో కొనడాని వీలు కాకపోవచ్చు, కాని పుస్తకాన్ని చదివి జ్ఞానాన్ని ఆర్జించవచ్చని మరిచి పోరాదు.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి , 9949700037**

## బహుముఖ ప్రజ్ఞాశాలి
# సుందర రామకృష్ణ

అక్కిరాజు సుందర రామ కృష్ణ వందకు పైగా సినిమాలలో నటించారు. మెగాస్టార్ చిరంజీవి నటించిన ముఠామేస్త్రి చిత్రంలో అక్కిరాజు గవర్నర్‌గా నటించాడు. ఠాగూర్ సినిమాలో ప్రిన్సిపాల్‌గా కనిపించారు. నాగార్జున నటించిన శివ సినిమాలో లెక్చరర్‌గా, ఎగిరే పావురమా చిత్రంలో సంగీత కారునిగా ఆయన నటించి అందరినీ మెప్పించారు. శ్రీకృష్ణ తులాభారం నాటకంలో ప్రముఖ సినీనటి జమునతో కలిసి అనేక ప్రదర్శనలలో నటించారు. జెమిని టీవీలో, తేజ టీవీఛానల్‌లో పెళ్లిపందిరి కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలకు సుమారు 15 సంవత్సరాల పాటు వ్యాఖ్యానం చేశారు. ఆదికవి నన్నయ్య, శ్రీనాథ కవిసార్వభౌమ, అల్లసాని పెద్దన, తెనాలి రామకృష్ణ మొదలైన పాత్రలను టీవీ సీరియళ్ళలో పోషించాడు. పౌరాణిక నాటకాలలో శ్రీకృష్ణుడు, బిల్వమంగళుడు, భరతుడు, కాళిదాసు, అర్జునుడు మొదలైన పాత్రలు మంచి పేరు తెచ్చిపెట్టాయి. అక్కిరాజు సుందర రామకృష్ణ తండ్రి అక్కిరాజు రామయ్య. తల్లి అన్నపూర్ణమ్మ. ఆయన గుంటూరు జిల్లా నరసారావుపేట లో 23 ఏప్రిల్ 1949లో జన్మించారు. ప్రముఖ రచయిత అక్కిరాజు రమాపతి రావు అయన సోదరుడు. మరొక సోదరుడు అక్కిరాజు జనార్ధనరావు పేరుపొందిన జర్నలిస్ట్. నరసారావు పేటలో డిగ్రీ వరకు చదివిన సుందర రామకృష్ణ హైదరాబాద్‌లో ఎం.ఎ., ఎం.ఓ.ఎల్.,ఎం.ఫిల్ చేశారు. తరువాత ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి వేంకట పార్వతీశ కవులు – రామాయణ పద్యకృతులు అనే అంశంపై ఇరివెంటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పుచ్చుకున్నారు. థియేటర్ ఆర్ట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా చేశారు. తెలుగు సంస్కృతం ఆంగ్లం కలిపి నూతన మణిప్రవాళ భాషను సృష్టించినవారు. సందర్భోచితంగా ఉర్దూ పదాలు కూడా చాలా వాడుకున్నారు. అమ్మతోడు, కేశవామాధవా, కోనేటి రాయనికి, బాపూరమణా, తేనీటి విందు, కవీశ్వరా, శంకర నారాణీయము,రాజేశ్వరీ శతకము, శ్రీ శనీశ్వర శతకము, అమెరికాలో కవిసుందర్ – శ్యామసుందర్, కవితాశరథి దాశరథి, ఆంజనేయ శతకం, భీమన్న, భీమలింగ శతకం మొదలైన కావ్యాలు వ్రాశారు. బాల్యం నుండే నటన గానం పట్ల మక్కువ చూపేవారు. ఈలపాట రఘురామయ్య, సూరిబాబు, ఘంటసాల వెంకటేశ్వరరావు మొదలైన వారిని అనుకరించే వారు. ఆయన గొప్ప గాయకుడే కాక మంచి సంగీత దర్శకుడు కూడా. లక్ష్మీనరసింహ సుప్రభాతం, బాసర సరస్వతీ వైభవం, శ్రీకృష్ణ రాయబారం, షిర్డీసాయి సుప్రభాతం, గణేశ సుప్రభాతం, వేంకటేశ్వర స్తుతి, క్రీస్తు రక్షకా మొదలైన సి.డి.లను కూర్చి విడుదల చేశారి. ఆలిండియా రేడియో, దూరదర్శన్‌లలో ఏ గ్రేడ్ డ్రామా ఆర్టిస్ట్ గా వున్నారు. 2005లో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపకుడిగా. సన్మానం పొందారు. ఇంటర్ మీడియెట్ తెలుగు పాఠ్య పుస్తకాలలో పాఠాలను తయారు చేశారు. 2007లో లెక్చరర్‌గా పదవీ విరమణ చేశారు. కవితా గాండీవి, నాట్య శ్రీనాథ, అభినవ తెనాలి రామకృష్ణ, అభినవ ఘంటశాల, పద్య విద్యామణి, కళాప్రవీణ, వశ్యముఖి తదితర బిరుదులు సత్కారాలు పొందారు.


## అనితర సాధ్యం...
# సుబ్రహ్మణ్యా శర్మ సేవాభావం

ఒక మారుమూల చిన్న గ్రామానికి రాష్ట్రస్థాయిలో పేరు తేవడం, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేట్లు చేయడం, అంతర్జాతీయ చిత్రపటంపై కూడా ఓ కుగ్రామం పేరును పరిచయము చేయడం సామాన్యమైన విషయమేమీ కాదు. దాని వెనక మొక్కవోని ధైర్యం, పట్టుదల, చిత్తశుద్ధి, అంకితభావం, విరామం ఎరుగని కృషి, అన్నిటికీ మించి అకుంఠిత కార్యదీక్ష కలబోసిన ఒక అరుదైన వ్యక్తిత్వం ఉంది. స్వలాభాపేక్ష లేని నిస్వార్థ సేవా భావం ఆ వ్యక్తిత్వంలో కలగలిసి పోయింది. ఆ అరుదైన ఆదర్శ వ్యక్తిత్వం చెందిన తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మది. పెద్దగా చదువుకోకున్నా విద్యారంగంలో, గ్రామ అభివృద్ధిలో ఇతోధిక సేవ చేసి సుబ్రహ్మణ్య శర్మ మహబూబ్ నగర్ జిల్లా, బిజినేపల్లి మండలం పాలెం గ్రామ అభివృద్ధికి మారు పేరుగా నిలిచారు. అప్పట్లోనే ఆయన సేవలను గుర్తిస్తూ జాతీయస్థాయిలో కూడా అనేక పత్రికలు ప్రత్యేక కథనాలు రాశాయి. రాష్ట్రస్థాయిలోనే గ్రామానికి పేరుతెచ్చి ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా సేవచేసి, తన స్వంత ఆస్తులనే గ్రామాభివృద్ధికి వెచ్చించిన మహనీయుడిగా నిలిచిన సుబ్బయ్య. పాలెం కుగ్రామానికి పట్టణస్థాయి వసతులు కల్పించడానికి కృషిచేశారు. తాను స్థాపించిన కళాశాలలో అభ్యసించిన విద్యార్థులందరో నేడు కవులుగా చెలామణి అవుతున్నారు. ఆయన నిలవెత్తు కాంస్య విగ్రహం అప్పటి రాష్ట్ర గవర్నరు కుముద్‌బెన్ జోషిచే ఆవిష్కరించబడింది. సుబ్బయ్య స్థాపించిన పాఠశాల పేరును తోటపల్లి సుబ్రహ్మణ్యం స్మారక ఉన్నత పాఠశాలగా పేరుమార్చి ఆయన సేవలను గుర్తించారు. 2006లో సుబ్రహ్మణ్యం చేసిన సేవలపై ప్రత్యేకంగా ఒక పుస్తకమే వెలువడింది. తోటపల్లి సుబ్రహ్మణ్యం 1926, ఏప్రిల్ 23న సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి సత్యమూర్తి, తల్లి భగీరథమ్మ. తల్లిదండ్రులు మొదట ఈయనకు పౌరోహిత్యం నేర్పాలని ప్రయత్నించారు. కాని సుబ్రహ్మణ్యంకు దీనిపై ఆసక్తి లేకుండేది. అప్పుడు గ్రామంలో ఒకేఒక పాఠశాల, అదీ కూడా ఏకోపాధ్యాయ పాఠశాల ఉండేది. అందులోనే కొంతవరకు తెలుగు, ఉర్దూ అభ్యసించారు. ప్రారంభంలో సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయుడిగా జీవనం ఆరంభించారు. కాని ఈ వృత్తిలో ఇతనికి ఆసక్తి లేకుండేది. ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి వ్యవసాయం చేయడం ప్రారంభించారు. తాను 22 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు తండ్రి మరణించడంతో కుటుంబ బాధ్యతల బరువు మోయాల్సి వచ్చింది. తమ్ముడు రామేశ్వర్‌ను ఉన్నత విద్య అభ్యసించడానికి సహాయ పడినారు. రామేశ్వర్‌కు ఉన్నత ఉద్యోగం వచ్చే అవకాశం ఉన్ననూ అది కాదని గ్రామాభివృద్ధిలో తనకు సహకరం అందించవలసిందిగా, తనకు తోడుగా ఉండవలసిందిగా కోరడంతో చివరి వరకు రామ లక్ష్మణులులా ఆదర్శ సోదరులు ఇద్దరూ కలిసే గ్రామాభివృద్ధిలో పాలుపంచు కున్నారు. 1960 నాటికి పాలెం గ్రామం 1300 జనాభాతో జిల్లాలో పూర్తిగా వెనకబడిన ప్రాంతం. అదే సమయంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రారంభమవడంతో గ్రామాన్ని ఎలాగైనా అభివృద్ధి చేయాలనే తలంపుతో గ్రామ ప్రజలను ఏకం చేసి సుబ్రహ్మణ్యం నడుంబిగించారు. ప్రతి పంచాయతి బ్లాకులో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండాలని ప్రభుత్వం భావించడంతో ఆ కేంద్రాన్ని పాలెంకు రప్పించడానికి సుబ్బయ్య ప్రయత్నించారు. బ్లాకు కేంద్రం బిజినేపల్లి కాకుండా చిన్న గ్రామమైన పాలెంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అధికారులు అభ్యంతర పర్చిననూ తన శక్తినంత ధార పోసినారు. ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు కావలసిన 2 ఎకరాల భూమిని బ్లాకు కేంద్రంలో సకాలంలో సమకూరక పోవడంతో పాలెంలో తనకున్న స్వంత భూమిని ఇస్తానని, దానికి తోడు రూ 10000/– కూడా విరాళం ఇవ్వదల్చు కున్నానని చెప్పి మొదటి సారిగా గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషిచేసి సఫలీకృతులైనారు. గ్రామంలో అధ్యాత్మిక విలువలు పెంచాలనే తలంపుతో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి పూనుకొని గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దారు. అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి చేత ఆలయానికి ప్రారంభోత్సవం చేయించారు. అప్పట్లో గ్రామంలో కేవలం ప్రాథమిక పాఠశాల మాత్రమే ఉండేది. తర్వాతి చదువులకై నాగర్‌కర్నూల్ వెళ్ళవలసి వచ్చేది. కాబట్టి ముందుగా ఉన్నతపాఠశాల నెలకొల్పాలని సంకల్పించి, దానికి అనుబంధంగా వసతి గృహాన్నికూడా ఎర్పాటుచేశారు. ఆ తర్వాత ప్రభుత్వ డిగ్రీకళాశాల, ఓరియంటల్ కళాశాల కూడా స్థాపించారు. ఇక్కడ స్థాపించబడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లాలోనే రెండవది కాగా రాష్ట్రంలోనే ఒక గ్రామంలో స్థాపించబడ్డ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మొదటిది. జిల్లాలోనే ఏకైక వ్యవసాయ పరిశోధన కేంద్రం పాలెంలో ఏర్పాటు కావడానికి కారకుడు సుబ్బయ్యనే. పట్టుబట్టి తన స్వంత భూములు కూడా దీనికై ధారబోసి పరిశొధన కేంద్రాన్ని రప్పించు కున్నారు. 'పౌల్ట్రీ, ఇతర పరిశ్రమలు అధ్యాత్మికంగా, విద్యాపరంగా గ్రామం పేరు పొందినప్పటికీ పారిశ్రామికంగా కూడా ముందంజ వేయాలని తలచి ముందుగా సుబ్బయ్య పౌల్ట్రీ పరిశ్రమను గ్రామానికి రప్పించు కున్నారు. ఆ తర్వాత ఇతర పరిశ్రమలు కూడా గ్రామంలో స్థాపించడానికి సుబ్బయ్య కృషిచేశారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామానికి బస్సుసౌకర్యం కోసం కృషిచేసి స్టేషను నిర్మాణానికి పాటు పడ్డారు. అప్పట్లో సమితికేంద్రంలో కూడా బస్టాండ్ లేకుండేది, అయితే పాలెం గ్రామానికి భక్తులు, డిగ్రీ, ఓరియంటల్ కళాశాలలో అభ్యసించే విద్యార్థులు దూర ప్రాంతాలనుంచి వస్తున్నారని పట్టుపట్టి బస్సుస్టేషను నిర్మాణానికి కారకులయ్యారు. జిల్లాలో పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి కారకుడైన సుబ్బయ్య ప్రపంచ పౌల్ట్రీ సంస్థ కోరికపై అమెరికా వెళ్ళి పౌల్ట్రీ, డెయిరీ, వ్యవసాయ ఉత్పాదకతలపై పరిశోధన చేశారు. అక్కడికి వచ్చిన తర్వాత పాలెంలో అమలు చేయడానికి ప్రయత్నించారు. ఒక కుగ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా పేరుతేవడానికి సుబ్బయ్య కృషిచేయడమే కాకుండా సఫలీకృతుడైనారు. అప్పట్లో పాలెం గ్రామం రాష్ట్ర స్థాయిలో పేరు సంపాదించ డానికి సుబ్బయ్య కృషే కారణం. ప్రధాన మంత్రిని, ఎందరో ముఖ్యమంత్రులనే కాకుండా అంతర్జాతీయ స్థాయి శాస్త్ర వేత్తలను కూడా పాలెంకు రప్పించిన సుబ్బయ్య గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి వ్యక్తిగతంగా మంచి పేరు పొందారు. పాలెం సుబ్బయ్యగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి సుబ్రహ్మణ్య 1986, జూన్ 23న మరణించారు. తర్వాత ఏడాది 1987, జూన్ 22న అప్పటి గవర్నరు కుముద్‌బెన్ జోషిచే సుబ్బయ్య కాంస్య విగ్రహం గ్రామంలో ఆవిష్కరించ బడింది. 1986లో సుబ్బయ్యపై ప్రత్యేకంగా ఒక పుస్తకమే ప్రచురించబడింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# పుస్తకాల పరిరక్షణ సామాజిక బాధ్యత

ప్రపంచ పుస్తక దినోత్సవం (ప్రపంచ కాపీ హక్కుల దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. 1995 నుండి నిర్వహించబడుతున్న ఈ ప్రపంచ పుస్తక దినోత్సవం రోజున పుస్తకం చదవడం, ప్రచురించడం, కాపీ హక్కులు వంటి విషయాలను ప్రోత్సహించి వాటి గురించి విస్తృత ప్రచారం చేస్తారు. ప్రపంచ ప్రఖ్యాత రచయిత మిగ్యుఎల్ డి సెర్వంటెస్ పుట్టి మరణించిన తేది ఏప్రిల్ 23, విలియం షేక్స్పియర్, గార్సియాసా డి లా వేగా వంటి రచయితలు మరణించిన తేది, అనేక ఇతర రచయితల పుట్టిన, మరణించిన తేది ఏప్రిల్ 23వ తేది అవడంవల్ల 1995, ఏప్రిల్ 23న యునెస్కో తొలిసారిగా ప్రపంచ పుస్తక దినోత్సవంను నిర్వహించింది. చినిగిన చొక్కా అయినా తొడుక్కో...కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం. ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంటాయి. కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవేలేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా, పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు. మానవ మేధస్సును, విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. ఒక్కసారి విజ్ఞాన సముపార్జన తృష్ణ మొదలైంది అంటే, తుదివరకు అది మనిషి జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. నిత్య నూతన విజ్ఞానాన్ని అందించేది పుస్తకం. అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయుప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సర స్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది.



గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్యశాస్త్రం హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావా లనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడా నికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యన్ని తెరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికల సందర్శనలకు హేతువులైనాయి. చైనా, టిబెట్, అఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరిణామ క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపం చంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడుకునేది. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మికాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటే మిటి...వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథంలోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ఈ విషయా లను అర్థం చేసుకుని, పుస్తక దినోత్సవం సందర్భంగా పఠనాసక్తిని పెంపొందించే కృషి జరగాలి. అలాగే అపూర్వ, అపురూప, అమూల్య ప్రాచీన గ్రంథాల పరిరక్షణ పట్ల బాల్యం నుండే పిల్లలలో అవగాహన కల్పించాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# తొలి సంతకమే చిత్తు కాగితం.. ఇది డైవర్షన్ సర్కార్..!

### వైఎస్సార్‌సీపీ నేత ఆర్కే రోజా



**విజయవాడ, (నినాదం న్యూస్):** ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన చంద్రబాబు ప్రభుత్వం, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత ఆర్కే రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. టీడీపీ సర్కార్ తీరుపై నిప్పులు చెరిగారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు గారడీ మాటలు చెప్పి, లేనిపోని హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టారని మాజీ మంత్రి రోజా అన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేని దుస్థితిలో ఉన్నారని ఆమె ఫైర్ అయ్యారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులను నట్టేట ముంచారని చెప్పిన ఆమె... ఆయన పెట్టిన మొదటి సంతకం ఓ చిత్తు కాగితంతో సమానమన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని వారు గ్రామాల్లోకి వెళ్లే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. అందుకే డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని రోజా ఎద్దేవా చేశారు.

**డైవర్షన్ పాలిటిక్స్.. డర్టీ కేసులు**

ప్రజా వ్యతిరేకత నుంచి తప్పించుకునేందుకు, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే టీడీపీ ప్రభుత్వం 'డర్టీ డైవర్షన్ పాలిటిక్స్' ఆడుతోందని రోజా ఆరోపించారు. "పీఎస్ఆర్ ఆంజనేయులు లాంటి నిజాయితీపరులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు వైఎస్సార్‌సీపీ నేతలు ఎవరూ భయపడరని చెప్పిన రోజా... కొందరు పోలీసులు అత్యుత్సాహంతో తప్పులు చేస్తున్నారని వార్నింగ్ ఇచ్చారు. వారందరినీ భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చట్టప్రకారం శిక్షించి తీరుతామని హెచ్చరించారు.

**అమరావతిలో భారీ దోపిడీకి ప్లాన్**

చంద్రబాబుకు నిజంగా దమ్ముంటే ఫైబర్ నెట్, స్కిల్ స్కామ్‌లపై విచారణ జరిపించాలని మాజీ మంత్రి రోజా డిమాండ్ చేశారు. స్కిల్ స్కామ్‌లో అక్రమాలు చేసి గతంలో అరెస్ట్ అయిన చరిత్ర ఆయనదని గుర్తు చేశారు. ఆ కేసును ఇప్పుడు ఎందుకు తొక్కిపెడుతున్నారని ప్రశ్నించారు. తనపై ఉన్న కేసులపై సీబీఐ విచారణకు సిద్ధమా అని రోజా సవాల్ విసిరారు. అమరావతి పేరుతో మరో భారీ దోపిడీకి తెరలేపుతున్నారని రోజా ఆరోపించారు. గతంలో రూ.36 వేల కోట్లుగా ఉన్న టెండర్ల అంచనాలను ఇప్పుడు రూ.77 వేల కోట్లకు ఎలా పెంచారని నిలదీశారు. ఇది ప్రజాధనాన్ని దోచుకోవడం కాదా? అమరావతిలో చంద్రబాబు మనుషులు, ఆయన సామాజిక వర్గం తప్ప ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉండకూడదా? ఈ అంచనాల పెంపుపై ప్రధాని మోదీ విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని చంద్రబాబు ఏటీఎంలా వాడుకుంటున్నాడని గతంలో మోదీనే అన్న మాటలు గుర్తుచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ల్యాండ్, లిక్కర్, మైనింగ్ మాఫియా రెచ్చిపోతోందని రోజా ఆరోపించారు. చంద్రబాబు తెచ్చిన నూతన మద్యం పాలసీ వల్లే మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయన్నారు. మాజీ సీఎం జగన్ 43 వేల బెల్టు షాపులు తీసేస్తే, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మళ్లీ వాటిని పెంచుతోందన్నారు. దీనికి మిథున్ రెడ్డికి ఏం సంబంధమని ప్రశ్నించిన ఆమె, ఆయనపై బురద జల్లాలని చూస్తున్నారని మండిపడ్డారు. శ్రీవారి లడ్డూపై విష రాజకీయం చేశారని, సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని గుర్తు చేశారు. టీటీడీ గోశాలలో వందల ఆవులు చనిపోతే కనీసం ఒప్పుకునే పాపాన పోలేదని రోజా అన్నారు. తిరుమలలో హత్యలు జరిగే పరిస్థితి వచ్చిందన్నారు. శ్రీకూర్మంలో తాబేళ్లు చనిపోతే పవన్ కళ్యాణ్ ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించిన రోజా.. పిఠాపురంలో మహిళపై అత్యాచారం జరిగినా, దళితులను వెలేసినా ఆయనకు పట్టదా అని నిలదీశారు. చంద్రబాబుకు కష్టం వచ్చినప్పుడు మాత్రమే పవన్ బయటకు వస్తారని ఎద్దేవ చేశారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్, బీజేపీ నేతలు ఈ ఘటనలపై ఎందుకు నోరు మెదపడం లేదని అని ప్రశ్నించారు.

**చంద్రబాబు విజన్ కాదు..విస్తరాకుల కట్ట**

చంద్రబాబుది విజన్ కాదు, అదో విస్తరాకుల కట్ట అని సెటైర్ వేశారు రోజా. ఆయనపై ఉన్న కేసులన్నీ విచారిస్తే అసలు విజనరీ ఎవరో, నేరస్తుడెవరో తేలుతుందన్నారు. కుప్పంలో ఇల్లు కట్టుకోకుండా అమరావతిలోనే ఎందుకు కట్టుకున్నారో చెప్పాలని రోజా అడిగారు. వారాంతాల్లో చంద్రబాబు, పవన్ హైదరాబాద్ ఎందుకు వెళ్తున్నారు? అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి 60 ఎకరాల భూమి ఎలా కట్టబెట్టారు? దావోస్ వెళ్లినా ఒక్క కంపెనీ రాలేదు కానీ, ఇలాంటి దొంగ కంపెనీలకు మాత్రం భూములా? ఈ కేటాయింపును వెంటనే ఆపాలని రోజా డిమాండ్ చేశారు. ప్రజలు చంద్రబాబు పాలన చూసి నవ్వుకుంటున్నారని చెప్పిన రోజా... రాజకీయాల కోసం దేవుళ్లను వాడుకుంటే కష్టాలు తప్పవనే విషయాన్ని చంద్రబాబు, పవన్ గ్రహించాలని రోజా హితవు పలికారు.

### జగన్ బయటికొచ్చి మాట్లాడు..

# వరుస అరెస్టులపై హోంమంత్రి సవాల్..!





**అమరావతి, (నినాదం న్యూస్):** ఏపీలో విపక్ష వైసీపీని టార్గెట్ చేస్తూ వరుస అరెస్టుల పర్వం కొనసాగుతోంది. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త పాలేటి కృష్ణవేణితో ప్రారంభిస్తే గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణానికి పాల్పడిన రాజ్ కసిరెడ్డి, ఇంటెలిజెన్స్ ఛీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు వరకూ వరుస అరెస్టులు చోటు చేసుకుంటున్నాయి. దీనిపై వైసీపీ తీవ్ర విమర్శలకు దిగుతోంది. వీటిపై ఇవాళ హోంమంత్రి వంగలపూడి అనిత ఘాటుగా స్పందించారు. తమ ప్రభుత్వ హయాంలో అధికారుల అరెస్టులు జరగడం లేదని, వైసీపీ హయాంలో తప్పులు చేసిన వారిని మాత్రమే అరెస్టు చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత క్లారిటీ ఇచ్చారు. గతంలో తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నోసార్లు అరెస్టు చేశారని గుర్తుచేశారు. తమ పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారని, అప్పట్లో మహిళలని కూడా చూడకుండా ఇబ్బందులు పెట్టారని హోం మంత్రి గుర్తుచేశారు. గతంలో టీడీపీ నేతల్ని వేధించడానికి సీఐడీని వాడిన వ్యక్తి జగన్ అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాత్రం పారదర్శకంగా తప్పు చేసిన వారిని మాత్రమే శిక్షిస్తున్నట్లు హోంమంత్రి అనిత చెప్పుకొచ్చారు. టీడీపీ కార్యకర్తల్లో, నేతల్లో ఇలాంటి వారిపై ఆవేశం ఉన్నా తాము మాత్రం వారిని చట్ట ప్రకారమే శిక్షిస్తున్నట్లు తెలిపారు. గతంలో జగన్ వల్ల శ్రీలక్ష్మి వంటి అధికారులు జైలుకెళ్లారని, ఇప్పుడు కూడా వైసీపీ హయాంలో పనిచేసిన అధికారులే ఎందుకు జైలుకెళ్తున్నారో జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. అలాగే అరెస్టులపై జగన్ నాలుగు గోడలు దాటి బయటికి వచ్చి మాట్లాడాలని విసిరారు.

# నా కేసు సంగతేంటి ? సీతారామాంజనేయులు అరెస్టుపై రఘురామ ప్రశ్న..!





**విజయవాడ,(నినాదం న్యూస్):** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో మాజీ ఇంటెలిజెన్స్ ఛీఫ్, ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయుల్ని పోలీసులు అరెస్టు సంచలనంగా మారింది. ఇవాళ హైదరాబాద్ లో అరెస్టు చేసిన సీతారామాంజనేయుల్ని పోలీసులు విజయవాడకు తీసుకొస్తున్నారు. జెత్వానీ కేసులో పీఎస్సార్ ఆంజనేయుల్ని అరెస్టు చేయకుండా వదిలేయడంపై విమర్శలు వినిపిస్తున్న వేళ ఇవాళ చోటు చేసుకున్న పరిణామం చర్చనీయాంశమైంది. దీనిపై పలువురు స్పందిస్తున్నారు. ఇదే క్రమంలో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్పందించారు. ఉదయం 9 గంటలకు టీవీల్లో ఓ శుభవార్త విన్నానని రఘురామ తెలిపారు. అప్పట్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పీసీబీ అధికారిగా, ఇంటెలిజెన్స్ ఛీఫ్ గా అనైతిక కార్యక్రమాల్లో జగన్ చూసి రమ్మంటే కాల్చి వచ్చిన వ్యక్తిగా సార్ధక నామధేయుడిగా పీఎస్సార్ ఉన్నారని రఘురామ తెలిపారు. ముందుగా తనపై దాడి, ఆ తర్వాత జత్వానీ కేసుల్లో పీఎస్సార్ కీలకంగా ఉన్నారన్నారు. తనపై దాడి చేసిన కేసులో పీఎస్సార్ ఏ2గా ఉన్నారని, పీఎస్సార్ వ్యూహకర్త అని, పీవీ సునీల్ కూడా వెధవ పనులు చేయడంలో ముందుంటాడన్నారు. వీరిద్దరూ తనపై దాడికి వ్యూహరచన చేశారన్నారు ఇప్పుడు జత్వానీ కేసులో సీతారామాంజనేయుల్ని అరెస్టు చేశారన్నారు. అరెస్టు చేసినప్పుడు రఘురామ కేసులోనూ ఆయన ఏ2గా ఉన్నారని అంతా చెప్తున్నారన్నారు. పీఎస్సార్ అరెస్టు తర్వాత చాలా మంది తనకు ఫోన్ చేసి మీ కేసు ఎంతవరకూ వచ్చిందని అడుగుతున్నారని రఘురామ తెలిపారు. పీఎస్సార్ ఆంజనేయుల అరెస్టు తరహాలోనే తన కేసులో మరో ఐపీఎస్ పీవీ సునీల్ ను కూడా అరెస్టు చేస్తారా అని రఘురామ ప్రశ్నించారు. ఇప్పటివరకూ ఆయన్ను కనీసం విచారణకు పిలవలేదన్నారు. దెబ్బలు తిన్న తనలాంటి వాడు కనీసం మారుతీ 800 కారు వేగంతో విచారణ జరుగుతుందని ఆశిస్తారన్నారు. కానీ రోడ్డు రోలర్ గా ఈ విచారణ సాగుతోందన్నారు. ఓసారి విచారణ వేగం పుంజుకుంటే ఇక ఆగదని తాను నమ్ముతూ వస్తున్నట్లు తెలిపారు. మరోవైపు తనపై సుమోటో కేసు పెట్టిన సునీల్ నాయక్ ఇప్పుడు బీహార్ నుంచి రానంటున్నాడని రఘురామ తెలిపారు. సీతారామాంజనేయుల్ని ఎలా అరెస్టు చేశారో అదే బాటలో తన కేసు కూడా వేగం పుంజుకుంటుందని ఆశిస్తున్నట్లు రఘురామ తెలిపారు. తన కేసు రిపోర్టులు తారుమారు చేసిన డాక్టర్ ను ఇప్పటికే విచారిస్తున్నారని తెలిపారు.

# విజయసాయిరెడ్డికి బిగ్ షాక్- వైసీపీ, టీడీపీ ఒకేసారి..!



**అమరావతి(నినాదం న్యూస్):** వైసీపీ మాజీ ఎంపీ, రాజకీయాల నుంచి తప్పుకుని వ్యవసాయం చేసుకుంటానంటూ ప్రకటించి తాజాగా తిరిగి రాజకీయాలు మాట్లాడు తున్న విజయసాయిరెడ్డికి ఇవాళ పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నాళ్లూ తన మాజీ పార్టీ వైసీపీలో కోటరీ రాజకీయాలపైనే విమర్శలు ఎక్కుపెడుతున్న ఆయన మద్యం కుంభకోణం విషయంలో తాను విజిల్ బ్లోయర్ గా వ్యవహరిస్తానంటూ ప్రకటిం చారు. మద్యం స్కాంలో మిగిలిన నిందితుల బట్టలు విప్పేందుకు సహకరిస్తానన్నారు. ఈ ప్రకటనపై వైసీపీతో పాటు టీడీపీ కూడా మండిపడ్డాయి. విజయసాయిరెడ్డి మద్యం కుంభకోణంలో పేర్లన్నీ బయటపెడతానంటూ చేస్తున్న హెచ్చరికలపై వైసీపీ నేత అంబటి రాంబాబు ఇవాళ తీవ్రంగా స్పందించారు. తమ పార్టీ నుంచి బయటకు వెళ్లిన విజయసాయిరెడ్డి ఇప్పుడు చంద్రబాబు చేతుల్లో ఉన్నారని అంబటి ఆరోపించారు. అందుకే ఆయన అలా మాట్లాడుతున్నారన్నారు. మూడున్నరేళ్ళ పదవీకాలాన్ని విజయసాయిరెడ్డి వదులుకున్నారని, కూటమి కోసం తన పదవిని వదిలేశారని గుర్తుచేశారు. కూటమికి లాభం చేసే నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇలాంటి వ్యక్తి మాటలకు, సాక్ష్యాలకు విశ్వసనీయత ఏముంటుందన్నారు. వారి మాటలకు, వాదనలకు విలువ ఏముంటుందని ప్రశ్నించారు. మరోవైపు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కూడా సాయిరెడ్డిపై ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. "నువ్వు విజిల్ బ్లోవర్ వి కాదు, క్రైమ్ బ్లోవర్ వి" అంటూ విమర్శలు చేశారు. విశాఖపట్నం సర్క్యూట్ హౌస్‌లో కూర్చొని విజయ సాయి రెడ్డి నిర్వహించిన డిస్టిలరీల దందా, తయారు చేయించిన నకిలీ మద్యం వ్యవహారాలపై తనకు స్పష్టమైన సమాచారం ఉందని చింతకాయల విజయ్ స్పష్టం చేశారు. త్వరలోనే ఆ బాధితులు సీఐడీకి ఫిర్యాదు చేయనున్నారని, అప్పటికి విజయసాయి రెడ్డి బట్టలు విప్పే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. "తస్మాత్ జాగ్రత్త!" అంటూ వార్నింగ్ ఇచ్చారు.

### రామ్ దేవ్ బాబాపై

# హైకోర్టు సీరియస్..!

**అమరావతి,(నినాదం న్యూస్):** పతంజలి ఆయుర్వేద్ వ్యవస్థాపకులు రామ్ దేవ్ బాబాపై ఢిల్లీ హైకోర్టు సీరియస్ అయ్యింది. ఇటీవల ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు మరోసారి హాట్ టాపిక్‌గా మారాయి. ఓ కొత్త షర్బత్‌ను ప్రచారం చేస్తూ 'షర్బత్ జీహాద్' అనే పదాన్ని ఉపయోగించటం తీవ్ర స్థాయిలో విమర్శలకు దారి తీసింది. దీనిపై స్పందించిన ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు అనుచితమైనవిగా, అసహనానికి దారితీసేలా ఉన్నవిగా పేర్కొంది. ఈ తరహా వ్యాఖ్యలు చేయడం సమాజానికి సిగ్గు చేటు అంటూ వ్యాఖ్యానించింది. రామ్‌దేవ్ బాబా పతంజలి సంస్థ నుంచి విడుదల చేసిన 'రోజ్ షర్బత్' ప్రమోషన్ వీడియోలో మాట్లాడుతూ... కొన్ని షర్బత్లు అమ్ముడవుతున్న డబ్బులతో మసీదులు, మద్రసాలు నిర్మిస్తున్నారని, అదే మీరు పతంజలి షర్బత్ తాగితే గురుకులాలు, యూనివర్సిటీలు నిర్మించవచ్చునని అన్నారు. ఈ వ్యాఖ్యల్లో "షర్బత్ జీహాద్" అనే పదా న్ని వాడటంతో వివాదాస్పదంగా మారింది. దీంతో ఈ వ్యాఖ్యలు రూ అఫ్జా పానీయంను ఉద్దేశించి చేసినవిగా భావించిన హమ్‌దర్ద్ సంస్థ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. వారి ఉత్పత్తికి నష్టం వాటిల్లేలా, ద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉన్న ఈ ప్రకటనను వెంటనే తొలగించాలని కోర్టును కోరింది. హమ్‌దర్ద్ తరపున సీనియర్ లాయర్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. ఇది కేవలం వ్యాపార ప్రకటన కాదని, ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ద్వేషాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నమని తెలి పారు. ఈ క్రమంలోనే ఈ అంశంపై విచారణ జరి పిన జస్టిస్ నేహా బన్సల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ఏ రూపంలోనూ సమర్ధనీయం కావని.. వ్యక్తిగత నమ్మకాలు, సామాజిక బాధ్యత మధ్య గీత దాటి మాట్లాడటం తప్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పతంజలి తరపున విచారణకు హాజరైన ప్రాక్సీ కౌన్సెల్ విచారణ వాయిదా కోరగా.. మధ్యాహ్నానికి కల్లా పతంజలి ప్రధాన లాయర్ కోర్టులో హాజరుకావాలని లేకపోతే తీవ్రమైన ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరిం చారు. దీంతో పతంజలి ప్రధాన న్యాయవాది కోర్టు కు హాజరై వివాదాస్పద వీడియోను తొలగిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రకటనలు విడుదల చేయబోమని స్పష్టం చేశారు. హమ్‌దర్ద్ సంస్థకు ఇబ్బంది కలిగించే ప్రకటనలు మళ్లీ జరగ వని వివరించారు. ఒక వారంలోపల అఫిడ విట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ.. తదుపరి విచా రణ ను మే 1వ తేదీకి వాయిదా వేసింది. తప్పుదోవ పట్టించే ప్రకట నల విషయంలో సుప్రీం జోక్యం చేసుకుని.. రామ్‌దేవ్ బాబా, ఆచార్య బాలకృష్ణల నుంచి బహిరంగ క్షమాపణలు తీసుకుంది.

# వినే తీరిక చంద్రబాబుకి లేదు

### - బుద్ధా వెంకన్న షాకింగ్ కామెంట్స్



**అమరావతి(నినాదం న్యూస్):** ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు విశాఖపట్నంలో 60 ఎకరాల భూ కేటాయింపు వ్యవహారం రాజకీయరంగు పులుముకుంది. విశాఖ ఐటీ పార్క్‌లో 3.5 ఎకరాలు, కాపులుప్పాడ వద్ద 56.36 ఎకరాలను ప్రభుత్వం కేటాయించడం వెనుక అక్రమాలు చోటు చేసుకున్నాయని విజయవాడకు చెందిన లోక్‌సభ మాజీ సభ్యుడు కేశినేని నాని ఆరోపించారు. టాటా కన్సల్టెన్సీ సర్వీస్‌కు భూమి కేటాయించడాన్ని ప్రశంసించారు నాని. ఇది- పలు ఐటీ దిగ్గజ కంపెనీల పెట్టుబడు లను ఆకర్షించడానికి, వేల సంఖ్యలో ఉద్యోగాలను కల్పించడానికి, తద్వారా రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు దార్శనికతకు ఇది అద్దం పట్టిందని పేర్కొన్నారు. అదే సమయంలో ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూముల కేటాయింపు ప్రక్రియను కేశినేని తప్పుపట్టారు. అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ సంస్థకు 60 ఎకరాల భూమి కేటాయింపుపై విధానంపై అనుమానాలు వ్యక్తమౌతోన్నాయని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు చంద్రబాబుకు లేఖ రాశారు. తన ఫేస్‌బుక్ అధికారిక అకౌంట్‌లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేశారు. ఉర్సా క్లస్టర్స్ సంస్థ ఏర్పాటైన కొన్ని వారాలకే భారీ ఎత్తున భూమిని కేటాయించడం సహేతుకం కాదని అన్నారు. ఈ సంస్థకు ఎలాంటి అనుభవం లేకపోవడం, భారీ ప్రాజెక్టులను అమలు చేయడానికి తగిన నేపథ్యం లేకపోవడాన్ని ఆయన ఎత్తి చూపారు. సంస్థ డైరెక్టర్లలో ఒకరైన అబ్బూరి సతీష్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి అత్యంత సన్నిహితుడని, కాలేజీలో కలిసి చదువున్నారని నాని తెలిపారు. 21 సెంచరీ ఇన్వెస్టిమెంట్స్ అండ్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థలో భాగస్వామ్యులుగా ఉండేవారని గుర్తు చేశారు. ఆ సంస్థ ప్రజల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసగించిందనే ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఉర్సా క్లస్టర్స్‌కు భూ కేటాయింపుల వెనుక కేశినేని చిన్ని ప్రమేయం ఉందని నాని ఆరోపించారు. ఎంపీగా, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆయన తన పలుకుబడిని ఉపయోగించి ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని అన్నారు. ఇసుక, ఫ్లై యాష్, గ్రావెల్ మైనింగ్, క్యాసినో, రియల్ ఎస్టేట్ మాఫియాల్లో చిన్ని ప్రమేయం ఉందని విమర్శించారు. దీనిపై విజయవాడకే చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఘటుగా రియాక్ట్ అయ్యారు. కేశినేని నాని చేసిన విమర్శలను తప్పుపట్టారు. కేశినేని చిన్నిపై ఆరోపణలు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎదురుదాడికి దిగారు. ఎంపీ సీట్ ఇవ్వలేదనే కారణంతో మొదటి నుండి సొంత తమ్ముడిపై నాని ఏదో ఒక ఆరోపణలు చేస్తూనే ఉన్నాడని బుద్ధా వెంకన్న గుర్తు చేశారు. గతంలో సొంత తమ్ముడి భార్యపైనే కేసు పెట్టాడని విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబు చేస్తోన్న రాష్ట్రాభిభివృద్ధికి నిలువునా అడ్డుపడుతున్నాడంటూ మండిపడ్డారు. కేశినేని శివనాథ్ (చిన్ని) ఇంజినీరింగ్ క్లాస్ మెట్ కంపెనీకి ల్యాండ్ ఇవ్వకూడదు అని నాని అడ్డుపడుతున్నాడని ధ్వజమెత్తారు. బ్యాంకులకు రుణాలు కట్టవలసి వస్తుందని, కార్మికులకు జీతాలు చెల్లించవలసి వస్తుందని ట్రావెల్స్ బోర్డు తిప్పేసి, కొన్ని వేల కోట్ల రూపాయలకు పంగనామం పెట్టిన కేశినేని ఇలాంటి నీతులు చెప్పడం సరికాదని ఎద్దేవా చేశారు. ఎవరెవరికి ఏం చెయ్యాలో, ఏ పరిశ్రమలను ఎలా తీసుకురావాలో చంద్రబాబుకు బాగా తెలుసునని బుద్ధా వెంకన్న అన్నారు. మధ్యలో నాని ఉపన్యాసాలు వినేంత తీరిక, ఆయనతో చెప్పించుకునేంత ఖర్మ చంద్రబాబు లేదని చెప్పారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పక్కన చేరాడని ప్రజలు ఛీ కొట్టిన విషయాన్ని నాని మరచిపోయినట్టున్నాడని చురకలు అంటించారు.

# విశాఖ తిరుపతితో పాటు ప్రత్యేక రైలు పొడిగింపు!



**అమరావతి,(నినాదం న్యూస్):** రైలు ప్రయాణికులకు శుభవార్త చెప్పింది దక్షిణ మధ్య రైల్వే. రైలు ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సుఖవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేయడానికి వీలుగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న దక్షిణ మధ్య రైల్వే తాజాగా వేసవిని దృష్టిలో పెట్టుకొని మరొక నిర్ణయం తీసుకుంది. వేసవి రద్దీ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. పలు ప్రత్యేక రైలు సర్వీసులను పొడిగించిన దక్షిణ మధ్య రైల్వే ఇప్పటికే వేసవిలో ప్రజల సౌకర్యార్థం పలు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసిన దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్ల సర్వీసులను పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. విశాఖ తిరుపతి, భువనేశ్వర్ యశ్వంతపూర్ మధ్య నడుస్తున్న రైళ్ల సర్వీసులను పొడిగిస్తున్నట్టు రైల్వే ఒక ప్రకటనలో పేర్కొంది. విశాఖ తిరుపతి ప్రత్యేక రైలు పొడిగింపు విశాఖ తిరుపతి మధ్య నడిచే 08583 రైలు ప్రతి సోమవారం నడుస్తుంది. దీని గడువును మే 5వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. మరోవైపు తిరుగు ప్రయాణంలో 08584 రైలు ప్రతి మంగళవారం నడుస్తుంది. ఈ రైలును జూలై ఒకటవ తేదీ వరకు పొడిగించినట్టు తెలిపింది. ఏపీలో ఈ ప్రాంతాలలో రైలు ప్రయాణికులకు శుభవార్త ఇక ఈ రైలును పొడిగించడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల ,ఒంగోలు, నెల్లూరు, శ్రీకాళహస్తి రేణిగుంట స్టేషన్ లలో రైల్వే ప్రయాణికులకు లబ్ధి జరుగుతుంది. మొత్తం దక్షిణ మధ్య రైల్వే ఈ ప్రత్యేక రైలును పొడిగించడం వల్ల 18 ట్రిప్పులు ఈ రైలు ప్రజలకు సేవలను అందిస్తుంది. భువనేశ్వర్ యశ్వంతపూర్ ప్రత్యేక రైలు పొడిగింపు కాగా భువనేశ్వర్ యశ్వంతపూర్ 02811 రైలును కూడా పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఈ రైలును మే 24వ తేదీ నుంచి జూన్ 28వ తేదీ వరకు ప్రతి శనివారం నడపనున్నారు. ఇక తిరుగు ప్రయాణంలో 02812 రైలు ప్రతి సోమవారం నడవనుంది. ఈ రైలు ప్రతి సోమవారం జూన్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. %సాశ్రీంశీ =ఝుం% బొమ్మ హెలికాప్టర్ ఎగరటం లేదని షాప్ యజమానిపై పోలీసులకు బాలుడి కంప్లైంట్.. వీడియో వైరల్! ఈ స్టేషన్ లలో రైలు ప్రయాణికులకు సౌకర్యం ఈ ప్రత్యేక రైలు పొడిగింపు తో ఖుర్దా రోడ్, బ్రహ్మపుర, పలాస, శ్రీకాకుళం రోడ్డు, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం రోడ్డు, గిద్దలూరు, నంద్యాల, డోన్, ధర్మవరం, ఎస్ ఎస్ ఎస్ పి నిలయం, హిందూపురం స్టేషన్లలో రైల్ ప్రయాణికులకు వేసవిలో సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ రైలు పొడిగింపు నేపథ్యంలో 12 ట్రిప్పులు తిరుగుతుంది. వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న నిర్ణయం పట్ల రైల్వే ప్రయాణికులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సివిల్స్ తుది ఫలితాల విడుదల

### -దుమ్మురేపిన తెలుగు తేజాలు..!

**అమరావతి(నినాదం న్యూస్):** అఖిల భారత స్థాయి సర్వీసుల్లో అధికారుల ఎంపిక కోసం ఏటా నిర్వహించే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాలు ఇవాళ విడుదలయ్యాయి. యూపీఎస్సీ అధికారిక వెబ్ సైట్ లో ఈ ఫలితాలను అందుబాటులో ఉంచారు. గతేడాది నిర్వహించిన యూపీఎస్సీ సీఎస్ఈ పరీక్షలో ఎంపికైన 1009 మంది అభ్యర్థుల పేర్లను వెబ్ సైట్ లలో పీడీఎఫ్ రూపంలో యూపీఎస్సీ అందుబాటులో ఉంచింది. ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ వంటి పలు ప్రతిష్టాత్మక కేంద్ర సర్వీసుల్లో ఎంపిక కోసం నిర్వహించే సీఎస్ఈ పరీక్షలో భాగంగా 1056 పోస్టులకు యూపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే 1009 మంది మాత్రమే తుది జాబితాకు ఎంపికయ్యారు. వీరి వివరాలను యూపీఎస్సీ అధికారిక వెబ్ సైట్ upsc.gov.in. లో అందుబాటులో ఉంచారు. వీరికి మెరిట్ ఆధారంగా వివిధ అఖిల భారత సర్వీసుల్లో నేరుగా అపాయింట్ మెంట్లు లభించబోతున్నాయి. ప్రిలిమినరీ, మెయిన్స్, ఇంటర్వ్యూ ఆధారంగా వీరిని ఎంపిక చేశారు. గతేడాది జూన్ 16న ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. సెప్టెంబర్ 20-29 వరకూ మెయిన్స్ నిర్వహించారు. అలాగే ఈ ఏడాది జనవరి 7 నుంచి 17వ తేదీ వరకూ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో అఖిల భారత స్థాయిలో టాపర్ గా శక్తి దూబే నిలిచారు. హర్షిత గోయల్ కు రెండో ర్యాంక్ లభించింది. తెలుగు అభ్యర్థి సాయి శివానికి 11వ ర్యాంక్ దక్కింది. యూపీఎస్సీ క్యాంపస్‌లోని పరీక్షా హాల్ దగ్గర ఫెసిలిటేషన్ కౌంటర్ అందుబాటులో ఉంచారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ పరీక్షలు లేదా నియామకాలకు సంబంధించిన ఏదైనా సమాచారం లేదా స్పష్టతను పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య స్వయంగా లేదా 23385271, 23381125 మరియు 23098543 నంబర్లలో టెలిఫోన్ నంబర్ ద్వారా పొందవచ్చు. ఫలితాలు ప్రకటించిన తేదీ నుండి 15 రోజుల్లోపు మార్కులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని యూపీఎస్సీ తెలిపింది. ఈసారి సివిల్స్ ఫలితాల్లో తెలుగు తేజాలు సత్తా చాటాయి. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు, బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించారు. అలాగే అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు దక్కింది. వీరితో పాటు సాయి చైతన్య జాదవ్‌కు 68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి. దీంతో తెలుగు రాష్ట్రాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# భూ భారతి- కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం లభిస్తుంది

- ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు
- రఘునాధపాలెం రైతు వేదికలో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్22( నినాదం న్యూస్):** ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాధపాలెం గ్రామ రైతువేదికలో రఘునాధపాలెం మండలానికి సంబంధించి భూ భారతి -కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ, కొలతలు అధునాతన జిపిఎస్ ప్రక్రియతో మరొకసారి సర్వే చేపట్టి, కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం, ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే, తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని, రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వారసత్వం ద్వారా భూమి ఉంటే, కుటుంబ సభ్యులందరు ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

12 సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి, సమగ్ర విచారణ చేపట్టి, నిజంగా పేదవారైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి, సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో స్థలం, విస్తీర్ణం, పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు.రాష్ట్రం అంతటికీ ఒకేలా కాకుండా, విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన, సలహాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు, భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని, కౌలు కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాల ప్రకారంచర్యలు తీసుకుంటామనికలెక్టర్ అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉందన్నారు. ఆర్డీవో నిర్ణయాన్ని, కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయాన్ని ల్యాండ్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చన్నారు. 2020 ధరణి రికార్డు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు, ఆ తర్వాత ఎప్పటికప్పుడు రికార్డును మార్పుల కనుగుణంగా అప్ డేట్ చేయనున్నట్లు తెలిపారు. రికార్డులో ఉన్న తప్పులకు, సమస్యలకు సవరణలకై, చట్టం వచ్చిన సంవత్సరం లోపు అనగా 13 ఏప్రిల్, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులకు విచారణ జరిపి 60 రోజుల్లో ఉత్తర్వులు ఇస్తారన్నారు. అన్ని సమస్యలపై సివిల్ కోర్టులకు వెళ్లకుండా, రెవెన్యూ కోర్టులలో పరిష్కారం కై చట్టంలో అవకాశముందన్నారు.ఆబాది, నాన్ అగ్రికల్చర్ భూములకు ప్రత్యేక పోర్టల్ ఉంటుందన్నారు. గత చట్టానికి భిన్నంగా మెరుగైన చట్టం భూ భారతి చట్టమని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలనుఅధికారులు నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన దమ్మపేట న్యాయవాదులు



**దమ్మపేట ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** మండలంలోని నూతన బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దమ్మపేట కోర్టులో అవసరమైన మౌలిక సదుపాయాలు కక్షిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి జిల్లా జడ్జికి వివరించారు. సానుకూలంగా స్పందించిన జిల్లా జడ్జి త్వరలో వాటిపై పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గొంది మురళి మోహన్, లక్కినేని నరేంద్రబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, నల్లపు ఉదయ్ కుమార్, తిరునాటి సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మర్కోడు అక్షర శ్రీ కళాశాల ప్రభంజనం

**ఆళ్లపల్లి ఏప్రిల్ 22 నినాదం న్యూస్ :** ఇంటర్మీడియట్ ప్రధమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆళ్లపల్లి మండల పరిధి లోని మర్కోడు అక్షర శ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.




ప్రధమ సంవత్సర ఫలితాలలో ప్రధమ మైలారపు లహరి 415/500 ద్వితీయ కొమరం అమూల్య, మోకాళ్ళ వైష్ణవి 409/500 ద్వితీయ సంవ త్సర ఫలితాలలో ప్రధమ వాంకుడోత్ విజయ్ కుమారి, 887/1000 ద్వితీయ బయ్య వినోద 832/1000 మార్కులతో మండల స్థాయి అత్యధిక ఉత్తీర్ణత శాతంగా ర్యాంకులను కైవసం చేసుకున్న విద్యార్థిని,విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్అండ్ డైరెక్టర్ కీసరి రమేష్ అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో వెక్టార్ విద్యార్థుల హవా







**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** ఇంటర్ ఫలితాల్లో నిజామాబాద్ వెక్టార్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో గౌరవ్ శర్మ 466/470, మణి చంద్ర 466/470, బత్తుల వంశి 466/470, పోతులఆశ్రిత -466/470, మనస్విని 466/470 మార్కులు సాధించారు. ఎంపీసీ రెండో సంవత్సరంలో మామిడి నిశాంత్ రెడ్డి 991/1000, బీపీసీ 2వ సంవత్సరం లో మందలోజు శ్రీవర్షిని 989/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ఛైర్మెన్ మధు సూధన్ జోషి తెలిపారు. అత్యంత కఠినమైన జేఇఇ,నీట్ ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలను సాధిస్తూ,ఇంటర్ ఫలితాల్లోనూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణం అని అన్నారు. కళాశాల డైరెక్టర్లు సంగం సంతోష్, కందొల్ల గజానంద్, కొండవీటి కార్తిక్ ఈ సందర్భంగా విద్యార్థులను సన్మానించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత

### సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి



**కోదాడ,ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత ఏర్పడు తుందని, దీంతో సకాలంలో రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు విక్రయించలేకపో తున్నారని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో హమాలీలకు కూలి రేట్లు పెంచకపోవడంతో వారు మధ్య దళారుల వద్దకు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారని, మధ్య దళారులు హమాలీలకు ఎక్కువ మొత్తంలో కూలీ చెల్లిస్తున్నారని దీంతో వారు అటువైపు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. అంతేకాకుండా మిల్లులు వద్ద తరుగు పేరుతో కోత విధిస్తూ రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఇబ్బందికి గురి చేస్తున్న మిల్లర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు

- ఇందిర మహిళా డెయిరీపై, సదరం క్యాంపులు, వితంతు పెన్షన్ల పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్22( నినాదం న్యూస్):** పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మహిళా డెయిరీ, సదరం క్యాంపుల నిర్వహణ, వితంతు పెన్షనులపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైరీ స్థాపన, పాడి పశువుల యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయినందున, పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాల దిగుబడి ఎక్కువగా ఇచ్చే గేదెలను ఎంపిక చేయాలన్నారు. యూనిట్లను అధికారులు తనిఖీలు చేస్తూండాలన్నారు. వెటర్నరీ డాక్టర్ సేవలు ఇందిరమ్మ డెయిరీకి అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పశుగ్రాసంకు చర్యలు చేపట్టాలన్నారు. యూనిట్లు ఒక్కటి డైవర్ట్ కాకుండా పటిష్ట తీసుకోవాలన్నారు.

మండల కేంద్రాలలో బి.ఎం.యూ.ల ఏర్పాటుకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.కంటెయినర్ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. దివ్యాంగుల ధ్రువీకరణ నిమిత్తం చేపట్టే సదరం క్యాంపులు రెగ్యులర్‌గా చేపట్టాలన్నారు. సదరం క్యాంపుల వద్ద సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. వితంతు పెన్షన్ల విషయమై దరఖాస్తు అందగానే చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం అభివృద్ధికి ఇందిరమ్మ బడిబాట ఓ మైలురాయి

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, ఏప్రిల్ 21( నినాదం న్యూస్):** విద్యారంగం అభివృద్ధికి ఇందిరమ్మ బడిబాట కార్యక్రమం మరో మైలురాయిగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఇందిరమ్మ బడిబాట పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొప్ప కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో పూర్తయిన మౌలిక వసతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు నిర్మించాలంటే మెరుగైన మౌలిక వసతులు అవసరమని అది నా బాధ్యతగా భావిస్తున్నా అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో నమ్మకాన్ని పెంచే దిశగా చర్యలు చేపట్టి గ్రామీణ బాలబాలికలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

**పాఠశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే......**


మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులను అభినందించారు. అనంతరం వారి చేతుల మీదుగా జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కీసరి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విస్తృతంగా పర్యటించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి



**ఖమ్మం, ఏప్రిల్22( నినాదం న్యూస్ ):** క్షయ వ్యాధిగ్రస్తులు డాక్టర్ల సలహాలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇస్తున్న మందులను తప్పనిసరిగా వాడుకోవాలని డి ఎం హెచ్ ఓ కళావతి భాయ్ అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం, జిల్లా ప్రధాన ఆసుపత్రి, శ్రీ చైతన్య కళాశాల ( ఎస్ సి ఐ టి పాన్నెకల్ ), ఆరోగ్య ఉప కేంద్రం, గొల్ల గూడెంలను క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సేవల పర్యవేక్షణలో భాగంగా పర్యటించారు. డి.ఎం. హెచ్. ఓ.తో పాటు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.చందునాయక్ కార్యక్రమాల్ని పర్యవేక్షణ చేశారు. ప్రభుత్వ టి.బి. ఆసుపత్రిని సందర్శించి ఓ.పి.సేవలు, లాబోరేటరీ సేవలు, పేషంట్ల రిజిస్టర్ చెక్ చేశారు. ఇన్ పేషంట్లను కలిసి వారి ఆరోగ్యపరిస్థితిని పరీక్షించారు. డాక్టర్లు చెప్పిన ప్రకారం మందులు జాగ్రత్తగా వాడాలని, ఈ మందులతో టి.బి. పూర్తిగా తగ్గిపోతుందని, మంచి పోషకాహారం తీసుకోవాలని, నిరాశ నిస్పృహ చెందకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండాలని, కోలుకొని ఇంటికి వెళ్లాక మద్యం, స్మోకింగ్ మొదలైన చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పేషంట్లలకు తెలిపారు. టి.బి.నియంత్రణ కేంద్రంలో పేషంట్లకు అందిస్తున్న సేవలు, సిబ్బంది వివరాలు జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డా. వరికూటి సుబ్బారావు ను అడిగి తెలుసుకున్నారు. టి.బి. సూపర్వైజర్లు అవుట్ పేషంట్ల ఇంటికి వెళ్లి మందులు (డోస్) క్రమం తప్పకుండా సరిగ్గా వాడుతున్నారా? లేదా? పరిశీలించాలని, వారు సరైన ఆహారం తీసుకునేలా ప్రోత్సాహించాలని, వారికి హెల్త్ ఎడుకేషన్ చేయాలనీ, టి.బి.పేషంట్లకు ప్రభుత్వం అం దిస్తున్న పోషణ పారితోషికం సరిగ్గా అందుతు న్నాయా, లేవా విషయాలు పరిశీలించాలని తెలిపారు. ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో వున్నా తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ ను, పి.పి.యూ నిట్ లను ఆకస్మికంగా పర్యవేక్షించారు.మెడికల్ సూపరింటెండ్ డా.ఎల్. కిరణ్, పాతలాజిస్ట్ డా. సందీప్‌లతో కలిసి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలిం చారు. శ్రీ చైతన్య ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నో లోజి ఇంజనీరింగ్ కళాశాలలో జరగబోయే కళాశాల ఫెస్ట్‌కు సన్నద్ధంగా ఈరోజు కళాశాల విద్యార్థుల చే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా, దాదాపు 61 మంది విద్యార్థులు రక్తదానం చేయగా 61 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.మురళి కృష్ణ, డా.వి.సుదర్శన్, కో-ఆర్డినేటర్ ఎం. శ్రీకుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. గొల్ల గూడెం లోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి స్క్రీనింగ్ పరీక్షలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి సందర్శించారు. ఆర్.బి.ఎస్.కే. టీం డాక్టర్ రాంకృష్ణ ఆధ్వర్యంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ అబ్దుల్ అలీం దాదాపు 30 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా మెంటల్లీ రిటార్డెడ్ సమస్య వున్న ఒక్కరికి రేపు ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్లి చూపిస్తారని తెలిపారు.

# వాతావరణ మార్పులు- ప్రభావం వడదెబ్బపై పోస్టర్ల ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :**వాతావరణ మార్పులు దాని ప్రభావం, వడదెబ్బ నుండి రక్షించుకుందాం అనే పోస్టర్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ మార్పులు దాని ప్రభావం వల్ల తీవ్రమైన వేడి తో కూడిన ఎండలు ఉన్నందువల్ల జిల్లా ప్రజలంతా సరియైన జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ముఖ్యంగా వీలైనంతవరకు ఇంట్లోనే ఉండడం, సరిపడా ద్రవాలు తీసుకోవడం, కాటన్ వస్త్రాలను ధరించడం ,తొందరగా వడదెబ్బకు గురయ్యే వారు ఇతరుల కన్నా ఎక్కువ జాగ్రత్తగా ఉండడం. వివిధ శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణ పైవారి ప్రణాళిక కనుగుణంగా చేయవలసినవి చేయకూడనివి పాటించేలా చూడాలన్నారు. అదేవిధంగా యజమానులు వారి వద్ద పనిచేసే కార్మికుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అందరూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధాలు సరిపడా ఉంచుకొని , వడదెబ్బకు గురైన వారికి తక్షణమే చికిత్స అందించాల న్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ , పి ఓ ఎన్ సి డి డాక్టర్ సామ్రాట్ యాదవ్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఈ ఓ నాగరాజు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులు- ప్రభావం వడదెబ్బపై పోస్టర్ల ఆవిష్కరణ

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** వాతావరణ మార్పులు దాని ప్రభావం, వడదెబ్బ నుండి రక్షించుకుందాం అనే పోస్టర్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్‌తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ మార్పులు దాని ప్రభావం వల్ల తీవ్రమైన వేడి తో కూడిన ఎండలు ఉన్నందువల్ల జిల్లా ప్రజలంతా సరియైన జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ముఖ్యంగా వీలైనంతవరకు ఇంట్లోనే ఉండడం, సరిపడా ద్రవాలు తీసుకోవడం, కాటన్ వస్త్రాలను ధరించడం ,తొందరగా వడదెబ్బకు గురయ్యే వారు ఇతరుల కన్నా ఎక్కువ జాగ్రత్తగా ఉండడం. వివిధ శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణ పైవారి ప్రణాళిక కనుగుణంగా చేయవలసినవి చేయకూడనివి పాటించేలా చూడాలన్నారు. అదేవిధంగా యజమానులు వారి వద్ద పనిచేసే కార్మికుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అందరూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధాలు సరిపడా ఉంచుకొని , వడదెబ్బకు గురైన వారికి తక్షణమే చికిత్స అందించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ , పి ఓ ఎన్ సి డి డాక్టర్ సామ్రాట్ యాదవ్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఈ ఓ నాగరాజు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ కాకతీయ కళాశాలలో విద్యార్థులు ప్రభంజనం


Ayesha Fathima
MPC - 988/1000


Amtul Hadi Mehreena
BPC - 992/1000




Trisha Choudary
MPC - 991/1000

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :** ఇంటర్మీడియట్ కాకతీయ కళాశాలలో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కాకతీయ చైర్పర్సన్ విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలను సాధించడానికి విద్యార్థులు చాలా కృషి చేశారని, దానికి తోడు విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం అందించారని, అదేవిధంగా కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులకు అర్థమైన రీతిలో తరగతులను వివరించి విద్యార్థులకు అభ్యసింప చేశారని అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో సాధించిన విద్యార్థులకు కాకతీయ యాజమాన్యం అభినందనలు తెలిపారు.

ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా ర్యాంకులను వివిద కేటగిరిలలో కాకతీయ విద్యార్థులచే ఇంటర్‌తో పాటు తొలి ప్రయత్నంలోనే ఉత్తమ ఫలితాలను సాధించారని ఐఐటీ నీట్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్ రామోజీరావు, కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్ తేజస్విని తెలుపుటకు సంతోషిస్తున్నామని అన్నారు. అద్భుతమైన ఫలితాలకు కారకులైన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ వి. రణధీష్ శర్మ, సందీప్ కులకర్ణి, వైస్ ప్రిన్సిపల్ శ్యాం, జ్యోత్స్న, కాకతీయ అద్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో నారాయణ నిజామాబాద్ విజయభేరి





**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :** తెలంగాణ ఇంటర్మీడియట్-2025 ఫలితాలలో నిజామాబాద్ నారాయణ జూనియర్ కాలేజ్ కి చెందిన గాండ్ల వరుణ్ జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు 468 మార్కులు, జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు 438 మార్కులు, సీనియర్ ఇంటర్ విభాగంలో 1000 మార్కులకు 993 మార్కులు సాధించి నిజామాబాద్ జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం నిజామాబాద్ జిల్లాకి గర్వకారణం అని నారాయణ కళాశాల నిజామాబాద్ ఏజిఎం కుంట లక్ష్మారెడ్డి తెలిపారు. అలాగే సిద్ధి 465, పి. విరాజ్ 465, వి. కార్తీక 465, ఓం సాయి మహంత 463, సింధు హర్షిని 463,:డి. రవితేజ 463, ఎమ్. శ్రీయ 461, కే. సంజన 461 వంటి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో అయెష ఆఫీఫా 438, సద్ది అక్షిత 432, నాశ్రా 427, అతీబ్ పర్వేజ్ 427 వంటి రాష్ట్ర స్థాయి మార్కులతో ఉత్తమ ప్రదర్శన కనబరిచారని తెలిపారు.

సీనియర్ ఇంటర్ విభాగంలో అంబటి షర్వాణి 993, లవంగ వైష్ణవి 990, మాధవి నాగ శ్రావ్య 988, కె. సాత్విక్ 987, బండి శ్రాగ్వి 983, పి.రియా 982, డి. హేమలత 982 జిల్లాలో అత్యధిక మార్కులు వరుసగా రెండవ సంవత్సరం నారాయణ కాలేజ్ విద్యార్థులు విజయ పదంలో నిలిచారని పేర్కొన్నారు. ఇంటర్ విద్యతో పాటు జెఈఈ, ఎంసెట్, ఐఐటి,నీట్ లాంటి ఏ పోటీపరీక్షలైనా నారాయణ కళాశాల నిజామాబాద్ జిల్లాకి గర్వకారణంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రవి గౌడ్, ఏవో మేదరి శేఖర్, నారాయణ విద్యాసంస్థల జిఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు , కోర్ డీన్ వీరాంజనేయ ప్రసాద్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థుల హవా



**ఖమ్మం, ఏప్రిల్22( నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు .మంగళవారం విడుదలైన 2024-2025 విద్యా సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలయందు ఖమ్మం రాపర్తి నగర్ నందు గల తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం గర్ల్స్ వన్ విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలను సాధించారు .ఎంపీసీ%ఌ% బైపీసీ గ్రూపులనందు1000 మార్కులకు గాను సాలె శరణ్య 990,హసీనా 988, ఎమ్.కల్పన 985 మార్కులతో మరియు ప్రథమ సంవత్సరం %వ్రీజ% నందు 470 కు గాను సన్నీ 465, ఫర్జిన్ ఫిర్దోజ్, దీప్తి శ్రీ 461 మార్కులు మరియు బైపీసీ లో 440 కు గాను కుసుమ 427, గ్రీష్మ, షోను లు 425 మార్కులతో స్టేట్ ర్యాంకులతో పాటుగా రెండవ సంవత్సరంలో 31 మంది విద్యార్థినులు 900 పైగా మార్కులతో మరియు మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థినులు 400 పైగా మార్కులతో విజయ కేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యాసంస్థలలో చదువుతున్న తమ విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల, అధ్యాపక బృందం మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

## బిజేపి మండల కమిటీ సమావేశం



ఎల్కతుర్తి, ఏప్రిల్22 (నినాదం న్యూస్): ఎల్కతూర్తి మండల కేంద్రంలో మంగళవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంతూర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన మోసాలను ఇప్పుడున్న ప్రభుత్వం చేస్తున్న మోసాలను. ప్రజలకు తెలియజేయాలని అన్నారు. బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని. పార్టీ బలోతానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శంకరయ్య.ముసికే వెంకటేష్ యాదవ్ .జనగానీ కిష్టయ్య. ఆడెపు శ్రీ వర్ధన్. సామల సురేష్ రెడ్డి. కుడితాడి రాజు. బూర్గుల రామారావు. పల్లెపాటి మధుకర్ రావు. తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నిర్బంధంలో బీఆర్ఎస్ నాయకులు



నర్సంపేట, ఏప్రిల్ 22(నినాదం): అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్‌ని కలవడానికి సిద్ధమైన ఖానాపురం మండలం బీ ఆర్ఎస్ నాయకులను బయటకు వెళ్లకుండా మంగళవారం పోలీస్‌లు పహార కాశారు. మాజీ ఎంపీపీ వేముల పల్లి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో రైతులు పంట నష్టం వివరాలు ప్రభుత్వానికి తెలుపుతామనే ప్రయత్నాన్ని పోలీస్‌లు అడ్డుకోవడం జరిగింది.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, అధికారులు పంట నష్టం అంచనా వేసి ఆదుకోవాలని ప్రకాష్ రావు తెలిపారు.

## మానవ మనుగడకు భూమియే జీవనాధారం

• పర్యావరణ వేత్త రాజశేఖర్



నర్సంపేట, ఏప్రిల్ 22(నినాదం): నర్సంపేట మొండలం రాజుపేట గ్రామం లోని బాయ్స్ హైస్కూల్లో మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా పర్యావరణవేత్త, ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత ఎర్రబోయిన రాజశేఖర్, హెడ్మాస్టర్ మంగ్య నాయక్ మాట్లాడుతూ సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అనేది మనకు తెలిసిందే అని అన్నారు. భూమిని రక్షించడానికి మనం తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా పెరుగుతున్న భూతాపం, మానవ మనుగడ, పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి భూమిపై నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న సమస్త మానవాళికి భూమిని రక్షించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.భూమిపై ఎండ తీవ్రత పడకుండా ఉండటానికి మొక్కలు నాటడం, కాలుష్యాన్ని నియంత్రించడం, ప్లాస్టిక్ ను అరికట్టి మానవ మనుగడకు ఎలాంటి ముప్పు ఉండకుండా ప్రతి ఒక్కరూ భాధ్యత తో చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మెట సురేష్,భిక్షపతి, నళిని,వీరన్న, సురేందర్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రిసోర్స్ పర్సన్‌ల ఎంపికకు అప్లై చేసుకోవాలి

• జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

ములుగు ప్రతినిధి, (నినాదం): తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో పనిచేస్తున్న మండల పరిషత్, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల, తెలంగాణ మోడల్ పాఠశాలల, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి ఆసక్తి కలిగిన ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, గెజిటెడ్ హెడ్మాస్టర్ ల నుండి మండల స్థాయి జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన ఉపాధ్యాయుల నుండి అప్లికేషన్లను ఈనెల 24 వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో స్వీకరించబడుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లాలో గుణాత్మక విద్య అమలు చేయుటకు, ఉపాధ్యాయులకు అందించు శిక్షణలకు ఈ రిసోర్సు పర్సన్ లను వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ డెమో ద్వారా ఎంపిక చేసి, ఎంపిక చేయబడిన జాబి తాను ఎస్సీఈఆర్టీ తెలంగాణకు ఈ నెల 28 లోగా అందించనున్నామని తెలి పారు. ఆసక్తి కలిగిన తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు నిర్దేశించబడిన అప్లికేషన్ ఫారం ద్వారా అప్లై చేసుకోవాలని తెలిపారు. ఇతర సమాచారం కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



మహాముత్తారం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ తల్లి దూలం మలక్క ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పరామర్శించారు. మంగళవారం మృతురాలి ఇంటికి వెళ్లి దూలం మల్లయ్య గౌడును పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మల్లక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్ నాయక్, సకారం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, ఆర్ట్ టీచర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..

• మహాముత్తారం క్లస్టర్ సూపర్‌వైజర్ వీణ



మహాముత్తారం, ఏప్రిల్ 22(నినాదం న్యూస్): పోషక విలువలు కల్గిన ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మహాముత్తారం క్లస్టర్ సూపర్‌వైజర్ వీణ అన్నారు. మంగళవారం మహాముత్తారం మండలం ప్రేమ్ నగర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్బంగా లబ్ధిదారుల తల్లులకు పోషణ విలువలు అదనపు ఆహార విశిష్టత తల్లిపాల ఆవశ్యకత రక్తహీనత తదితర అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. పౌష్టికాహార లోపంతో బాధపడే చిన్నారులను గుర్తించి తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం, తద్వారా చిన్నారులు కిశోర బాలికలు బాలింతల పోషకాహార లోపం నుంచి విముక్తులను చేసేందుకు పోషణ పక్వాడ కార్యక్రమం దోహదపడుతుందని ఆమె తెలిపారు. ప్రేమ్ నగర్ అంగన్వాడి టీచర్ జాటోత్ చారణ్ బాయి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, అక్షరాభ్యాసాలు, అన్న ప్రాసనాలు తదితర ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గర్భిణిగా ఉన్నప్పుడు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ సక్రమంగా పుట్టడం, నార్మల్ డెలివరీ అవ్వడం మంచి బరువుతో బిడ్డ ఆరోగ్యకరంగా ఉండే అవకాశాలు ఉంటాయని, గర్భిణీలు రక్తహీనత లేకుండా చూసే విధంగా అంగన్వాడీలలో ఆరోగ్య లక్ష్మి భోజనం అందిస్తున్నట్లు, గుడ్డు పాలు ఆకుకూరలతో కూడిన భోజనం అందించడం ద్వారా రక్తహీనత లోపాన్ని లేకుండా చూడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమనగర్ ఆరోగ్య కార్యకర్త ఏఎన్ఎం సులోచన, ఆశ వర్కర్ గడ్డం సుజాత, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ ప్రమీల, గర్భిణీలు జర్పుల ఉష, బాలింతలు జాటోత్ నిర్మల, సోనీ లావణ్య, కృష్ణవేణి, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధరణి పేరుతో భూముల విధ్వంసం

• ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




నర్సంపేట, ఏప్రిల్ 22(నినాదం): తెలంగాణ రాష్ట్రంలో భారాస పదేళ్ల కాలంలో భూములను విధ్వంసం చేశారని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. భూ భారతి చట్టం – 2025పై అవగాహన సదస్సును నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలోమంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , జిల్లా కలెక్టర్ సత్యశారదలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ధరణి పేరుతో గత పాలకులు గ్రామాల్లో విచ్చలవిడి చేశారని అన్నారు. వందల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి సమస్యలను మరింత క్లిష్టతరం చేశారన్నారు.భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారాలను అప్పగించారన్నారు. పెండింగ్‌లో ఉన్న సాధాబైనామా లను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నారన్నారు. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాలని చట్టంలో చేర్చడం జరిగిందన్నారు. ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారని ఆరోపించారు.భూ భారతి చట్టంతో భూముల రికార్డులను నిర్వహించడం ద్వారా ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , ఆర్డీవో ఉమారాణి , నర్సంపేట మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అంద్ర వీరారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్ణాటి పార్వతమ్మ, బైరి మురళి,మండలం పార్టీ అధ్యక్షులు భూక్యా గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరిరక్షణకు సేంద్రియ ఎరువులు వాడాలి

• జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రవణ్‌కుమార్



చింతపల్లి, ఏప్రిల్ 22( నినాదం న్యూస్): భూసార పరిరక్షణ కోసం రైతులు సేంద్రియ ఎరువులను వాడాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రవణ్ కుమార్ సూచించారు. మండలంలోని వింజమూరు గ్రామ రైతు వేదికలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ప్రాణం పథకంలో భాగంగా సేంద్రియ ఎరువుల వాడకం పై రైతులకు మంగళవారం అవగాహన సదస్సును నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వినియోగంతో భూములు సారవంతంగా వృద్ధి చెందుతాయని అన్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో రైతులు తమ పంట పొలాలను సారవంతంగా వృద్ధి చేసుకోవచ్చని అన్నారు. భూములు సారవంతంగా మారినప్పుడే పంట దిగుబడి అధికంగా రాగలదని ఆయన తెలిపారు.రసాయనిక ఎరువులను వాడడం వల్ల ప్రతి ఏటా భూసారం తగ్గిపోతోందని దీంతో రాబోయే రెండు, మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడా లేకుండా పోతుందని ఆయన రైతులకు వివరించారు. ఇదేవిధంగా రైతులు రసాయనిక ఎరువులను వాడినట్లయితే భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడి రాక, తిండి గింజలు కూడా దొరకడం కష్టతరమవుతుందన్న విషయాన్ని రైతులు గమనించాలని ఆయన కోరారు. భూసారాన్ని పరిరక్షించుకోవాలంటే కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని దశలవారీగా పూర్తిగా తగ్గించుకోవాలన్నారు. మన పూర్వీకులు ఆచరించిన సాంప్రదాయ సేంద్రీయ ఎరువులను వాడినట్లయితే భూసారాన్ని వృద్ధి చేసుకోవడం తోపాటు పంట దిగుబడి సైతం ఊహించని రీతిలో పెరుగుతుందని అన్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పండించిన పంట ఉత్పత్తులను భుజించడం వల్ల ఆరోగ్యాలు సైతం మెరుగుపడతాయని, ఆసుపత్రి ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. రసాయన ఎరువులతో కూడిన పంట ఉత్పత్తులను తినడం వల్లనే అనారోగ్యాలకు గురవుతున్నామన్న విషయాన్ని గుర్తించాలని ఆయన అన్నారు. పచ్చి ఎరువు వినియోగంతో నేలలో భూసారం గణనీయంగా పెరుగుతుందని ఆయన తెలిపారు. పత్తి విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు. లైసెన్సు లేని ఎరువుల దుకాణాల వద్ద పత్తి విత్తనాలను కొనుగోలు చేయరాదని ఆయన తెలిపారు. ప్రతి రైతు తాను కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు గాను రసీదు విధిగా తీసుకోవాలని ఆయన సూచించారు. పంట దిగుబడి వచ్చేవరకు రసీదులను భద్రపరుచుకోవాలని ఆయన అన్నారు.ఈ సదస్సు లో ఏ డి ఏ. శ్రీలక్ష్మి, మండల వ్యవసాయశాఖాధికారి శ్రావణ కుమారి, ఏ ఈ ఓ లు మధు, శ్రీలత, అనంతలక్ష్మి,మద్రాస్ ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మిర్యాలగూడ మేనేజర్ రామారావు, ఎరువుల దుకాణం యాజమానులు కుంభం పుల్లారెడ్డి, పూల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి



• మంత్రి సీతక్క

మంగపేట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్): కళ్యాణలక్ష్మి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం మంగపేట రైతు వేదికలో మంత్రి సీతక్క కళ్యాణ లక్ష్మి చెక్కులును పంపిణి చేశారు. తహసీల్దార్ తోట రవీందర్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ), జిల్లా అడిషనల్ కలెక్టర్ చీమలపాటి మహేందర్ జీ లు ముఖ్య అతిధులుగా విచ్చేసి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి కళ్యాణ లక్ష్మి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం 31మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, నలుగురు లబ్దిదారులకు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, తహసీల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, ఎంపీడీఓ భద్రు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి నేదునూరి చేరాలు, డిప్యూటీ తహసీల్దార్ జే.మల్లేశ్వర రావు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు బి.శ్రీనివాస్, కే.ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించిన 'ఎన్ఆర్ఎస్'



కోదాడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) : మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎం పీ సీ విభాగంలో కొమ్మినేని సంతోష్, పీ. అమృత సుధ వర్షిణి లు 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన ఎల్. రక్షిత, శరణ్య లు 467 లు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన హర్షిత, ప్రాచీ లు 465, యశస్విని, సౌజన్య, జస్వంత్ లు 464, బీ. గణేష్ 463, దీక్షిత 462, సింధు శ్రీ , శ్రీజిత 461, ప్రలేక్య 460 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. అదే విధంగా ఇంటర్ సెకండ్ ఇయర్ ఎం పి సీ విభాగంలో కే. గాయత్రి 988 , ప్రవల్లిక రెడ్డి లు 987 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు సాధించారు. బైపీసీ విభాగంలో పీ. పల్లవి 986 సాధించి స్టేట్ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ యర్రమాసు మనోహర్ రెడ్డి, కరెస్పాండెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య లు మాట్లాడుతూ తమ కాలేజ్ స్థాపించిన రెండు సంవత్సరాలలోనే ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ లలో తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారన్నారు. అదే విధంగా జేఈఈ మెయిన్స్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 207, 1450 ర్యాంకులను సాధించారని ఈ విజయాలు తమకు గర్వకారణమని తెలిపారు. తమ అధ్యాపకుల కృషి, అంకితభావం, విద్యార్థుల పట్టుదలతో ఈ విజయం సాధ్యమైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యంతో పాటు వైస్ ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ వీ) , క్యాంపస్ ఇన్చార్జి పీ. యెన్. ఆర్, లెక్చరర్లు, సిబ్బంది అభినందించారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

• బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త నరసింహారెడ్డి



నేరేడుచర్ల ఏప్రిల్22(నినాదం న్యూస్): ఈనెల 27న వరంగల్ లో కెసిఆర్ సారధ్యంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు హుజూర్ నగర్ నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి రావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి కోరారు.మంగళవారం నేరేడుచర్ల పట్టణంలో చలో వరంగల్,గోడ పెయింటింగ్ ను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు,డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు,మున్సిపల్ మాజీ చైర్మన్ చందమల్ల జయబాబు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్,బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు,ఉపాధ్యక్షుడు వస్కుల సుదర్శన్, రాపోలు నవీన్ కుమార్,పల్లెపంగు నాగరాజు,పంగ శ్రీను, ఇనుపాల పిచ్చి రెడ్డి, ఇంజమూరి రాజేష్,చిట్యాల శ్రీను,హుస్సేన్, ఆరె సైదులు,పోలగాని భరత్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలి

• డిఎల్‌పిఓ శంకర్‌నాయక్



చింతపల్లి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్): పోషకాహారం పట్ల అంగన్వాడి కేంద్రాల్లో ఉపాధ్యాయులు చిన్నారుల తల్లిదం డ్రులకు అవగాహన కల్పించాలని డిఎల్పిఓ. శంకర్ నాయక్ సూచించారు. మండలంలోని తీదేడు గ్రామంలో మూడవ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం జరిగిన పోషణ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలకు,పోషక ఆహార పదార్థాల పైన ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. అనం తరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంజమ్మ, మాజీ సర్పంచ్‌లు దాసరి శ్రీనివాస్ యాదవ్, కాయితి జితేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఉపాధ్యాయులు, ప్రభాకర్ రెడ్డి, అంగన్వాడి ఉపాధ్యాయులు లక్ష్మీ,వెంకటమ్మ, స్వప్న, కవిత, ఆయాలు,గర్భిణీలు, బాలింత స్త్రీలు, చంద్రయ్య పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంకుతో సంచలనం సృష్టించిన రేస్ కళాశాల...



కోదాడ, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్): మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటారు. కళాశాలకు చెందిన వంగవేటి అక్షయ ( హాల్ టికెట్ 2552107410) ఎంపీసీ ప్రథమ సంవత్సరం నందు 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించింది. చిత్తార చరణ్ శ్రీ తేజ ,జీడిమెట్ల లేఖనా రెడ్డి, ముక్క చరణ్ సాయి గౌడ్ లు 467 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. రెడ్డిమల్ల భార్గవి 466, మారెడ్డి మణిదీప రెడ్డి 465, మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగం నందు ఉప్పెల్లి అలేఖ్య 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించారు. షేక్ సుహానా 432 మార్కులు రాష్ట్రస్థాయిలో సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగం నందు ఈగోటి సన్నీ 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ ర్యాంకు సాధించింది. జనగం తేజస్వి 991 కట్టమూరి కీర్తన 990 మార్కులు సాధించగా సీనియర్ బైపిసి విభాగంలో పారెల్లి వర్షిత 975 దేవారం కీర్తన రెడ్డి 974 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కృషి చేసిన ఉపాధ్యాయులను అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయి మెయిన్స్ ఫలితాలలో ఇంటర్ ఫలితాలలో అత్యంత ర్యాంకులు మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. రానున్న జేఈఈ అడ్వాన్స్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎంసెట్ ఎఫ్ సెట్ ఫలితాలలో విద్యార్థులు ముందంజలో ఉంటారని ఆమె తెలిపారు. అనంతరం కళాశాల యజమాన్యం కోదాడ పట్టణంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పోలెపల్లి రాంనగర్‌లో ముందస్తు బడిబాట



చింతపల్లి,ఏప్రిల్ 22 (నినాదం న్యూస్): మండలంలోని పోలేపల్లి రాంనగర్, బోటి మీది తండాలలో మంగళవారం ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వి.టి నగర్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచడానికి ముందస్తు పడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే నాణ్యమైన విద్యతోపాటు, స్కూల్ డ్రెస్, ఉచితంగా పుస్తకాల పంపిణీ జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్వర్ , సుధీర్ ,శివ లీల , సౌజన్య, శివాని, దేవేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

• పాఠశాల హెచ్‌ఎం పాశం సంజీవరెడ్డి



మహాముత్తారం, ఏప్రిల్ 22(నినాదం న్యూస్): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అన్నారు ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్బంగా మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దరిత్రీ దినోత్సవాన్ని ఒక్కరోజు జరుపుకొని చేతులు దులుపుకుంటే సరిపోదని పర్యావరణాన్ని కాపాడటమనేది నిరంతరం కొనసాగాలని అన్నారు. అందరం ప్రతిరోజు భూమిని ప్రేమించాలని భవిష్య తరాలకు ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన పర్యవరణాన్నిఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు సహజ వారసత్వాన్ని పరిరక్షించడానికి పర్యావరణ సమస్యలు ఎదుర్కోవడానికి స్థిరమైన అభివృద్ధి మార్గంలో ముందుకు సాగడానికి ఒక దృఢమైన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రతి విద్యార్థి తమ జన్మదిన సందర్భంగా పది మొక్కలు నాటితే రాబోయే రోజుల్లో కాలుష్యాన్ని చాలా వరకు తగ్గించవచ్చునన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజలకు పర్యావరణం మీద అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత విద్యార్థులపై ఉందని చెప్పారు. పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న యావత్ ప్రపంచం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం జరుపుకుంటుందని అయితే ఇది కేవలం ఒక సంబరం మాత్రమే కాదని మన ఉమ్మడి గృహమైన భూమాత పట్ల మనకున్న అవిభాజ్యమైన బాధ్యతని గుర్తు చేసే ఒక మహోన్నత కార్యక్రమాన్ని భారత దేశ విశాలమైన భౌగోళిక వైవిధ్యం అనేక సంస్కృతుల సమహారంతో శరవేగంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అందువల్ల ఈ రోజుకు సంబంధించిన అంతర్లీన ప్రాముఖ్యతను మరింత లోతుగా అవగాహన పరచుకోవాల్సిన అవసరం విద్యార్థుల మీద ఎంతైనా ఉందన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి మన వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు విద్యార్థులకు వ్యాపరచిన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్, అని నాయక్, శకరం నాయక్, చంద్రకళ, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, పిఈటి వెంకటేష్, ఆర్ట్ టీచర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిపై అపోహలు వద్దు

- సందేహాలకు రెవెన్యూ అధికారులను కలవాలి
- మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్




**మేడ్చల్ మల్లాజిగిరి, ఏప్రిల్22(నినాదం):** ప్రభుత్వం రైతులకు, ప్రజలకు ఎలాంటి నష్టం కాని కష్టం కాని కల్పించే దిశగా చర్యలు తీసుకోదని, భూభారతి చట్టం పై మీరు ఏలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం స్పష్టం చేసారు. మంగళవారం శామీర్ పేట మండలంలోని తూంకుంట గ్రామంలో గల మొగుల్ల వెంకట్రెడ్డి గార్డన్స్ లో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం పై అవగాహాన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి పై రైతుల సందేహాలకు సమాధానమిస్తూ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు ఎలాంటి నష్టం కాని కష్టం కాని కల్పించే దిశగా చర్యలు తీసుకోదని, భూభారతి చట్టం పై మీరు ఏలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. రైతులు ప్రైవేటు సర్వేయనర్లను నియమించవద్దని తెలుపగా వారికి సమాధానమిస్తూ భూమి కొనుగోలు అమ్మకాలప్పుడు రిజిస్ట్రేషన్ సమయంలో లైసెన్స సర్వేయర్లతో భౌతిక సరిహద్దుతో చేయించిన ల్యాండ్ మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు మళ్లీ వాలిడేట్ చేసిన తరువాతే మీకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో ల్యాండ్ మ్యాపులు వస్తాయని, దీని వల్ల ఎవరికి నష్టం జరగదని ఇంకా పకడ్బందీగా మీ భూసరిహద్దులు ఉంటాయని, అది కూడా రైతు ఒప్పుకుంటేనే భూ సర్వే చేస్తామని కలెక్టరు తెలిపారు. ధరణి వల్ల పిఒబి సమస్యలు చాలా ఉన్నాయని, భూభారతి చట్టంలో పిఒబి రద్దుచేసే అధికారం కల్పించడం జరిగిందన్నారు. ఈ భూభారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ఆ సంవత్సరంలో జరిగిన మార్పులు, చేర్పులను ఆన్ లైన్ లో ప్రింట్ తీసి ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని అందువల్ల మీకందరికి మీమీ భూముల రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని కలెక్టరు వివరించారు. గ్రామ పంచాయతీ అధికారులను నియమించి ప్రతి గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఏవైనా భూ వివాదాలు, తగాదాలు ఉంటే వాటిని తహసీల్దార్ల దృష్టికి తీసుకువెళతారని కలెక్టర్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు. కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ 1989 ఆర్ఓ ఆర్ చట్టం లోని అంశాలు భూభారతి లోని అంశాలు కొంత వరకు సిమిలర్ గా ఉన్నాయని, అంతే కాకుండా రెవెన్యూ అధికారులకు ధరణిలో లేని అధికారాలు భూభారతిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని జీవరాశులను పోషించేది పుడమితల్లి

- సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ , చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో 75వ ప్రపంచ (భూమి) పుడమితల్లి దినోత్సవ వేడుకలు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ఫౌండర్, ఛైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. మనిషికి జన్మనిచ్చే కన్నతల్లి కంటే పుడమి తల్లి ఎంతో గొప్పదని, పుడమిపై జీవించే అన్ని రకాల జీవరాశులను పుడమి తల్లి రక్షిస్తుందని సొంటి రెడ్డి పున్నారెడ్డి విద్యార్థులకు వివరించారు. సమస్త మానవాళిని జీవరాశులన్నింటినీ సురక్షితంగా కాపాడుతున్న పుడమి తల్లిని వృక్ష సంపాదన పెంచి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని, భూమి విశిష్టతను పాఠశాల చిన్నారులకు ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం యొక్క థీమ్, మన శక్తి -మన గ్రహం అని విద్యార్థులకు బోధించారు. భూమిని కాపాడుకుంటే భూమి మనల్ని కాపాడుతుందని విద్యార్థులకు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చైతన్య పున్నారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## సర్కార్ భూముల్లో అక్రమ కట్టడాలు నిర్మిస్తే సహించం

- కాప్రా తహసీల్దార్ సుచరిత



**జవహర్‌నగర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్కారు భూముల్లో అక్రమ కట్టడాలను సహించబోమని ఎంతటి వారినైనా వదిలి పెట్టేది లేదని పేదలను మోసం చేస్తూ ప్రభుత్వ భూములు అమ్ముతున్న అక్రమార్కులపై ఇప్పటికే రెవెన్యూ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశామని పేద ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే సహించబోమని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో పేపర్ల పై అక్రమ లేఅవుట్‌లు వేస్తూ అమాయకులకు అమ్ముతూ అడ్డంగా దోచుకుంటూ ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్న కబ్జాదారులపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భూములపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారని త్వరలోనే కంచెలు వేసి కాపాడుతామని పేర్కొన్నారు. వర్షాలకు కూలిపోయిన ఇండ్లు, పాత ఇండ్లను కూలగొట్టి కొత్తగా నిర్మించుకోవాలనే పేదల కోరికలను కలెక్టర్‌కు విన్నవించామని, త్వరలోనే జవహర్ నగర్ వాసులకు శుభవార్త వెల్లడిస్తామని తెలిపారు.

## ఇంద్రసేనారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ



**చేవెళ్ల, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** బీజేవైఎం జిల్లా సెక్రెటరీ ఇంద్రసేనారెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు గౌడ్, అడెల్ల శ్రీనివాస్, జై శంకర్, వెంకట్రామ్ రెడ్డి అశోక్ , ప్రవీణ్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిసరి శ్రీకాంత్ రెడ్డి, పాగ వెంకటేశ్, మచ్చేందర్ రెడ్డి చాకలి శ్రీనివాస్ జయసింహ విష్ణు సాయి పాల్గొన్నారు.

## బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలి

- జెర్రిపోతుల ప్రభుదాస్



**నాచారం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** పోషకాహార వారోత్సవాలలో భాగంగా మీర్పేట్ - హెచ్ బీ కాలని డివిజన్ పరిధిలోని ఫేజ్-2 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసి యేషన్ భవనంలో నిర్వహించిన సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ సామూహిక శ్రీమంతాలు చేయడం కుటుంబంలో ఒక పెద్దన్నగా తోబుట్టువులకు చేసిన భావన కలిగిందని భగవంతుడు చల్లగా చూసి పండంటి బిడ్డకు జన్మనివ్వాలని ఆశించారు. చిన్న పిల్లలకి అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం చేపించారు. గర్భవతులు, బాలింతలు మంచి పోషక ఆహారం తీసుకోవాలని అన్నారు. ప్రతివారం అంగన్వాడీ సెంటర్లలో ఎత్తు, బరువు లాంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి లోపం ఉన్నా వెంటనే అంగన్వాడి సెంటర్ ని సంప్రదించాలని అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు పట్టించాలని, పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ స్వాతి, అంగన్వాడీ సూపర్వైజర్ జయషీల, భాగ్యలక్ష్మి, శైలజ, ధనలక్ష్మి, మణెమ్మ, వెంకటరమణ, సత్యమ్మ, చంద్రకళ, వింధ్య, బీసీ కిరణ్, ప్రథమ్ ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**నాచారం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని అన్నారు. పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలి అని కోరారు. రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయింది హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని అన్నారు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు అని తెలిపారు. వానకాలం రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

- కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



**అల్వాల్, ఏప్రిల్ 22( నినాదం న్యూస్):** ఈనెల 27న వరంగల్లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం గౌతమ్ నగర్ లోని ఆమె కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరంగల్ లో జరిగే సభకు పార్టీ శ్రేణులు అభిమానులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 132 - జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమావేశమై ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షతపై స్వరాష్ట్ర సాధన ద్వారానే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అనతి కాలంలోనే అన్ని రంగాలలో అగ్రపథాన నిలిపిన మహోన్నత శక్తి, మన నాయకులు కేసీఆర్ అని అన్నారు. ఇంతటి ఘనచరిత్ర కలిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. రజతోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో బయల్దేరి వెళ్ళి మన ఐకమత్యాన్ని, క్రమశిక్షణను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన కేటీఆర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** హైదరాబాద్ నగరంలోని నంది హిల్స్ కేటీఆర్ నివాస కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో రూపొందించబడిన "ఛలో వరంగల్" బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల వాల్ పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కుత్బుల్లాపూర్ నుంచి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేర్లింగంపల్లి ప్రతినిధి( నినాదం న్యూస్):** వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నామని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. మంగళవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ కి చెందిన తెలుగుపాటి లక్ష్మీకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 1,75,000 ఆర్థిక సహాయాన్ని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలరాం యాదవ్, కావూరి అనిల్, అష్రాఫ్ పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు చేయాలని కేంద్రమంత్రికి వినతి



**నాచారం, ఏప్రిల్ 22 ( నినాదం న్యూస్ ) :** నాచారం ప్రధాన రహదారిలో ఐఐసిటి క్వాటర్స్ వద్ద బాటల్ నెక్కుగా ఉన్న రోడ్డును వెడల్పు చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కి విన్నవించడం జరిగింది. ప్రధానంగా నాచారంలో పెద్ద పెద్ద స్కూల్లు అనేకం ఉండడం ఇదే కాకుండా చర్లపల్లి కొత్త రైల్వే స్టేషన్ కు వెళ్లే దారి కూడా ఇదే కావడం వల్ల నిత్యం ఈ ప్రధాన రహదారిపై వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇది కాకుండా ఎన్ ఎఫ్ సి, ఈసిఐఎల్ కంపెనీలకు వెళ్లేవారు కూడా ఇదే దారి గుండా వెళుతుంటారు. ఇది కాకుండా ఐఓసీఎల్, బీపీసీఎల్ కంపెనీల అనేక పెట్రోల్ డీజిల్ ట్యాంకర్లు ఇదే దారి గుండా వెళ్తుంటారని తెలియజేయడం జరిగింది. నాచారం నుండి హబ్సిగూడ వెళ్లే వారికి ఐఐసిటి కాంపౌండ్ వాల్ ప్రారంభమయ్యే వరకు సునాయాసంగా వచ్చిన కాంపౌండ్‌వాల్ నుండి హబ్సిగూడ వరకు వెళ్లడానికి కనీసం 15 నిమిషాలు పడుతుందని తెలియజేయడమైనది. సమస్యను విన్న కేంద్రమంత్రి తప్పకుండా రోడ్డు వెడల్పుకు సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో మెరిసిన పేదింటి ఆణిముత్యం

- ఆనందం వ్యక్తంచేసిన కాలనీవాసులు, కుటుంబసభ్యులు



**జవహర్‌నగర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ఇంటర్ ఫలితాల్లో పేదింటి ఆణిముత్యం మెరిసింది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాచారం ఫైర్ విక్టింగ్ కాలనీకి చెందిన మద్నాగరం రోహిత్ (17) తండ్రి హరినాథ్ ఇంటర్ బోర్డు మంగళవారం వెల్లడించిన ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న రోహిత్ 467/470 మార్కులతో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించాడు. కూలీ పనులు చేసుకుంటూ కుమారుడు రోహిత్ ను ఉన్నత చదువులు చదివిస్తున్నారు తల్లిదండ్రులు. రోహిత్ కు మంచి మార్కులు సాధించినందుకు కుటుంబ సభ్యులు కాలనీవాసులు ముఖ్యంగా జవహర్ నగర్ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వైభవంగా డొకాలమ్మ 19వ వార్షికోత్సవం ప్రారంభం



**అల్వాల్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** సికింద్రాబాద్ శివాజీ నగర్‌లో గల డొకాలమ్మ అమ్మవారి 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజు ప్రభాత సేవ అమ్మవారి శ్రీ సుప్త దుర్గ మూర్తి యుక్తముగా పంచామృత నవ కలిశ సవనము జరిపించారు. పుణ్యవచనం అంకురార్పన రక్షబంధనం నవ కలశ స్థాపన అఖండ జ్యోతి పజ్వాలన. అగ్నిస్థాపన గణపతి హెూమం. పూర్ణహుతి బలి కారణం. మధ్యాహ్నం 12.30 మహా నైవేద్యం. మంగళ నీరాజనం తీర్థ ప్రసాదన్న వితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం లలితా సహస్ర పారాయణం. విష్ణు సహస్ర నామ పారాయణం శ్రీ డొక్కలమ్మ మహిళ బృందం ఆధ్వర్యంలో జరిపించారు. సాయంత్రం 6 గంటలకు కలిశారాధన. అగ్నికార్యం నహెూగ్రహ హెూమం. పూర్ణహుతి బలిహరణం మహా నైవేద్యం మంగళనిరాజనం మంత్రపుష్పం భజన కార్యక్రమం నిర్వహించారు.

## ఇంటర్ ఫలితాలలో భాగ్యరధి కళాశాల విద్యార్థుల ప్రభంజనం

- విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ భాగ్యరధి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటారు. వివిధ గ్రూపుల విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడమే కాకుండా, అత్యుత్తమ మార్కులతో కళాశాల గౌరవాన్ని పెంచారు. భాగ్యవతి జూనియర్ కళాశాలలో చదువుతున్న సీనియర్ బైపీసీ గ్రూపులో చదువుతున్న ఆఫ్షన్ జేబీన్ 996/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఎంపీసీ గ్రూపులో ఎల్.రవీన 990/1000 మార్కులతో, సీఈసీ గ్రూపులో షాహిమా 983/1000 మార్కులతో, ఎంఈసీ గ్రూపులో బి.నందిని 983/1000 మార్కులతో రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ లోనూ సానియా బేగం (ఎంఈసీ (గ్రూపు) 495/500 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. బైపీసీ గ్రూపులో ఎండి.అవేజ్ 435/440 మార్కులు, ఎంపీసీ గ్రూపులో ఎల్.అంజలి 463/470 మార్కులు, సీఈసీ గ్రూపులో ఎస్.అనూష 480/500 మార్కులు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరానికి పూర్తి ట్యూషన్ ఫీజును మాఫీ చేస్తున్నాం. భాగ్యరధి కళాశాల తక్కువ ఫీజుతో అత్యున్నత ఫలితాలు అందించడంలో ముందుంది. ఈ ఏడాది రెండు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడం గర్వకారణం," అని వివరించారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు యాజమాన్యం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సిహెచ్.గోవిందరెడ్డి, కె.రామకృష్ణ, జి.రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ ఆవీర్భవించి పార్టీకి వెళ్ళను పురస్కరించుకొని ఈనెల 27న నిర్వహించనున్న రజిత ఉత్సవ సభను విజయవంతం చేయడం ద్వారా గులాబీ దండు సత్తను చాటుదాం అంటూ ఆ పార్టీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ చలో వరంగల్ బహిరంగ సభను దిగ్విజయం చేసేందుకు ప్రతి కార్యకర్త గులాబీ దండుల కదలి రావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల వెంబడి రాగ పోస్టర్లను అతికించారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు శరణ్ గిరి, ,యాదగిరి గౌడ్, చంద్రశేఖర్, ప్రేమ్ కుమార్, అఫ్జల్ ,అరుణ్, శోభన్ బాబు లోకేష్ సతీష్ జామా, సాజిద్, జావిద్, మహేష్, రేణుక, శ్వేత, సాయి లత ,అర్చ ల కార్యకర్తలు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో దారుణం..

- మద్యం మత్తులో భార్య, అత్తపై కత్తితో దాడిచేసిన అల్లుడు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** మియాపూర్‌లో పోలీస్ స్టేషన్ దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి ఫుల్ గా మద్యం సేవించి మత్తులో భార్య, అత్త పై కత్తితో దాడి చేసిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనప్రియ నగర్ లో చోటు చేసుకుంది. క్యాబ్ డ్రైవర్ గా పని చేస్తున్న మహేష్ ను శ్రీదేవి ప్రేమించి ప్రేమ వివాహం చేసుకుంది. మహేష్, శ్రీదేవి దంపతులు ఇద్దరు గత కొంత కాలంగా తరచూ గొడవపడుతున్నారు. సోమవారం రాత్రి మహేష్ భార్య శ్రీదేవి తోపాటు అత్తపై కత్తితో దాడి పాల్పడ్డాడు. స్థానికులు దాడిలో గాయాల పాలైన ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం భార్య శ్రీదేవి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. శ్రీదేవి తల్లి మెడపై తీవ్ర గాయాలు కావడంతో వైద్యులు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన డ్రైనేజ్ పైప్‌లైన్ ఏర్పాటు చేయించండి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ ప్రజల విన్నపం మేరకు అంబర్ చెరువు కలుషితం కాకుండా నూతన డ్రైనేజ్ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో ప్రగతి నగర్ మాజీ కార్పొరేటర్ ఇంద్రాజిత్ రెడ్డి,నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### అవగాహన సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్‌లో మంగళవారం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఎలాంటి అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనామాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించిన సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్ళాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు.



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ భూ భారతి చట్టం దేశానికి దిక్సూచిగా నిలవనుందని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పూ చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. రైతు అవసరానికి భూమి అమ్ముకొనివ్వకుండా చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ వెంకటలక్ష్మి ఇతర శాఖల అధికారులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## 44వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** 44 వ డివిజన్ శర్మనగర్, సాహెత్ నగర్ లో 20 లక్షలతో మురుగు కాల్వ, సిసి రోడ్ల నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుడా నిధులతో నిర్మించే ఈ పనులను నెల రోజుల్లోనే పూర్తి చేస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. వర్షాకాలం ప్రారంభం అయ్యే నాటికి సుడా పరిధిలో ఉన్న అన్ని ప్రధాన అనుసంధానిత పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్ర శేఖర్, మిరాజ్, మాసుం ఖాన్, డి ఈ రాజేంద్ర ప్రసాద్, ఏఈ సతీష్, ముల్కల కవిత బషీర్ భారీ జ్యోతిరెడ్డి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన స్రవంతి కళశాల విద్యార్థులు



**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** తెలంగాణ ఇంటర్ బోర్డ్ మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని కళశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పుల్లూరి సంపత్ రావు, నడిపెల్లి శ్రీనివాస్ రావు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరము ఫలితాలలో ఎంపిసి కి చెందిన రావుల అనుదీప్ 1000 మార్కులకు గాను 988 మార్కులు, బి. సిఇసి కి చెందిన మోటపోతుల శ్రీజన్ 1000 మార్కులకు గాను 924 మార్కులు, ఇంటర్ ప్రథమ సంవత్సరము ఫలితాలలో ఎంపిసి కి చెందిన ఎండి అస్రా, అఫీఫ్ 470 మార్కులకు గాను 440 మార్కులు, సీఈసీ కి చెందిన గుంపుల మానస 500 మార్కులకు గాను 476 మార్కులు, మేరుగు రక్షిత 464 మార్కులు సాధించారని తెలిపారు. వీరిని కళశాల అధ్యాపకులు విజయ్ రహమాన్ దొరబాబు సమ్మయ్య రాజేందర్ తదితరులు అభినందించారు.

## ఇంటర్‌లో సత్తా చాటిన విలాసాగర్ విద్యార్థి

### స్టేట్ మూడో ర్యాంకు సాధించిన హర్షవర్ధన్

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సిరిసేటి హర్షవర్ధన్ మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించి తన సత్తాను చాటాడు. చిన్న వృత్తి నుండి చదువులో చురుకుగా ఉండే హర్షవర్ధన్ పదవ తరగతిలో 9.8 జీపీఏ సాధించాడు. ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు మహాత్మ జ్యోతి రావు పూలే పాఠశాలలో చదివి 9.8 జీపీఏ సాధించడంతో హర్షవర్ధన్ ను నారాయణ కాలేజ్ హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్‌లో జాయిన్ అయ్యారు. హర్షవర్ధన్ తల్లిదండ్రులు అశోక్ కవిత సామాన్య రైతు కుటుంబంకు చెందినవారు. తండ్రి ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ గా పనిచేస్తూ పిల్లలను ఉన్నత స్థాయిలో చూడాలని సంకల్పంతో చదివిస్తుండగా పిల్లలు సైతం తండ్రి ఆశయాలకు అనుకూలంగా కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి ర్యాంక్ సాధించడం పట్ల గ్రామస్తులు అభినందిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇదే ఉత్సాహంతో ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి రావాలని గ్రామస్తులు ఆశీర్వదించారు. తమ కుమారుడు ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## ఇంటర్ ఫలితాలలో షాహిన్ జూనియర్ కళాశాల ప్రభంజనం



**కరీంనగర్, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ ఫలితాలలో షాహిన్ జూనియర్ కళాశాల ప్రభంజనం
మంగళవారం రోజున వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక షాహిన్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 470 మార్కులకి గాను 468 మార్కులతో సనా మాహీన్ బైపిసి విభాగంలో 440 మార్కులకి గాను 437 మార్కులతో ఇఖ్రా ఫాతిమా లు రాష్ట్ర స్థాయి ర్యాంకులను కైవసం చేసుకొని షాహిన్ జూనియర్ కళాశాల విజయ పతాకాన్ని రెపరెపలాడించారు. విద్యార్థులను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్స్ సయ్యద్ ఏజాజ్ అహ్మద్ , షోయేబ్ అహ్మద్ ఖాన్, అధ్యాపకులు, అభినందనలు తెలియజేశారు.

## ప్రమాదవశాత్తు చెక్ డ్యామ్‌లో జారిపడి యువకుడు మృతి

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** వీణవంక మండల కేంద్రానికి చెందిన దారా రాజేశ్వరరావు - స్వప్న దంపతుల కుమారుడైన క్రాంతి రాజ్ (18), సోమవారం సా యంత్రం సమయాన ప్రమాదవశాత్తు వీణవంక చెక్ డ్యామ్ లో పడి మృతిచెందగా, కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతకగా మంగళవారం ఉదయం చెక్ డ్యామ్ క్రాంతి రాజ్ మృతదేహం లభించిందని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ,వీణవంక ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.



# ప్రపంచంలోనే అతి పురాతన మతం హిందూమతం


### ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి



**కరీంనగర్, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** హిందూ మతం ప్రపంచంలోనే అతి పురాతన మతంగా విరసిల్లుతుందని , హిందూ మత చరిత్ర అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల మీద ఆధారపడి ఉందని ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి అన్నారు. కరీంనగర్ పట్టణం మళయాల సద్గురు గీతామందిర మఠంలో సద్భావన సదస్సు జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ హిందూ మతం చరిత్ర భారతదేశ రాతి యుగం నుండి ఉనికి చాటుతుందన్నారు. 7వ శతాబ్దంలో పుట్టుకొచ్చిన ఇస్లాం కేవలము 100 సంవత్సరాల్లోనే మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించిందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలలో రాజు ఓడింపబడి అతను ఏ మతాన్ని ఆచరిస్తే,ఆ దేశ ప్రజలందరు అదే మతం స్వీకరించే పరిస్థితి ఉండేదని , కాని భారతదేశం ఇందుకు భిన్నంగా ఉండేదని ,రాజు ఓడించ బడ్డప్పటికి,ప్రజలు మతం మారలేదన్నారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని , భారతదేశం అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల సమన్వయంగా అనేక పునాదులతో ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వేద కాలంలో హిందూ మతం , బౌద్ధమతం, జైన మతాలు విరసిల్లాయన్నారు. అనంతరం గుప్త సామ్రాజ్య కాలాన్ని పురాణాల కాలంగా పిలిచేవారని, ఈ కాలం. హిందూ మత చరిత్రలో సువర్ణ కాలంగా వ్యవహరింప బడిందని పేర్కొన్నారు. ఈ కాలంలోనే సమాఖ్య, యోగ, న్యయ, వైశేషిక , మిమాంస, వేదాంత అనే ఆరుహిందూ వేదాంత శాస్త్రాలు ఉద్భవించాయన్నారు. ఎంతో చరిత్ర కలిగిన హిందూ ధర్మాన్ని, హిందూ భావజాలాన్ని పెద్దలు తమ పిల్లలకు తమ అందించాల్సిన అవసరంఉందన్నారు., హిందూ ధర్మం ,సంస్కృతి,సంప్రదాయాలను అందించకుండా,ఆస్తులను సంపాదించ టంలో, వస్తుప్రపంచంపై మక్కువ పెంచుకోవటం అనర్థాలకు మూలం అవుతుందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో సద్భావన సదస్సు నిర్వాకులు అశోక్ రావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ సి ఎ.డి.నిరంజనాచారి , ఎలగందుల సత్య నారాయణలతో పుర ప్రముఖులుపాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కౌశిక్ రెడ్డి


- ప్రజల అవసరాలకే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం
- బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు అడ్డాగా క్యాంప్ ఆఫీస్
- అధికారులు స్పందించి కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్



**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ప్రజల అవసరాలు తీర్చే అధికారిక భవనాన్ని బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమాలకు, కార్యకర్తల సమావేశాలకు వాడటం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెల్పూర్ మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అంతగా కార్యక్రమాలు నిర్వహించు కోవాలనుకుంటే పరిపాలన నివాసం కాకుండా బయట సభలు, సమా వేశాలు నిర్వహించుకోవాలని అన్నారు. మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణంలో వారు మాట్లాడుతూ దీనిపై వెంటనే స్థానిక అధికారులు స్పందించి తక్షణమే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకో వాలని కోరారు.ఎమ్మెల్యే స్థాయిలో ఉండి ఇలాంటి చిల్లర పనులు చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్నిదోచుకుని, దాచుకున్న సొమ్ముతో రజతోత్సవ వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తుందని, ఎన్ని సభలు పెట్టిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మరని,ప్రజల్లో ఉనికిని కాపాడు కోవడం కోసం ఇలాంటి సభలు పెడుతున్నారని అన్నారు.

# ధరిత్రిని కాపాడుకోవడం మనందరి బాధ్యత

### ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్



**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** సృష్టిలో జీవుల మనుగడకు ఆధారమైన ధరిత్రి(భూమి) ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీ.జి కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అన్నారు. కళాశాలలో మంగళవారం రసాయన, వృక్షశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ దరిత్రి దినోత్సవం ప్రిన్సిపాల్ రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రోజురోజుకు సహజ వనరులు తరిగిపోతుండడం తో భూ పర్యావరణం దెబ్బతింటుందన్నారు. తద్వారా భూవాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడం, భూకంపాలు, సునామీలు వంటి అనేక మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు. సహజ వనరులను కాపాడుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వంటి వ్యర్థాల వాడకాన్ని తగ్గించాలన్నారు. పర్యావరణ పరిరక్షణను పెంపొందించుకోవాలన్నారు. యువత భూమి, పర్యావరణంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. వాతావరణంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్య నివారణకు కృషి చేయాలన్నారు. ప్రపంచ దరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకోని విద్యార్థిని, విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ డా. ఓదెలు కుమార్, డా.రా జేంద్రం, డా. గణేష్, రాజకుమార్, డా. శ్యా మల, ఉమా కిరణ్, డా. మాధవి, కిరణ్ కుమార్, డా.రవి, ఎల్. రవిందర్ మమత, డా.శ్రీనివాస్, కె. శ్రీనివాస్, ప్రశాంత్, సాయి కుమార్, అరుణ్ రాజ్, అనూష, రమేష్ విద్యా ర్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి సిద్ధమైన విజేత పిల్లల హాస్పిటల్

- పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం
- హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ దేవేందర్ రెడ్డి, విజేందర్ రెడ్డి




**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :** పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కార్పొరేట్ స్థాయి పిల్లల హాస్పిటల్ ను హుజరాబాద్‌లో నేడు ప్రారంభిస్తున్నామని విజేత పిల్లల హాస్పిటల్ యజమాన్యం ఎడవల్లి విజేందర్ రెడ్డి ఎలక దేవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హుజురాబాద్ పరిసర ప్రాంతంలో చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి విజేత పిల్లల హాస్పటల్ ప్రారంభించడం జరుగుతుందని హనుమకొండ కరీంనగర్ లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా నాణ్యమైన వైద్య సేవలను హుజురాబాద్‌లో అందించడానికి విజేత పిల్లల హాస్పిటల్ యజమాన్యం ఇక్కడ హాస్పిటల్‌ను ప్రారంభిస్తుందని వారు తెలిపారు. నేడు పలువురు నాయకులు అధికారులు డాక్టర్ల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని వారు సూచించారు.

# సీతారాముల హుండీ ఆదాయం 20 లక్షల 69,829 రూపాయలు





### గత ఏడాది కంటే పెరిగిన ఆదాయం

### ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలి రామారావు

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ డివిజన్ పరిశీలకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ హుండీలను లెక్కించగా 20 లక్షల 69 వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది రూపాయలు ఆదాయం రాగా 12 గ్రాముల మిశ్రమ బంగారంతో పాటు 35 గ్రాముల మిశ్రమ వెండి లభించింది. 6000 రూపాయల విలువ చేసే వివిధ దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఆలయ చైర్మన్ రామారావు తెలిపారు. గతంలో కంటే కూడా ఈసారి రెండు లక్షల 94,257 రూపాయలు అధికంగా వచ్చినట్లు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయఅర్చకులతోపాటుమడిపల్లి వాలంటీర్లు, రాజరాజేశ్వర సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన రీసెర్చ్ స్కాలర్స్




**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ఉత్తర తెలంగాణలోని అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ను ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ హర్షిత, రంజిత, మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా ఆహ్వానించిన మార్కెట్ పాలకవర్గం అధికారులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మార్కెట్ యార్డులను సందర్శిస్తున్నామని అందులో భాగంగానే జమ్మికుంట పత్తి మార్కెట్‌ను సందర్శించి పత్తి కొనుగోలు పరిశీలించామని అలాగే జిన్నింగ్ మిల్లులను కూడా సందర్శించడం జరిగిందని వారు తెలిపారు. రీసెర్చ్ స్కాలర్ల కు పత్తి క్రయవిక్రయాల గురించి ఉత్పత్తి గురించి మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి పాలకవర్గ సభ్యులు మార్కెట్ కార్యదర్శి 6 మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్ రాజా మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మెగా ఛాంపియన్ షిప్ 2025 రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో రిథమ్ డ్యాన్స్ అకాడమీ వారు నిర్వహిస్తున్న మెగా ఛాంపియన్ షిప్ 2025 పోటీలను విజయవంతం చేయాలని జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు మంగళవారం రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రోగ్రాం కి సంబంధించిన పోస్టర్ తో పాటు కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీలలో జమ్మికుంట పట్టణం డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు క్లాసికల్ వెస్ట్రన్ జానపదం మిమిక్రీ మరియు పాటల పోటీలను ఈ ప్రాంత కళాకారులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు జమ్మికుంట ప్రాంతంలో ఇంత పెద్ద గొప్ప ప్రోగ్రాంని ఏర్పాటు చేసిన తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు గ్రౌండ్ మాస్టర్ కలేగుర సంతోష్ ఆర్గనైజర్ చంటి తదితరులు పాల్గొన్నారు.



## చిరుతల రామాయణం కళాకారుల సమావేశం



**జమ్మికుంట, ఏప్రిల్ 22. (నినాదం న్యూస్):** వీణవంక మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి చిరుతల రామాయణం నాటక ప్రదర్శనకై కళాకారులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు.వీణవంక గ్రామంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శన కొరకు 25 మంది కళాకారులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాత్రి సమావేశమై, నాటక ప్రదర్శనకు కోసం పాత్రలు, సన్నివేశాలకి, గురువుల ఆధ్వర్యంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శన చేయాలని, భక్తిశ్రద్ధలతో నెల రోజులు నేర్చుకున్న తర్వాత, జూన్ చివరి మాసంలో చిరుతల రామాయణం నాటిక ప్రదర్శన చేయాలని, కళాకారులు చర్చించుకున్నారు.ఈ సమావేశంలో రాయిశెట్టి శ్రీనివాస్, కొమురయ్య, దుర్గయ్య, తాళ్లపల్లి మహేందర్, బత్తిని నరేష్ గౌడ్,ముద్దెర శ్రీనివాస్, మల్లెత్తుల సదానందం,గణేష్, కుమార్, రాజు, బొమ్మ శంకర్, తిరుపతి, దామోదర్, మహేందర్, దామోదర్, తిరుపతి, రాజు, తదితరులు కళాకారులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో పట్టణంలో లైటింగ్ పనులు పూర్తి చేస్తాం


### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణ ప్రజల, స్థానిక నేతల సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పన్ను వసూలు చేయడంలో ఇప్పటికీ ముందు వరుసలో నిలిచామని, అందులో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీని సుందరంగా, స్వచ్ఛ జమ్మికుంటగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్.ఓ.ఆర్ బ్రిడ్జి పై ఏర్పాటు చేసిన స్ట్రిప్‌లైట్‌లను కమిషనర్ మహమ్మద్ అయాజ్, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ నరేష్, వికాస్, టి.పి.ఓ శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ సదానందం లతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో వరుస రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పట్టణ నడిబొడ్డున గల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఉన్న పోల్స్ లకు లైట్ ఫిట్టింగ్ తో పాటు పోల్స్ కు స్ట్రిప్ లైట్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. పట్టణ సుందరీకరణకు పట్టణ వాసులతో పాటు స్థానిక నేతలు, మీడియా మిత్రుల సహకారం ఎంతో ఉందన్నారు. పట్టణంలో కొనోకర్పస్ చెట్లను తొలిగించామని, పట్టణంలో లైటింగ్ పనులు నేడు మొదలైందని, వారం రోజుల్లో లైటింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో పరిశుద్య పనులు, సుందరీకరణ పనులకు సహకరిస్తున్న పట్టణ ప్రజలు, స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. 5% రిబేట్ లో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ 151మున్సిపాలిటీలలో ముందు వరుసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# మీకు తెల్ల రాగుల గురించి తెలుసా..

**- ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతం..**




ఆరోగ్యం పట్ల ప్రస్తుతం చాలా మందిలో శ్రద్ధ పెరుగుతోంది. అందులో భాగంగానే ఆరోగ్యకరమైన ఆహారాలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ప్రధానంగా మిల్లెట్స్‌ను అధికంగా తింటున్నారు. ఒకప్పుడు మన పూర్వీకులు, పెద్దలు చిరుధాన్యాలను అదికంగా తినేవారు. అందుకనే వారు అంత ఆరోగ్యంగా ఉండేవారు. అందుకనే చాలా మంది ఇప్పుడు చిరు ధాన్యాలను తింటున్నారు. చిరు ధాన్యాల్లో అనేక రకాలు ఉన్నాయి. చాలా మంది తినేవాటిల్లో రాగులు కూడా ఒకటి. అయితే రాగుల పేరు చెబితే చాలా మందికి ఎరుపు రంగులో ఉండే రాగులే గుర్తుకు వస్తాయి. కానీ మీకు తెలుసా.. తెలుపు రంగులో ఉండే రాగులు కూడా ఉంటాయి. వీటిని తెల్ల రాగులు అని పిలుస్తారు. అలాగే టెఫ్ మిల్లెట్స్ అని కూడా ప్రత్యేకంగా వీటిని పిలుస్తారు. చాలా మందికి ఎరుపు రంగులో ఉండే రాగుల గురించే తెలుసు. కానీ తెల్ల రాగులు కూడా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

**పురుషుల సామర్థ్యానికి..**

ఎరుపు రంగు రాగుల్లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే అవి ఆ రంగులో ఉంటాయి. అయితే తెల్ల రాగుల్లో జింక్, క్యాల్షియం అధికంగా ఉంటాయి. అందువల్ల ఎముకలు బలంగా ఉండాలనుకునే వారు తెల్ల రాగులను తినాలి. తెల్ల రాగులను తింటే జింక్ అధికంగా లభిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్ఫెక్షన్లు, వ్యాధులు రాకుండా చూస్తుంది. ఈ రాగులను తినడం వల్ల పురుషుల్లో లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. వీర్యం ఉత్పత్తి అధికమవుతుంది. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి. తెల్ల రాగుల్లో కాపర్ అధికంగా ఉంటుంది. ఇది శరీరాన్ని యాక్టివ్‌గా ఉంచుతుంది. రోగాలు రాకుండా రక్షిస్తుంది. ముఖ్యంగా జ్వరం వచ్చిన వారు తెల్ల రాగులతో జావ చేసి తాగుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

**షుగర్ ఉన్నవారికి..**

వేసవిలో రాగి జావను తాగితే ఎంతో మేలు జరుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే తెల్ల రాగులతోనూ జావను తయారు చేసి తాగవచ్చు. ఇది శరీరానికి చలువ చేస్తుంది. వేడిని తగ్గిస్తుంది. డీహైడ్రేషన్ బారి నుంచి రక్షించబడతారు. ఎండ దెబ్బ బారి నుంచి సురక్షితంగా ఉంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. తెల్ల రాగుల్లో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే నీరసం, అలసట తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ రాగులు ఎంతో మేలు చేస్తాయి. వీటితో రోజూ రొట్టెలు లేదా జావ తయారు చేసి తాగుతుంటే షుగర్ నియంత్రణలో ఉంటుంది. తెల్ల రాగుల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతుంది.



**ప్రోటీన్లు అధికం..**

తెల్ల రాగుల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. 100 గ్రాముల తెల్ల రాగుల పిండి ద్వారా సుమారుగా 14 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. శరీరం యాక్టివ్‌గా ఉండేలా చూస్తాయి. కండరాలు నిర్మాణం అయ్యేందుకు సహాయం చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు తెల్ల రాగులను ఆహారంలో భాగం చేసుకుంటే కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. మళ్లీ యాక్టివ్‌గా మారుతారు. తెల్ల రాగులను ఏ రకంగా తీసుకున్నా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటి పిండితో రొట్టెలను తయారు చేసి తినవచ్చు. లేదా జావ తయారు చేసి తాగవచ్చు. దోశలు, ఇడ్లీల తయారీకి కూడా ఈ రాగులను ఉపయోగించవచ్చు. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

# జంక్ ఫుడ్ జర మానండి

నినాదం అవని 10

జంక్ ఫుడ్‌లో ఎక్కువమొత్తంలో శాచురేటెడ్ కొవ్వులు, రిఫైన్డ్ చక్కెరలు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు ప్రధానంగా ఉంటాయి. కాలేయ ఆరోగ్యానికి ఇవెంతో ప్రమాదకరం అంటున్నారు వైద్యులు. క్రమం తప్పకుండా జంక్ ఫుడ్ తింటూ ఉంటే కాలేయ వ్యాధులు ముమ్మరిస్తాయని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఏఎఫ్ఎల్‌డీ) బారినపడే ప్రమాదం ఉందంటున్నారు. భారతదేశంలో కాలేయ వ్యాధుల్లో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ప్రముఖంగా ఉండటం ఆందోళనకర పరిణామం. శరీర జీవక్రియలను క్రమబద్ధం చేయడం, శరీరం నుంచి మలినాలను బయటికి పంపించే డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో కాలేయానిది కీలక పాత్ర. మనం సాధారణంగా తినే ఫాస్ట్ ఫుడ్స్, చక్కెర పానీయాలు, ప్యాకేజ్డ్ చిరుతిండ్లు, వేపుడు పదార్థాల్లో ట్రాన్స్‌ఫ్యాట్స్, సరళ కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కాలేయం పనితీరుకు చేటు చేస్తాయి.



కాలక్రమంలో కాలేయ కణాల్లో అధిక కొవ్వు పేరుకుపోతుంది. ఇది ఎన్ఏఎఫ్ఎల్‌డీకి సూచిక అయిన హెపాటిక్ స్టియటోసిస్‌కు దారితీస్తుంది. దీన్ని పట్టించుకోకపోతే కాలేయంలో పేరుకున్న కొవ్వు కాస్తా నాన్ ఆల్కహాలిక్ స్టియటో హెపటైటిస్ (ఎన్ఏఎస్‌హెచ్)గా అభివృద్ధి చెందుతుంది. ఇది ఫైబ్రోసిస్, సిరోసిస్, ఒక్కోసారి కాలేయ క్యాన్సర్ అయిన హెపటో సెల్యులార్ కార్సినోమా తదితర వ్యాధుల ముప్పును పెంచుతుంది. అయితే, ఈ క్రమం అంతా కూడా ఎలాంటి లక్షణాలూ బయటపడకుండా నిశ్శబ్దంగా జరిగిపోతూ ఉంటుంది. కాబట్టి, తిండి విషయంలో ఆరోగ్యకరమైనవే ఎంచుకోవాలి. సాఫ్ట్ డ్రింక్స్, స్వీట్స్‌లో ఉండే అధిక ఫ్రక్టోజ్.. హెపటో టాక్సిక్‌గా పనిచేస్తుంది. ఫలితంగా కాలేయంలో పిండి పదార్థాలు కొవ్వుగా మారి పేరుకుపోతాయి. ఆక్సిడేటివ్ స్ట్రెస్‌కు కారణమవుతాయి. పరిశోధనలు కూడా జంక్ ఫుడ్‌కు, పొట్టలో మంచి సూక్ష్మజీవుల వ్యవస్థను దెబ్బతీయడానికి లంకె ఉంటుందని చెబుతున్నాయి. అలా జంక్ ఫుడ్ కాలేయాన్ని అనారోగ్యం పాలుచేస్తున్నది. ముఖ్యంగా జన్యుపరమైన ఇబ్బందులు, మెటబాలిక్ సిండ్రోం ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. పిల్లలు, కౌమార వయస్కులు చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే భవిష్యత్తులో వారి ఆరోగ్య వ్యవస్థ మీద పెనుభారం పడుతుంది. అదేపనిగా జంక్ ఫుడ్ తింటూ పోతే దీర్ఘకాలంలో కాలేయ ఆరోగ్యం మీద చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచాలి. ఆరోగ్య సమస్యలు వస్తే తొలిదశలోనే నిర్ధారణ చేయించుకోవాలి. తగిన చికిత్స తీసుకోవాలి. విధాన నిర్ణేతలు కూడా అనారోగ్యానికి దారితీసే ఆహారాల విషయంలో ముందు జాగ్రత్త చర్యలు చేపడితే బాగుంటుంది.

## పిల్లల దంతాలకు రక్షణ చర్యలు

**దంతాలు పాడవడం ఈరోజుల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సాధారణ సమస్య. ఇద్దరు చిన్నారుల్లో ఒకరికి దంతాల సమస్యలు ఉంటున్నాయి. చాక్లెట్లు, మిఠాయిలు తినడం ఈ సమస్యలకు కారణాలని అంతా అనుకుంటారు. కానీ, డాక్టర్ల ప్రకారం సమస్యకు మూలం పిల్లలకు డబ్బా పాలు పట్టడంలో ఉందట. రాత్రుళ్లు పాలు తాగినప్పుడు పిల్లల దంతాల్లో అవి అలాగే ఉండిపోతాయి.**

దీంతో నోట్లో బ్యాక్టీరియా పేరుకుపోతుంది. ఎక్కువసేపు ఇలానే ఉంటే, అది దంతాల మీద ఉండే ఎనామిల్ పొరపై దాడిచేస్తుంది. అలాదంతక్షయం మొదలవుతుంది. అందువల్ల పిల్లల దంతాలు పాడవకుండా ఉండటానికి తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

ఎలా నివారించాలి..

పిల్లలతో రోజుకు రెండుసార్లు బ్రష్ చేయించాలి.

చాలామంది రోజూ పొద్దున లేవగానే, రాత్రివేళ బ్రష్ చేస్తూ ఉంటారు. కానీ, రాత్రి పడుకునే ముందు, పొద్దునే టిఫిన్ చేసిన తర్వాత చేయడం మంచిదని నిపుణుల సూచన.

ఏదైనా తిన్న వెంటనే పండ్లు శుభ్రం చేసుకోవాలి. ప్రతిసారి బ్రష్ చేసుకోవడం కుదరదు కాబట్టి, కనీసం నీళ్లతోనైనా నోరు, దంతాలను శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే ఆహారం పండ్ల మధ్య ఇరుక్కోదు. దంతక్షయం నివారణ జరుగుతుంది.



ప్రతిరోజూ రాత్రి తిన్న తర్వాత పండ్లు కడుక్కోవాలని పిల్లలకు చెప్పాలి.

ఏవైనా తియ్యటి పదార్థాలు తిన్నవెంటనే నోరు కడుక్కోమని హెచ్చరించాలి.

ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్ట్ వాడాలి.

ఎప్పుడైనా సరే తిన్న తర్వాత పండ్లు శుభ్రం చేసుకోవడం తప్పనిసరి అని పిల్లలకు వివరించాలి.

రోజుకు ఒక్కసారైనా ఉప్పు, నీళ్లు ఉపయోగించి దంతాలను శుభ్రం చేసుకోవడం మంచిది.

నినాదం మార్కెట్

NINADAM MARKET

## తొలిసారిగా లక్ష దాటిన బంగారం ధర..



యుద్ధాలు, రాజకీయ అస్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్తతలు ఏర్పడినప్పుడు.. పెట్టుబడిదారులు తమ పెట్టుబడుల గురించి ఆందోళన చెందుతారు. అటువంటి సమయాల్లో బంగారం ఒక సురక్షితమైన స్వర్గధామంగా మారుతుంది. దాని డిమాండ్, ధర పెరుగుతాయి. భారతదేశం ఎక్కువగా బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది.. దేశంలో బంగారం ధరలు సరికొత్త చరిత్రను లిఖించాయి. పసిడి ధరలు ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి చేరడంతో బులియన్ మార్కెట్‌లో 24క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర తొలిసారిగా లక్ష మార్కును దాటింది. పెరిగిన పసిడి ధరలు మధ్యతరగతి ప్రజలను భయపెడుతున్నాయి ప్రస్తుతం తులం బంగారం ధర లక్షా 135 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండి లక్షా ఒక వేయి రూపాయల వద్ద ఉంది. కొన్ని ప్రాంతాల్లో లక్షా 10 వేల వద్ద కొనసాగుతోంది. స్వచ్ఛమైన పది గ్రాముల పసిడి త్వరలో లక్షా పాతికకు వెళ్తుందని అంచనా. ఇలాంటి సమయంలో అందరికీ ఒకే ప్రశ్న. ఈ గోల్డ్ రేట్ ఎప్పుడూ పెరగడమేనా, తగ్గడం అంటూ ఉండదా అని. గతంలో ఎప్పుడైనా తగ్గి ఉంటే.. ఆ శుభసందర్భాలేంటి? ఎందుకని తగ్గింది? అసలు.. బంగారం ధర పెరగడానికి కారణాలేంటి డాలర్ ఇండెక్స్ గత మూడు నెలల్లో 10 శాతానికి పైగా క్షీణించి 99 మార్కు దిగువకు చేరింది. దీనికి తోడు అమెరికా–చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం, ప్రపంచ ఆర్థిక వృద్ధిపై నెలకొన్న ఆందోళనలు సురక్షిత పెట్టుబడిగా బంగారానికి డిమాండ్‌ను పెంచుతున్నాయి. ఈ భౌగోళిక, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పెట్టుబడిదారులు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని భారీగా కొనుగోలు చేస్తున్నాయి. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం, ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్) పెట్టుబడులు పెరగడం కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతున్నాయి. రాబోయే పండుగల సీజన్‌లో దేశీయంగా డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో 50% కంటే ఎక్కువ మంది భారతీయ విద్యార్థుల వీసాలు రద్దు.. బంగారం ధరను సాధారణంగా డాలర్‌లలో నిర్ణయిస్తారు. డాలర్ విలువ తగ్గినప్పుడు, ఇతర కరెన్సీలు కలిగిన కొనుగోలుదారులకు బంగారం చౌకగా మారుతుంది. డిమాండ్ పెరిగి ధర పెరుగుతుంది. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు, ప్రజలు తమ డబ్బు విలువను కాపాడుకోవడానికి సురక్షితమైన పెట్టుబడి మార్గాల కోసం చూస్తారు. బంగారం ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా ఒక రక్షణగా పరిగణించబడుతుంది. కాబట్టి డిమాండ్ పెరిగి ధర పెరుగుతుంది. యుద్ధాలు, రాజకీయ అస్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్తతలు ఏర్పడినప్పుడు.. పెట్టుబడిదారులు తమ పెట్టుబడుల గురించి ఆందోళన చెందుతారు. అటువంటి సమయాల్లో బంగారం ఒక సురక్షితమైన స్వర్గధామంగా మారుతుంది. దాని డిమాండ్, ధర పెరుగుతాయి.

**భారత్‌లో ఎక్కువ బంగారం దిగుమతి:**

భారతదేశం ఎక్కువగా బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడినప్పుడు, బంగారం దిగుమతి చేసుకోవడానికి ఎక్కువ రూపాయలు చెల్లించవలసి వస్తుంది. దీనివల్ల దేశీయంగా బంగారం ధరలు పెరుగుతాయి. భారతదేశంలో పండుగలు, వివాహాల సమయంలో బంగారానికి డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. ఇది కూడా ధరల పెరుగుదలకు ఒక కారణంగా చెప్పవచ్చు.

# ఇంటి రీమోడలింగ్‌కు బ్యాంకు రుణం

**- గమనించాల్సిన అంశాలు ఇవే..!**

ప్రతి ఒక్కరి జీవితంలో సొంతింటికి ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ఎంతో కష్టబడి, ప్రతి రూపాయికి కూడబెట్టి దాన్ని నిర్మించుకుని ఉంటారు. ఆ ఇంటిలో మీకు ఎన్నో తీపి గుర్తులు ఉంటాయి. పిల్లలు పుట్టడం, పెరగడం, వారి వివాహాలు.. ఇలా అనేక సందర్భాలకు ఇల్లు ప్రత్యక్ష సాక్షి అని చెప్పవచ్చు. అయితే మీరు కట్టుకున్న ఇల్లు కొంత కాలానికి పాతబడిపోతుంది. చుట్టు పక్కల మరిన్ని అందమైన భవనాలు వస్తాయి. దీంతో మీ ఇంటిని పునరుద్ధరించాల్సిన (రీ మోడలింగ్) చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. దీని కోసం పెట్టుబడిని సమకూర్చుకోవడానికి మీకు ఈ కింద తెలిపిన ఆర్థిక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఇంటిని పునరుద్ధరించడం అంటే కేవలం అందాన్ని తీసుకురావడమే కాదు. దాన్ని విలువను మరింత పెంచడం అని చెప్పవచ్చు. ఇంటికి మరమ్మతులు చేయడం, కొత్త ఫ్లోరింగ్ వేయడం, మరుగుదొడ్లు పెంచడం, పైన అంతస్తు వేయడం, కుటుంబ సభ్యుల అవసరాలకు అనుగుణంగా గదులను విస్తరించడం.. ఇలా అనేక పనులు చేయవచ్చు. కొత్త ఇంటిని నిర్మించుకున్నప్పుడు ఇచ్చే రుణాల మాదిరిగానే, ఇంటి పునరుద్ధరణకు కూడా బ్యాంకులు రుణాలు అందజేస్తాయి. వాటిని ఈ కింద తెలిపిన విధానాల్లో పొందవచ్చు.

బ్యాంకు రుణాలు

ఇంటి మరమ్మతులు, పునరుద్ధరణ పనుల కోసం వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ప్రత్యేక రుణాలను అందజేస్తాయి. సాధారణ వడ్డీ రేట్లు, నెలవారీ వాయిదా పద్ధతుల్లో ఇవి అందుబాటులో ఉంటాయి. వీటిని తీసుకుని ఇంటిని బాగుచేయించుకోవచ్చు.



వ్యక్తిగత రుణాలు

కొందరు వ్యక్తిగత రుణాల కోసం బ్యాంకులకు దరఖాస్తు చేసుకుంటారు. వాటితో ఇంటికి మరమ్మతులు చేయించుకుంటారు. వీటిని ఎలాంటి పూచీకత్తు లేకుండా చాలా సులభంగా పొందవచ్చు. అయితే ఇంటి మరమ్మతు రుణాలతో పోల్చితే వీటికి వడ్డీ రేట్లు అధికంగా ఉంటాయి.

ఆరోగ్య బీమాతో ప్రయోజనాలెన్నో.. చిన్న టిప్స్‌తో ప్రీమియం తగ్గింపు

ఆస్తిపై రుణం (ఎల్ఏపీ)

ఆస్తిపై రుణం తీసుకుని, ఆ సొమ్ములను మరమ్మతుల కోసం వినియోగించవచ్చు. వీటిని ఎల్ఏపీ రుణాలు అంటారు. వ్యక్తిగత రుణాలలో పోల్చితే వీటికి తక్కువ వడ్డీపై పెద్ద మొత్తంలో రుణాలను అందజేస్తారు. ఇప్పటికే హౌసింగ్ రుణం ఉంటే, మీరు టాప్ అప్ రుణం పొందవచ్చు. దీన్ని మీ ఇంటి పునరుద్ధరణతో సహా వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవచ్చు.

పరిశీలించాల్సిన అంశాలు

రుణం తీసుకునే ముందు రుణ గ్రహీతలు కొన్ని అంశాలను పరిశీలించాలి. వాటిని గమనించి రుణం తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ముందుగా ఇంటి పునరుద్ధరణ ప్రాజెక్టు ఖర్చును అంచనా వేయాలి. ఏఏ ప్రాంతాలను మార్పు చేయాలో గమనించి, బడ్జెట్ కు ప్రాధాన్యం ఇవ్వాలి. వాస్తవంగా ఆ మార్పులకు ఎంత ఖర్చువుతుందో కచ్చితంగా అంచనా వేయాలి. అవసరమైతే అదనపు ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. రుణదాతలు అందించే రుణాలకు సంబంధించిన వడ్డీరేట్లను తెలుసుకోవాలి. రుణ నిబంధనలు, ప్రాసెసింగ్ ఫీజులు, కస్టమర్ సేవ తదితర అంశాలను పరిగణించండి. మీకు అనుకూలంగా ఉండే రుణదాతను ఎంపిక చేసుకోండి. రుణదాత నిర్దేశించిన అర్హతా ప్రమాణాలను తెలుసుకోండి. వాటిలో మీ ఆదాయం, క్రెడిట్ స్కోర్, ఉద్యోగ స్థితి, ఆస్తి తదితర అంశాలు ఉండవచ్చు. రుణ ఒప్పందం, నిబంధనలు, షరతులను పూర్తిగా తెలుసుకోవాలి. వడ్డీ రేట్లు, తిరిగి చెల్లించే షెడ్యూల్, ముందస్తు చెల్లింపు జరిమానాలు, అదనపు చార్జీలను గమనించాలి.

# ఎల్ఐసీలో అద్భుతమైన పథకం

**- రోజుకు రూ.50 జమ చేస్తే రూ.6 లక్షల బెనిఫిట్!**

ఈ ప్లాన్ తీసుకుంటే ఈ గణన వర్తించదు. ఎందుకంటే అప్పుడు ప్రీమియం మొత్తం తగ్గుతుంది. అందుకే మీరు ఆధార్ శిలా పథకంలో పెట్టుబడి పెట్టినప్పుడు ఒకసారి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని సంప్రదించండి. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి..

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తన కస్టమర్లకు ఎప్పటికప్పుడు అద్భుతమైన పథకాలను అందిస్తోంది. ఎల్ఐసీ ఈ పథకంలో మీరు రోజువారీ నెలవారీ, త్రైమాసిక ప్రాతిపదికన ప్రీమియం జమ చేయవచ్చు. ఆ తరువాత, కొంత సమయం తర్వాత, మీకు నుండి మంచి మొత్తం లభిస్తుంది. ఇప్పుడు జీవన్ ఆధార్ శిలా పథకం గురించి తెలుసుకుందాం. ఇందులో మీరు రోజుకు రూ. 50 డిపాజిట్ చేయడం ద్వారా రూ. 6 లక్షల వరకు పొందవచ్చు. ఎల్ఐపీ ఆధార్ శిలా పాలసీ మహిళలకు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ పథకంలో మహిళలు చిన్న పొదుపు చేయడం ద్వారా మెచ్యూరిటీ సమయంలో మంచి మొత్తాన్ని పొందవచ్చు. పాలసీదారుడు ఏదైనా కారణం చేత మరణిస్తే అతని కుటుంబానికి కూడా ఆర్థిక సహాయం లభిస్తుంది. ఈ ఎల్ఐసీ పథకంలో కనీసం 8 సంవత్సరాల వయస్సు నుండి గరిష్టంగా 55 సంవత్సరాల వయస్సు వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఎల్ఐసి ఆధార్ శిలా పథకంలో 10, 20 సంవత్సరాలు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో బీమా మొత్తం రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు ఉంటుంది. మొదటి ప్రీమియం చెల్లించిన మూడు సంవత్సరాల తర్వాత మీరు పాలసీపై రుణం కూడా తీసుకోవచ్చు.

**మెచ్యూరిటీ సమయంలో రూ.6.5 లక్షలు ఎలా పొందాలి..**

ఒక మహిళ 21 సంవత్సరాల వయస్సులో 20 సంవత్సరాల పాటు జీవన్ ఆధార్ శిలా పథకంలో పెట్టుబడి పెడితే, ఆమె వార్షిక ప్రీమియం రూ.18976 చెల్లించాలి. 20 సంవత్సరాలలో ఈ ప్రీమియం రూ.3 లక్షల 80 వేలు అవుతుంది. మెచ్యూరిటీ సమయంలో మీకు రూ.6 లక్షల 62 వేలు లభిస్తాయి. దీనిలో రూ.5 లక్షల ప్రాథమిక బీమా కవర్, రూ.1.62 లక్షల లాయల్టీ అడిషన్ ఉంటుంది. 8 సంవత్సరాల బాలిక ఈ ప్లాన్ తీసుకుంటే ఈ గణన వర్తించదు. ఎందుకంటే అప్పుడు ప్రీమియం మొత్తం తగ్గుతుంది. అందుకే మీరు ఆధార్ శిలా పథకంలో పెట్టుబడి పెట్టినప్పుడు ఒకసారి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని సంప్రదించండి. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ పథకంలో పాలసీదారు కోరుకుంటే అతను ప్రతి సంవత్సరం వాయిదాలలో మెచ్యూరిటీ డబ్బును కూడా తీసుకోవచ్చు.

## ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

**-కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** యాసంగి పంట కు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంగళవారం రామగిరి మండలంలోని బేగంపేట, నవాబ్ పేట, కల్వచర్ల గ్రామాలలో ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేసి వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే పిల్లలను చేర్చాలి

**-మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్ కుమార్**

**పెద్దపల్లి,ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన పాఠశాలల్లో మాత్రమే పిల్లలను చేర్చాలని,పెద్దపల్లి మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్ కుమార్ మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. పెద్దపల్లి మండ లం లోని లిటిల్ క్రియేషన్స్,బచ్ పన్,లక్ష పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరంలోకి ఎటువంటి ఓపెనింగ్ అనుమతులు లేవని, తల్లిదండ్రులు విద్యార్థులను ఆ పాఠశాలలో చేర్పించవద్దని,ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఒకవేళ ప్రైవేటు పాఠశాలలో చేర్పించాలి అనుకుంటే ప్రభుత్వ ఆమోదం పొందిన పాఠశాలలో మాత్రమే చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉంది లేనిది తెలుసుకొని గుర్తింపు ఉన్న పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్చాలని మండల విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంగన్వాడీలో చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం



**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మంథని మండలం సూర య్యపల్లి గ్రామంలో అంగ న్వాడి కేంద్రంలో పోషణ్ పక్షంలో భాగంగా మంగళ వారం చిన్నపిల్లలకు అక్షరా భ్యాసం, అన్నప్రాసన చేయిం చారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ అనిత, అంగన్ టీచర్లుఈశ్వరి, వనితలు పిల్లలతో పాటు తల్లులతో కలిసి ప్రతిజ్ఞ చేపించారు.పిల్లల ఎదుగుదల కోసం బరువులు కొలుచుకొని, ప్రీ స్కూల్ ఆట వస్తువులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు,ఆర్ల స్వరూప రాణి,అంగన్వాడి వివిధ సెంటర్ల టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణే టీబీజీకేఎస్ లక్ష్యం

**-కేంద్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి**



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** సింగరేణి సంస్థ పరిరక్షణ టీబీజీకేఎస్ లక్ష్యం అని, ఆ దిశగా ముందుకు సాగుతామని టీబీజికే ఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం ఎస్ఆర్పి3, 3 ఏ గని మేనేజర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచాలని పేర్కొన్నారు.సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు చేయాలని లేనిచో సంస్థ ఉనికికే ప్రమాదంగా మారుతుందని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలంలో పాల్గొనాలన్నారు తెలిపారు. సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ నాయకులు మారం ఉత్తేజ్ రెడ్డి గారు,చీఫ్ అడ్వైజర్ సాదుల భాస్కర్ గారు, పిట్ సెక్రటరీ తీగల వెంకట్ రెడ్డి గారు ,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ టీ.నరేష్ గారు, షిఫ్ట్ ఇంచార్జీలు జంగా తిరుపతి రెడ్డి ,గంగాధర్, సుభాష్ , సోషల్ మీడియా ఇంచార్జ్ పవన్ కళ్యాణ్, %c% యువనాయకులు వెంకటరమణారెడ్డి,కుకునపెల్లి సురేష్, సల ప్రశాంత్, అనిరుద్, సిరాజ్, టి.రవి, రాజేష్ లోత్, బి.శ్రీనివాస్ మరియు యువనాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోడు రైతులు ఆందోళన చెందవద్దు

**-డా.పాల్వాయి హరీష్ బాబు**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** పోడు రైతులు ఆందోళన చెందవద్దని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతల మానేపల్లి మండలం బాలాజీ అను కోడ రైతు వేదికలో మంగళవారం చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలా లకు సంబంధించిన 189 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు.చింతలమానేపల్లి మండలానికి చెందిన మూడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత సంవత్సరం సాగు చేసుకున్న పోడు భూములను ఈ సంవత్సరం కూడా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ విషయంపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ హామీ ఇచ్చారని తెలిపారు.గూడెం గ్రామంలో కొత్తగా 33 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయించామని, గూడెం పరిసర ప్రాంతాలు, బెజ్జూర్ మండలంలోని కొన్ని గ్రామాలు విద్యుత్ సమస్య నుండి ఉపశమనం పొందుతాయని తెలిపారు.కోటాల 133 కేవీ సబ్ స్టేషన్ ఛార్జింగ్ జరుగుతుందని, రెండు మూడు రోజుల్లో అనుసంధానం చేస్తారని తెలిపారు.గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్లు చాలావరకు పూర్తయ్యాయన్నారు. ఇంకొన్ని ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాలకు సంబంధించిన కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చింతల మానేపల్లి మండలం రవీంద్ర నగర్ గ్రామంలో రూ.35 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు షరీఫ్, ఛామేశ్వర్, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఎన్ఐ నరేష్, డిప్యూటీ తహసీల్దార్ భీమ్లా నాయక్, ఆర్ఐ విజయ్, భాజపా మండల అధ్యక్షులు దోకే రాము, జాడి తిరుపతి, కుంచాల విజయ్, మాజీ జడ్పీటీసి ఎల్ములే మల్లయ్య పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

- పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూధార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరి కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంచడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. మొఅప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూధార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , రామగిరి తహసిల్దార్ సుమన్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొనిభూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూధార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గాయత్రి విజయ కేతనం








**పెద్దపల్లి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం మంగళవారం వెలువడిన ఫలితాలలో గాయత్రి జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం బై.పి. సి విద్యార్థిని సాన మెహవీన్ కి 440 మార్కులకు గాను 436 మార్కుల తో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది, రాజియా షిఫా 427/440. బి వంశిక 420/440 మార్కులను సాధించింది. వీటితోపాటు అలాగే యం.పి. సి లో కే అనుశ్రీ కి 470 గాను 464 మార్కుల తో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది, శ్రీ హర్షిని 457/470,వందన 455/470 మార్కులు సాధించారు. .ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో హిమ 1000 మార్కులకు గాను 974 సాధించారు బైపిసీ విభాగంలో స్పందన 1000 మార్కులకు గాను 962 సాధించారు, వీటితోపాటు ఎంపీసీలో బి.అజయ్ 966,మేకల ఉమా 942,టి వెంకట సాయి 932,మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎల్లంకి శ్రీనివాస్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## దేశ స్వాతంత్ర్యంలో ప్రముఖ పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీయే

**-మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** దేశానికి స్వాతంత్ర్యంలో ప్రముఖ పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీయే అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జై బాపు . జై భీమ్.. జై సంవిధాన్ ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం మంథని మండలం నాగెపల్లి, అడవిసోమన్ పల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి పూర్వం స్వాతంత్ర్యం కోసం కొట్లాడింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతం పేరుతో రాజకీయం చేస్తుందని అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడీ ఎన్నికలకు ముందు సామాన్యుల జన్ ధన్ ఖాతాల్లో రూ. 15 లక్షలు జమచేస్తామని వాగ్దానం చేసి జమ చేయలేదని అన్నారు. గ్యాస్ సిలిండర్ కు రూ.500 నుంచి రూ.1200కు పెంచిందని అన్నారు. దేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ శ్రీరామ రక్ష అని అన్నారు. అంతేగాకుండా ఐటీ, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి అడుగు జాడల్లో నడుస్తున్నామని అన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబుతోనే సాధ్యమవుతుందని, రానున్న రోజుల్లో మంథని అభివృద్ధితో రూపురేఖలే మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ పెండ్రి రమా-సురేష్ రెడ్డి, నాయకులు కుడుదుల వెంకన్న, పేరవేన లింగయ్య, మంథని సత్యనారాయణ, బొల్లాల శ్రీనివాస్, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, బాపు, మహేందర్, బండం మధు, నక్కిరెడ్డి, ఆకాష్, బెజ్జంకి మల్లయ్య, అక్కపాక సదయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాల నాయకులు ఆత్మగౌరవంతో ఉండాలి




**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మాల నాయకులు ఆత్మగౌరవంతో ఉండాలని మాల మహానాడు రాష్ట్ర యువజన అధ్యక్షుడు కొండ రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతాన్ని పరిపాలిస్తున్న నాయకులు, గతంలో పరిపాలించిన నాయకులు మాల నాయకులు కేవలం ఓట్లు వరకే కనిపిస్తున్నారని కానీ వారి అభివృద్ధి మాత్రం ఎవరికీ పట్టడం లేదని తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. ఎంపీ వంశీకృష్ణ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నప్పటికీ ఆయనను ఎవరు పట్టించుకోవడంలేదని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మాల నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలని, ఎవరికి బానిసలుగా ఉండకూడదని ఆయన పిలుపునిచ్చారు. మాల మహానాడు జిల్లా నాయకులు ఎరుకల రవి, బండారి సమ్మయ్య , కారెంగుల సుధాకర్, బడికెల శ్రీనివాస్, ఎరుకల సుధాకర్ పాల్గొన్నారు.

## అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలి



**చెన్నూర్, ఏప్రిల్ 22 ( నినాదం న్యూస్ ):** కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మావోయిస్ట్ సెంట్రల్ జోన్ డివిజనల్ కమిటీ సెక్రటరీ ఆత్రం లచ్చన్న అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలని చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం లచ్చన్న కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి జీవనోపాధి సాగుతున్న తీరు, కుటుంబ నేపథ్యం, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం లచ్చన్న కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు అందజేశారు.. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఆత్రం లచ్చన్న కుటుంబానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా, అవసరమైన వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో మావోయిస్టు పార్టీ కి మనుగడ లేకుండా పోయిందని, అజ్ఞాతంలో ఉన్న ఆత్రం లచ్చన్న జనజీవన స్రవంతిలోకి వస్తే వారికి ప్రభుత్వం తరఫున అందాల్సిన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న రివార్డును తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఉండాలని కోరారు.

## కాగజ్ నగర్‌లో ర్యాలీ




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్) :** వక్ఫ్ అమెండ్మెంట్ ఆక్ట్ 2025 కు వ్యతిరేకంగా మంగళవారం కాగజ్‌నగర్ పట్టణం ముస్లిం సంఘాల నాయకులు, కుల పెద్దలు ర్యాలీ నిర్వహించారు. కాగజ్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సద్దాం రాజ్యాంగ పుస్తకాన్ని అడిషనల్ ఎస్పీకి బహుమతిగా అందజేశారు. కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా కు మెమోరండం ఇచ్చారు. ఈ ర్యాలీలో పట్టణం లోని అన్ని మస్జిద్ ఇమామ్ లు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ బాలికల కళాశాల హవా

**-465 మార్కులతో జిల్లా మొదటి స్థానం**



**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ఇంటర్ బోర్డ్ మంగళ వారం ప్రకటించిన ఫలితాల్లో మంథని లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. మొదటి సంవత్సరం ఏం పీ సీ విభాగంలో గుండోజు శ్రీజ 470 మార్కులకు గాను 465 సాధించి ప్రభుత్వ కళాశాలల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. అదే విధంగా హారిక శ్రీ 453/470, పెద్దాల శ్రీనిధి, సిరి చందనలు 449/470 , అక్షయ మహాలక్ష్మి 434/470, పాత హర్షిత 431/470 మార్కులు, బై పి సి లో సుప్రియ 394/440 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సి ఈ సి లో కోడెం అవ్య 903/1000, ఏం పీ సి లో శ్రీజ 886/1000 , బై పిసి లో హారిణి 837/1000 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ నబీల పూల బోకేలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులు ఫలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బొల్లవరం శ్రీధర్ రావు, రావుల తిరుమల్, హనుమండ్ల నగేష్, గడ్డం మౌనిక , సిబ్బంది కుక్కల రాజన్న, అనసూయ పాల్గొన్నారు.

## ధర్మారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జాతీయ అవార్డు గ్రహీతకి సన్మానం



**ధర్మారం ఏప్రిల్ 22 ( నినాదం న్యూస్):** ఈ రోజు మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్రపతి చే నేషనల్ యువ ఉత్సవ్ బిస్మిఖాన్ జాతీయ యువ పురస్కారం రాష్ట్ర పతి అవార్డు గ్రహీత మరియు 101 రకాల డప్పు వాయిదాయాలని ప్రదర్శించే డప్పు కళాకారుడు, మరియు వాయిద్య నైపుణ్య గల వ్యక్తి అయన వాయిద్య కళను ప్రపంచం వ్యాప్తంగా అయన కళను ప్రపంచ వేదిక ల పై అమెరికా,, కెనడా, వివిధ దేశంలో ప్రదర్శన ఇచ్చిన అందే భాస్కర్ ను ఎం ఆర్ పి ఎస్ ధర్మారం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కాం గ్రెస్ పార్టీ సేవ దళ్ అధ్యక్షులు మరియు కరన్నీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ బొల్లి స్వామి. ఎం ఆర్ పి ఎస్ మండలం అధ్యక్షులు మద్దూ నాలా మల్లేశం.. జనరల్ సెక్రెటరీ శారాజుల సుమన్.. వెల్గటూర్ మండలం అధ్యక్షులు చెన్న కుమారస్వామి, కొంకటి రాజు, ఇరుగురాల స్వామి, బచ్చలి మల్లేశం మరియు ఎం ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మేడారం మహాజాతరకు శాశ్వతపనులు చేయాలి

- భక్తులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేయాలి
- ఫీల్డ్ విజిట్ చేసి ప్రతిపాదనలు సమర్పించాలి
- రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క



**ములుగు ప్రతినిధి, (నినాదం):** వచ్చే ఏడాది ఫిబ్రవరి మాసంలో జరిగే మేడారం మహాజాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనులు శాశ్వతంగా నిలిచేలా పూర్తి చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన 2026 సంవత్సరంలో జరగనున్న మేడారం మహాజాతరను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ గతంలో లాగా జాతరకు రెండు నెలల ముందు పనులు ప్రారంభించి హడావుడిగా పనులు పూర్తి చేయకుండా కనీసం ఆరు నెలల సమయం తీసుకుని పూర్తి నాణ్యత పనులు ముగించాలని సూచించారు. వచ్చే సంవత్సరంలో మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర తో పాటు గోదావరి పుష్కరాలు నిర్వహించడం జరుగుతుందని, రెండు పెద్ద పండుగలను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కుంభమేళ తరహాలో జరుగుతున్న శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేయాలని, గత మహా జాతర సందర్భంగా మిగిలి ఉన్న 50 కోట్ల రూపాయలను రానున్న మహా జాతరకు వినియోగిస్తామని తెలిపారు. గద్దెల పరిసర ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దరమే కాకుండా జంపన్న వాగుపై ఐదు కోట్ల రూపాయలతో పెద్దలు పిల్లలు సేద తీర్చుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని, ప్రణాళిక బద్ధంగా శాశ్వత పనులు చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. భక్తులకు అవసరం కానున్న పనులను ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులు అంచనాలు తయారు చేయాలని, మహాజాతర సందర్భంగా రైతులకు అవగాహన నిర్వహించాలని అన్నారు. జాతర సందర్భంగా త్రాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత జాతరలో మేడారంలో జరిగిన ఇబ్బందులను సీసీ కెమెరాల పుటేజీల చూసి తద్వారా మేడారంలో ఏర్పాటు చేసి పనులను గుర్తించాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ గతంలో జరిగిన మేడారం మహాజాతర సందర్భంగా పనిచేసిన అధికారులు ఇప్పటికీ జిల్లాలో పనిచేస్తున్నారని, వారి అనుభవాలను పరిగణలోకి తీసుకొని రానున్న మహాజాతరను విజయవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. పలు శాఖల ద్వారా చేపట్టనున్న పనులను గుర్తించి అంచనాలను తయారు చేస్తామని, గతంలో జరిగిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ములుగు డిఎస్పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఎఫ్ డి ఓ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. మంగళవారం చేవెళ్ల మండలం అంతారం గ్రామ పరిధిలోని చిట్టంపల్లి గేట్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వం జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ అంజన్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం





ఎమ్మెల్యే సబితారెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి మోసపూరిత హామీలను గ్రామాల్లో ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేయాలని సూచించారు. పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన కెప్టెన్ అంజన్‌గౌడ్‌ను సబితారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడ్డ ప్రతి నాయకుడు, కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతారం గ్రామ మాజీ సర్పంచ్ సులోచన, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాము, వీరాంజనేయులు, వీరస్వామి, నవీన్, పాండుగౌడ్, కుమార్, ఈశ్వరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై విచారణ

- డిప్యూటీ కమిషనర్ గంగాధర్

నినాదం ఎఫెక్ట్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మంగళవారం నినాదం దినపత్రికలో ప్రచురితమైన "చేష్టలుడిగిన టౌన్ ప్లానింగ్" అనే వార్తపై కూకట్ పల్లి ఉప కమిషనర్ గంగాధర్ స్పందించారు. కూకట్‌పల్లి తూర్పు కమాన్ సమీపంలో, వెంకటేశ్వర నగర్ లో నాలా పక్కన నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలపై విచారణ జరపాలని టౌన్ ప్లానింగ్ ఏసిపి రమేష్ ను ఆదేశించినట్లు తెలిపారు. వారి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు నిర్మాణాలు చేపట్టిన కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

# నవీన ఆదర్శ పాఠశాలలో 38వ వార్షికోత్సవ వేడుకలు

- సాంస్కృతిక నృత్యాలు చేసిన విద్యార్థులు



**కొడంగల్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల లో 38 వ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం రోజు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు చేసి తల్లిదండ్రులను అబ్బురపరిచారు.వివిధ పరీక్షలు, పోటీలలో పాల్గొని, విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, తరగతి లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్ ముఖ్,మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఉషారాణి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నందారం ప్రశాంత్,తెలంగాణ ఉద్యమకారులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, కవి రచయిత మాసాని వెంకటయ్య, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ లు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానం మాత్రమే కాదు సామాజిక పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. విద్యార్థి దశనుంచే చక్కటి క్రమశిక్షణ అలవర్చుకొని, లక్ష్యం దిశగా ముందుకెళ్ళాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకొని ఈ ప్రాంతానికి, కనిపెంచిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ జిహెచ్ ఎం రాములు, రిటైర్డ్ టీచర్ శీలాదేవి, పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్,వైస్ ప్రిన్సిపాల్ సంతోష తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## వచ్చే జన్మలో ప్రభాస్‌కి.. తల్లి కావాలని ఉంది..

నటి కామెంట్స్ వైరల్



బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు. అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్- జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది. విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటులతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరికైన ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం 2025 మే నెలలో విడుదల కానుంది.

## పిల్లల బాధ్యత వల్లే సినిమాలకు దూరమయ్యాను

– నటి రంభ



ముప్పై ఏళ్ళ క్రితం 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది స్టార్ హీరోయిన్ రంభ. ఫస్ట్ మూవీనే సూపర్ హిట్ కావడంతో రంభకు తిరుగులేని క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత సూపర్ కృష్ణ, చిరంజీవి, సల్మాన్ ఖాన్, రజనీకాంత్, విజయ్, తదితర అగ్ర నటులతో నటించింది ఈ భామ. అయితే కొన్నేళ్లుగా సినీ రంగానికి దూరంగా ఉంటున్న ఆమె తాజాగా రీఎంట్రీకి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా తాను సినిమాలకు ఎందుకు దూరం అయ్యాను అనే విషయాన్ని పంచుకుంది. పెళ్లి తర్వాత కెనడాలో సెటిల్ అయ్యానని తెలిపిన రంభ, తల్లిగా పిల్లల బాధ్యతల కారణంగా సినిమాలకు దూరమైనట్లు చెప్పారు. తనకు 14, 10 ఏళ్ల వయసు ఉన్న ఇద్దరు కుమార్తెలతో పాటు 6 ఏళ్ల కుమారుడు ఉన్నారని తెలిపింది. ప్రస్తుతం వారు తమ పనులు తాము చేసుకునే స్థితిలో ఉన్నారని వెల్లడించారు. సినిమాలపై తనకున్న ఆసక్తి గురించి తన భర్తకు తెలుసని, అందుకే మళ్లీ నటించాలన్న తన నిర్ణయాన్ని ఆయన సమర్థించారని రంభ తెలిపారు. ఇటీవల ఓ డ్యాన్స్ షోకు జడ్జిగా వ్యవహరించినట్లు చెప్పిన ఆమె, తొలుత భయపడినప్పటికీ, ఆ షో విజయవంతంగా సాగిందని, ప్రేక్షకుల చప్పట్లు తనలో ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. మళ్లీ నటనలోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన రంభ, తనతో కలిసి నటించిన చాలా మంది సహ నటులు ఇంకా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారని, వారి సహకారం తనకు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన వద్ద కొన్ని సినీ ఆఫర్లు ఉన్నాయని, త్వరలోనే తాను నటించబోయే చిత్రం గురించి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. రంభ రీ ఎంట్రీ గురించి ఇటీవల తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను మాట్లాడుతూ.. రంభ మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రంభ ఆర్థికంగా ప్రస్తుతం స్థిరంగా ఉన్నారు. ఆమె భర్త కూడా ఒక ప్రముఖ వ్యాపారి. అయితే అతడు కొన్ని రోజుల క్రితం నన్ను కలిసినప్పుడు రంభకు ఒక గొప్ప సినిమా ప్రాజెక్ట్‌లో అవకాశం కల్పించమని కోరారు. అటువంటి అవకాశం దొరికితే ఆమెను తప్పక సంప్రదిస్తానని ఆయనకు హామీ ఇచ్చాను అని తెలిపారు. ఈ విషయంతో, ఈ నటి త్వరలో సినీ రంగంలోకి మళ్లీ అడుగుపెడుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

## ఖతార్‌లో లగ్జరీ బంగ్లా కొన్న సైఫ్ అలీఖాన్



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ తాజాగా ఓ లగ్జరీ ఇల్లును కొనుగోలు చేశాడు. అరబ్ దేశమైన ఖతార్‌లో తన కొత్త బంగ్లాను కొనుగోలు చేశాడు. దేశ రాజధాని అయిన దోహలోని ది సెయింట్ రెజిస్ మార్సా అరేబియా ఐలాండ్‌లోని ది పెరల్‌లో ఒక విలాసవంతమైన లగ్జరీ ఇల్లును కొనుగోలు చేశారు. ముంబైలోని తన నివాసంలో కత్తితో దాడి జరిగిన కొన్ని నెలల తర్వాత ఈ కొనుగోలు జరిగింది. ఈ లగ్జరీ అపార్ట్‌మెంట్ గురించి ఇటీవల సైఫ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఖతార్ చాలా సురక్షితమైన ప్రదేశమని, అక్కడ ఉండటం చాలా మంచి అనుభూతినిస్తుందని సైఫ్ తెలిపాడు. "ఒక హాలిడే హోమ్ లేదా సెకండ్ హోమ్ గురించి ఆలోచించినప్పుడు, నేను కొన్ని విషయాల గురించి ఆలోచిస్తాను. అందులో ఒకటి మనం ఉండేది చాలా దూరం ఉండకుడదు అలాగే సులభంగా చేరుకోనేలా ఉండాలని తెలిపాడు. తన కొత్త ఇంటిని "ఇంటికి దూరంగా ఉన్న ఇల్లు" అని అభివర్ణించిన సైఫ్, పని నిమిత్తం అక్కడికి వెళ్లినప్పుడు ఆ స్థలానికి మరింత కనెక్ట్ అయ్యానని చెప్పాడు. ఆస్తి యొక్క గోప్యత మరియు విలాసం కలయిక అతనికి బాగా నచ్చిందని ఆయన పేర్కొన్నాడు. తన భార్య కరీనా కపూర్ ఖాన్ మరియు వారి కుమారులు తైమూర్ మరియు జెహంగీర్‌లను కూడా త్వరలో అక్కడికి తీసుకురావాలని ఆయన ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు. సినిమాల విషయానికి వస్తే.. సైఫ్ అలీ ఖాన్ ప్రస్తుతం తన తదుపరి చిత్రం "జ్యూయెల్ థీఫ్: ది హీస్ట్ బిగిన్స్" విడుదలకు సిద్ధమవుతున్నాడు. ఇది ఏప్రిల్ 25న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.

## ఓటీటీలోకి 'మ్యాడ్ స్క్వేర్'..



టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ నిర్మాణంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం మ్యాడ్ స్క్వేర్. మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాగా.. మొదటి పార్ట్‌లో నటించిన జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్, సంతోష్ శోభన్ సోదరుడు సంగీత్ శోభన్‌తో పాటు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఈ సినిమాకు కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించగా.. నాగవంశీ నిర్మించాడు. ఏప్రిల్ 01న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ నెల 25 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీలో ఈ చిత్రం సందడి చేయనుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మ్యాడ్ గ్యాంగ్ ఇంజనీరింగ్ కాలేజ్ కథతో ఫస్ట్ పార్ట్ కంప్లీట్ అవ్వడంతో మ్యాడ్ స్క్వేర్ మొదలవుతుంది. కాలేజీ అనంతరం మనోజ్, అశోక్, దామోదర్ (నార్నే నితిన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్) తమకు నచ్చిన పని చేసుకొనే పనిలో ఉంటారు. అయితే ఈ క్రమంలోనే లడ్డుగాడి(విష్ణు)కి పెళ్లి కుదిరినట్లు మ్యాడ్ గ్యాంగ్‌కి తెలుస్తుంది. దీంతో అతడి పెళ్లికి వెళుతుంది ఈ గ్యాంగ్. అయితే పెళ్లికి అన్ని సిద్ధం అనుకుంటున్న సమయంలో లడ్డు పెళ్లి చేసుకోవాల్సిన అమ్మాయి సడన్‌గా లేచిపోతుంది. దీంతో లడ్డుని పట్టుకుని మ్యాడ్ గ్యాంగ్ పెళ్లి కాకుండానే గోవాకి హనిమూన్ ట్రిప్‌కి వెళతారు. అయితే మ్యాడ్ గ్యాంగ్ గోవాకి వెళ్లిన తర్వాత ఏం జరిగింది. గోవాలోని మ్యూజియంలో గోల్డ్ చైన్ దొంగతనం కేసులో ఈ నలుగురు ఎలా ఇరుక్కుపోయారు? గోవాలో లడ్డూ తండ్రి (మురళీధర్ గౌడ్)ను భాయ్ (సునీల్) ఎందుకు కిడ్నాప్ చేశారు? గోవాలో కలిసిన లైలా ఎవరు? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.



## అందం, అభినయం.. ఈ సొగసరి సొంతం

రిద్ధి కుమార్ ప్రధానంగా తెలుగు చిత్రాలలో పనిచేసే భారతీయ నటి. ఆమె 2018లో తెలుగు సినిమా లవర్ తో తొలిసారిగా నటించింది. కుమార్ క్యాండీతో వెబ్‌లోకి ప్రవేశించింది. 2022లో హ్యూమన్ ఆమె ఓ సిరీస్‌లో కూడా కనిపించింది. ఈ ముద్దుగుమ్మ. ఎప్పుడు సోషల్ మీడియా యాక్టీవ్ గా ఉంటూ తన మూవీ విషయాలు, ఫోటోషూట్స్ ఆడమానులతో పంచుకుంటూ ఫిదా చేస్తుంది. అలాగే తాజాగా ఈ వయ్యారి భామా షేర్ చేసిన ఫోటోలను సోషల్ మీడియా తెగ వైరల్ చేస్తున్న కుర్రాళ్ల. రిద్ధి కుమార్.. లవర్ సినిమాతో చలన చిత్ర అరంగేట్రం చేసింది. రాజ్ తరుణ్ సరసన కథానాయకిగా ఈ మూవీలో అందం, అభినయంతో కట్టిపడేసింది. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది రిద్ధి. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తళుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇందులో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఇక ఇప్పటివరకు మరో తెలుగు సినిమా చేయలేదు. ఈ బ్యూటికి అనుకున్నంతగా అవకాశాలు కూడా టాలీవుడ్ లో రావడం లేదు. అలాగే అటు మలయాళంలోనూ వరుస ఆఫర్స్ వస్తున్నాయి. తాజాగా ఈ బ్యూటీ లేటేస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కెరీర్ తొలినాళ్లలో ఈబ్యూటీ గ్లామర్ రోల్స్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. దీంతో ఈ భామకు అవకాశాలు అంతగా రావడం లేదని టాక్ వినిపిస్తుందిదీంతో ఇప్పుడు నెట్టింట ఓ రేంజ్ లో అలరిస్తుంది. వరుస ఫోటోషూట్స్ చేస్తూ గ్లామర్ ట్రీట్ ఇస్తుంది. కుర్రకారు మతులు పోగొడుతుంది ఈ బాలీవుడ్ బ్యూటీ. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తున్న రాజా సాబ్ సినిమాలో ఓ ముఖ్య పాత్రలో నటిస్తుంది ఈ వయ్యారి భామ. ఎప్పుడు సోషల్ మీడియా యాక్టీవ్ గా ఉంటూ తన మూవీ విషయాలు, ఫోటోషూట్స్ ఆడమానులతో పంచుకుంటూ ఫిదా చేస్తుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741